19-10Pg1exHMNWJQE.qxd:19-10Pg1exHMNWJQE.qxd 19/10/24 12:09 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
19-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 261 పేజీలు: 08+4 వెల: 6.50

కర్ణాటక సిఎం సిద్దరామయ్య బావమరిది ఇల్లు సోదా
జార్ఖండ్ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు



## 'సుప్రీం' విచారణలు ఇక ప్రత్యక్ష ప్రసారం!

### మాజీ సిజెఐ ఎన్వీ రమణ పదవీ విరమణ గతంలో ప్రసారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారత దేశ వ్యవస్థలో మరో కొత్త అధ్యాయం మొదలవుతోంది. సుప్రీంకోర్టు చరిత్రలోకూడా ఇదొక కొత్త అధ్యాయమే. ఇకపై సర్వోన్నత న్యాయస్థానంలో జరిగే అన్ని కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారంచేసేలా ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. సరిగ్గా రెండేళ్లక్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం అయింది. యూ ట్యూబ్ వేదికగావాటిని ప్రసారం చేస్తు >>2

## అమరవీరుల సంస్మరణ సభకు భారీ ఏర్పాట్లు

**విజయవాడ క్రైం,అక్టోబరు 18,ప్రభాతవార్త:** ఈ నెల 21న ఇందిరాగాంధీ స్టేడియంలో జరగబోయే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్టేడియంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లత పాటు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబుతో కలిసి ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి,పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిఐపిలు, విఐపిలు స్టేడియంకు వస్తారు గావున స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. స్టేడియం >>2




## నవంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు

### పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పించనున్న ప్రభుత్వం

### రూ.2.90లక్షల కోట్ల మేర పద్దు ఉండే అవకాశం

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జర గనున్నట్లు కీలక సమాచారం.ఈ సమావేశంలో ప్రభుత్వం పూర్తి బడ్జెట్‌ను నవంబరు రెండో వారంలో ప్రవేశపెట్ట నున్నారు. ఆర్థికశాఖ అధికారులు బడ్జెట్ రూప కల్పనలో తలమునకలై ఉండగా శాసనసభ ఆర్థిక వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారు చేసే పనిలో నిమగ్న మయ్యారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆర్థికశాఖ అధికారులతో సంప్రదింపులు జరుపు తున్నారు. ఇప్పటికే రెండు మూడు తేదీలు ప్రతిపాదనకు వచ్చాయి. రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా జగన్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను సమర్పించింది. మొత్తం రూ. 286389 కోట్లకు బడ్జెట్ సమర్పించారు. 2024 ఏప్రిల్ నుంచి జులై 31వరకు నాలుగు నెలల కాలానికి మొత్తం40గ్రాంట్లకింద రూ. 109052. 34 కోట్లకు శాసనసభ ఆమోదం తీసుకున్నారు. జూన్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. జులైలో పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించాల్సి ఉంది. రాష్ట్ర ఆర్థికపరిస్థితి సరిగా లేకపోవడం, ఎన్ని అప్పులున్నాయో తెలియని గందరగోళ పరిస్థితుల్లో పూర్తి వివరాలు రాబట్టి ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం వెలువరించి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్లాలనే ఉద్దేశంతో మరోసారి ఓటాన్ ఎకౌంట్‌కు ఆర్డినెన్సు రూపంలో ఆమోదం తీసుకున్నారు. ఆగస్టు నుంచి నవంబరు వరకు రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులు,ఇతర కార్యకలాపాల కోసం రూ. 129972.97 కోట్లతో 40 గ్రాంట్లకింద రెండో తాత్కాలిక బడ్జెట్‌కు గవర్నర్ నుంచి ఆమోదం తీసుకున్నారు. ఇలా మొత్తం 8నెలల కాలం ఓట్ ఆన్‌అకౌంట్ పద్దుతోనే గడిచిపోయింది. ఈ నేపథ్యంలో నవంబరు రెండోవారంలో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి శాసనసభ >>2

## ప్రజలు నమ్మారు.. నిలబెట్టుకుందాం

### టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో సిఎం చంద్రబాబు

### రాష్ట్ర అభివృద్ధే మన అజెండా

### గత నాలుగు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

### వచ్చే ఫిర్యాదుల్లో 70శాతం భూ ఆక్రమణలపైనే

### డి. సిఎం పవన్ కృషిని ప్రశంసించిన సిఎం




శుక్రవారం మంగళగిరిలో టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో అపార విశ్వాసం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ నమ్మకం ఏ మాత్రం తగ్గకూడదన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానం చేసినట్లు సూపర్ సిక్స్ కార్యక్రమాలు అమలువుతాయన్నారు. గత నాలుగు నెలలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నింటిని మంచి ప్రభుత్వం పేరిట మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు.గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్‌పార్టీసర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తనను జైల్లో పెడితే పవన్ కల్యాణ్ వచ్చి పరామర్శించి తెలుగుదేశంతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోడీ నుంచి అందరూ నేర్చుకోవాలని పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాంగ్రెస్ పార్టీ చేయని తప్పులు లేవని అందుకే ప్రజల చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చారన్నారు. మంగళగిరిలోని >>2

## మెరుగైన వైద్యసేవల కోసం 30 అంశాల ప్రణాళిక



### పట్టుదల, కృషితో జిజిహెచ్‌ల నిర్వహణ

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సర్వజనాసుపత్రుల నిర్వహణ, సేవల్ని మెరుగపర్చి వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని కలిగించేందుకు రెండు నెలల క్రితం రూపొందించిన 30 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో సుదీర్ఘంగా సమీక్షించారు. మూడు గంటల పాటు సాగిన సమీక్షలో అంశాల వారీగా జీజీహెచ్‌లలో చేపట్టబడిన చర్యలపై వివరాల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. పలు చర్యలు చేపట్టామని సూపరింటెండెంట్లు వివరించగా తద్వారా ఆసుపత్రుల నిర్వహణ, సేవల నాణ్యతలో వచ్చిన మార్పుల్ని ప్రజలు గమనించినప్పుడే సార్థకత ఉంటుందని ఈ దిశగా ప్రసార మాద్యమాల్లో వార్తల్ని చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల అదికారులు తమ ప్రయత్నాలిన, వాటి పలితాల్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలపాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు డిఎంఇ డాక్టర్ నరసింహం, 16 ప్రభుత్వ సర్వ జనాసుపత్రులు విశాఖపట్నంలోని ఛాతి వ్యాధుల ఆసుపత్రి సూపరింటెండెంట్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సూపరింటెండెంట్లు ఇతర వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల అభిప్రాయాన్ని కల్పించేందుకు ఇంకా శ్రమించి గమనించదగ్గ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వాసుపత్రులు కొన్ని పరిమితులకు లోబడి పనిచేస్తున్నా నాణ్యమైన సేవల్ని ఆశించే హక్కు ప్రజలకు ఉందని వారి అంచనాల మేరకు పనిచేయడం ప్రభుత్వ వైద్య సిబ్బంది. బాద్యతఅని మంత్రి స్పష్టం చేశారు. తమ భాధ్యతల్ని గుర్తించి పట్టుదలతో కృషి చేస్తే సతఫలితాల్ని సాధించవచ్చని ఆయన అన్నారు. జీజీహెచ్‌లో జరుగుతున్న కృషి వాటి ఫలితాల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాల్ని మదింపు చేసేందుకు తగు చర్యల్ని చేపడతామని ఆయన అన్నారు. 30 అంశాల కార్యాచరణ ప్రణాళికలో మొదటి కొద్ది నెలల్లో చేపట్టాల్సిన కొన్ని చర్యలపై 17 ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తెలిపారు.



## 22న రష్యాకు ప్రధాని మోడీ

### బ్రిక్స్ సదస్సుకు హాజరు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో మరోసారి పర్యటించనున్నారు. ఈసారి ఈనెల 22,23 తేదీల్లో రష్యాలో జరిగే బ్రిక్స్ కూటమి దేశాల సమావేశంలో పాల్గొనేందుకు మోడీ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. బ్రిక్స్ సదస్సు ఈసారి రష్యాలోని కజన్‌లో జరుగుతుంది. ఈఏడాది సదస్సుకు రష్యా నేతృత్వం వహిస్తోంది. అలాగే బ్రిక్స్ కూటమి దేశాధినేతలతో ప్రధానిమోడీ ఈ సదస్సు సందర్భంగానే ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని చెపుతున్నారు. ప్రపంచ అభివృద్ధి, భద్రతకు సంబంధించి విస్తృత స్థాయిలో చర్చలు జరిగే అవకాశాలున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ సదస్సులో ఐదుదేశాల అధినేతలు ప్రపంచంలోప్రస్తుతం చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు, ఇతక కీలక అంశాలన్నింటిపైనా చర్చలు జరుపుతారని తేలింది. భవిష్యత్తులో మరింతగా కలిసి పనిచేసే కీలక రంగాలపైనా ఈ సదస్సులో చర్చించనున్నారు. బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్; రష్యా,ఇండియా, చైనా దేశాలు కూటమిగా ఉన్నాయి. మొట్టమొదటిసారిగా రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్‌లో సమావేశం అయ్యారు. 2006లో జరిగిన మొదటి సమావేశం తర్వాత బ్రిక్స్ సదస్సులు వరుసవెంబడి వివిధ దేశాల్లో జరిగాయి. అలాగే రష్యాలోనియెకాటెరిన్‌బర్గ్‌లోనే 2009లో మరోసారి బ్రిక్స్‌కూటమి సదస్సు జరిగింది. 2010లో న్యూయార్క్‌లో జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలోనే దక్షిణాఫ్రికా ఆమోదం తెలపడంతో బ్రిక్స్ గ్రూప్‌ను బ్రిక్స్‌గా పేరు మార్చారు. ప్రపంచజనాభాలోని 41శాతం మంది ఈ బ్రిక్స్‌దేశాల్లోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో 24శాతంవాటాతో ఉంది. అలాగే ప్రపంచవాణిజ్యంలో 16శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. అంతకుముందు సెప్టెంబరులోనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ప్రధాని మోడీని ఈనెల 22వతేదీ జరిగే ద్వైపాక్షిక భేటీకి >>2



## ఆప్ మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు బెయిలు

### మనీ లాండరింగ్ కేసు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆప్ సీనియర్ నాయకుడు ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేంద్రజైన్‌కు భారీ ఉపశమనం లభించింది. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన రెండేళ్ల తర్వాత బెయిల్ మంజూరయింది. శుక్రవారం ఢిల్లీకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కోల్‌కత్తాకు చెందిన ఒక కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 >>2

## మైనార్టీల అభివృద్ధికి ప్రణాళికలు



### మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**సచివాలయం. అక్టోబరు 18, ప్రభాతవార్త:** మైనార్టీల సమస్యలను పరిష్కరించి మైనార్టీలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేయాలని విజయవాడలో మైనార్టీ శాఖ మంత్రి ఫరూఖ్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిసి కోరారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధి, విద్యాపరమైన పురోగతి ద్వారా వారి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని షాదిఖానా ఏర్పాటు చేయటంతోపాటు మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం విద్యాపరమైన >>2



బస్సులో టిక్కెట్టు కొని ప్రయాణిస్తున్న వైఎస్ షర్మిల

## 'ఉచిత బస్సు' ఎప్పుడండి!

### 'పల్లెవెలుగు' బస్సులో ప్రయాణించి టిక్కెట్ కొన్న పిసిసి చీఫ్ షర్మిల


### మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయాలని కోరుతూ సిఎం చంద్రబాబుకు పోస్టుకార్డు

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయింది. అయినా ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అని అడుగుతున్నారు. తెలంగాణలో వారంలో అమలు చేశారు. పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటి? ఆర్టీసీకి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని అని నా? రాష్ట్రంలో ప్రతి రోజూ 20లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారు. రోజుమహిళలు ద్వారా 7 కోట్ల ఆదాయం.నెలకు 300కోట్లు ఆదాయం. >>2

## జత్వానీ కేసుల విచారణ 22కి వాయిదా

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ నటి జత్వానీ వ్యవహారంపై నమోదైన కేసుల దర్యాప్తును ప్రభుత్వం సీఐడీకి అప్పగించిందని ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు గురువారం నివేదించారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 22కు వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆమెకు వెనక్కి ఇవ్వొద్దంటూ పోలీసులకిచ్చిన ఆదేశాలను పొడిగించారు. తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో ముంబయి సినీనటి జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ ఉపకరణానలు వెనక్కి ఇవ్వకుండా పోలీసులను ఆదేశించాలని వాటి ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీకి >>2

## తిరుమలలో భక్తుల నిలువు దోపిడీ!



### రోడ్డెక్కని 'ప్రిపెయిడ్ టాక్సీ'లు

### దారితెలియని భక్తులను దోచేస్తున్న టాక్సీడ్రైవర్లు

### టిటిడి ఇఒకు ఫిర్యాదు చేసినా కనిపించని ఫలితం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎన్నోవ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులుతీర్చుకునేందుకు ఇష్ట దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిచెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంత దూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోపణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలుమార్లుభక్తులు 'డయల్ యువర్ ఇఒ'కు ఫిర్యాదు చేశారు. గత ఏడాదిగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీ యజమానుల ఒత్తిళ్ళు అధికారులపై రావడంతోనే నిమ్మకుండి పోయారనేది అప్పట్లో వాదన వినిపించింది. తిరుమలకు దేశవిదేశాలనుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. >>2

## విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పోలీసులకు నగర శివారుల్లోని రామవరప్పాడు రింగ్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలో ఒక వెహికిల్‌లో 10లక్షలు విలువ చేసే 148 కేజీల గంజాయి పట్టుకున్నారు. కారులో పట్టుబడిన నిందితుల దగ్గర రివ్వాలరు,5 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చెన్నయికి చెందిన దినేష్‌కుమార్ తన స్నేహితుడు ముత్తుతో కలిపి విశాఖలోని ఏజెన్సీ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసారు.గతంలో మీడియేటర్ ద్వాకా గంజాయిని చెన్నయికి సరఫరా చేసిన దినేష్ డబ్బు అధికంగా వస్తుందన్న ఆశతో కొత్త కారు కొనుగోలు చేసారు.తరువాత దందా ఉధృతం చేసాడు. బీహార్‌లోని పట్నాకు వెళ్ళి రూ.75 వేలతో ఓ తుపాకిని కొనుగోలు చేసారు. ఎవరైనా ఎదురుతిరిగితే వారిని బెదిరిం >>2

19-10pg2exHMNWJQE.qxd:19-10pg2exHMNWJQE.qxd 19/10/24 12:06 AM Page 1





శుక్రవారం విజయవాడలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

# అమరవీరుల సంస్మరణ సభకు భారీ ఏర్పాట్లు

>>పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు తగు సూచనలిచ్చారు. అనంతరం పోలీస్ పెరేడ్‌ను పర్యవేక్షించి తగు సూచనలిచ్చారు. కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు,లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీకాంత్, డిఐజిలు రాజకుమారి,అమ్మిరెడ్డిఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



శుక్రవారం మలైవిలోని లిలాంగ్వేలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న స్థానిక మహిళలు

# తమిళనాడులో గవర్నర్ వర్సెస్ సీఎం

## రాజుకున్న 'ద్రవిడ' వివాదం

### గవర్నర్‌ను రీకాల్ చేయాలని కేంద్రానికి స్టాలిన్ లేఖ

**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడులో మరోసారి ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య వివాదం రాజుకుంటున్నది. గవర్నర్ ఆర్ఎన్ రవిని వెంటనే రీకాల్‌చేయాలని తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ డిమాండ్ చేసారు. గవర్నర్ రవి ఉద్దేశ్యపూర్వకంగానే ద్రవిడ అనే పదం పలకకుండా దాటవేసారని ఆరోపించారు. జాతి ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలని కేంద్రానికి లేఖరాసారు. చెన్నైలోని దూరదర్శన్ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం జరిగితే ఈ కార్యక్రమంలో హిందీ మాసం కూడా నిర్వహించారు. హిందీని, హిందీ భాషేతర రాష్ట్రాల ఈవెంట్‌ను కలిపి నిర్వహించడాన్ని సీఎం స్టాలిన్ తొలుత తప్పుపట్టారు. ఈవెంట్ సందర్భంగా రాష్ట్రగేయాన్ని ఆలపిస్తూ ద్రవిడ అనే పదాన్ని గాయకులు దాటవేయడంపై వివాదం రాజుకుంది. ఇందుకు సంబంధించి తమిళ దూరదర్శన్ క్షమాపణ కూడా చెప్పింది. గాయకుల పొరపాటని సర్దుబాటుయత్నం చేసింది.ఈ కార్యక్రమంలో పాల్గొనన గవర్నర్ కూడా ద్రవిడ అనే పదాన్ని ఉచ్చరించకపోవడంపై స్టాలిన్ అభ్యంతరం వ్యక్తం చేసారు.

# 22న రష్యాకు ప్రధాని

>> రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంలోనే ప్రధానిమోడీని పుతిన్ తనకు అత్యంత ఆప్తమిత్రుడని సంబోధించారు. బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం సందర్భంగానే పుతిన్ ఈ వ్యాఖ్యలు చేసారు.రష్యాలోని సెయింట్‌పీటర్స్ బర్గ్‌లో ఉన్న కాంటెన్టాయిన్ ప్యాలెస్‌లో ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్‌తో పుతిన్ చర్చలు జరిపారు. ఆ సందర్భంగానే పుతిన్ దోవల్‌తో ఈ మాటలు చెప్పినట్లు వార్తలువెలువడ్డాయి.నా ప్రియమిత్రుడు మోడీని అడిగానని చెప్పండి. నా శుభాకాంక్షలు కూడా ఆయనకు తెలియజేయండి అని దోవల్‌తో అన్నట్లు వార్తలు వచ్చాయి. గత జులైలోనే మాస్కోలో పర్యటించిన మోడీ 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే పుతిన్‌తో మోడీ వ్యక్తిగత భేటీ జరిపారు. అలాగే ప్రధానిమోడీకి రష్యా అత్యున్నత పురస్కారం సెయింట్ ఆండ్రూ ది అపోస్టిల్‌ను ప్రధానంచేసారు.అక్కడే డిఎన్ఎకెహెచ్ ఎగ్జిబిషన్‌సెంటర్‌లో ఉన్న రోసాటామ్ పెవిలియన్‌ను కూడా ఇద్దరూ కలిసి సందర్శించారు.

## మైనార్టీల అభివృద్ధికి ప్రణాళికలు: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

>>రాయితీలను అందించాలని కోరారు. మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు మరియు పిల్లల అభివృద్ధి కోసం శిక్షణ, ఉపాధి అవకాశాలను అందించే దిశగా ప్రణాళికలతో కార్యాచరణ రూపొందించాలని కోరారు. మైనార్టీల్లో ఆర్థిక వెనుకబాటు తనం సమస్యను పరిష్కరించాలన్నారు. పారిశ్రామికంగా, వ్యాపారపరంగా మైనార్టీల అభివృద్ధి చెందేటట్లు ప్రణాళికలు ఏర్పాటు చేయాలని మైనార్టీశాఖ మంత్రి ఫరూఖ్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కోరారు.

## ఖర్గేతో ఢిల్లీలో తెలంగాణ డి.సిఎం భట్టి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 18:** ఎఐసిసి అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గేతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,ప్రభుత్వ పనితీరు, పథకాలు అమలు వంటి విషయాలను ఎఐసిసి అధ్యక్షుడు అడిగి తెలుసుకున్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు వర్క్ చేయాల్సిన అవసరం ఉందని ఎఐసిసి అధ్యక్షుడు డిప్యూటీ సీఎంకు సూచించినట్లు తెలిసింది. ఒక జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఎఐసిసి చీఫ్ బట్టిని ఆదేశించారు. నేతల మధ్య సమన్వయం, ఎన్నికల ప్లాన్ వంటివన్నీ సమర్థవంతంగా ఉండాలని సూచించారు. దేశ వ్యాప్తంగా బిజెపిపై వ్యతిరేకత పెరిగిందని, సమన్వయంతో ముందుకు వెళ్తే విజయాలు వరిస్తాయన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలను భరోసా కల్పించేలా ఎన్నికల ప్రచారాలు ఉండాలని డిప్యూటీ సీఎంకు సూచించారు.

# సత్యేంద్ర జైన్‌కు బెయిలు

>> మే 30న సత్యేంద్ర జైన్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు షెల్‌కంపెనీలనుంచి సుమారు రూ.4.81 కోట్లవరకూ ముట్టినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఇడి అధికారులు ఈ హవాలాకేసును దర్యాప్తు చేసారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్‌చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో వైద్యకారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తీహార్‌జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్‌నేతలు కేజ్రీవాల్; మనీశ్‌సిసోడియా, సంజయ్‌సింగ్ వంటి ముఖ్యనేతలు కొన్ని నెలలపాటు జైలులో ఉంటే వారికి ఇటీవలే బెయిల్ లభించింది. కేజ్రీవాల్‌కు గతనెలలోనే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా,దాదాపు ఆరునెలల తర్వాత ఆయన తీహార్‌జైలునుంచి బయటకు వచ్చారు. ఇదేకేసులో 17నెలలపాటు జైలులో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటి సిఎం మనిశ్ సిసోదియాకు కూడా కొద్దినెల లక్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేంద్ర జైన్‌కు బెయిల్‌రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# ప్రత్యక్ష ప్రసారం!

>> న్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ సేన వర్సెస్ సేన కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిండేవర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటిపరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిండేవర్గాలమధ్య పోరునెల కొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం విచారణజరిపింది. కేసుల విచారణలను ప్రత్యక్షప్రసారంచేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నా ఆచరణలోకి రాలేదు. అయితే భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ పదవీవిరమణరోజు ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశప్రజలంతా వీక్షించే ఏర్పాట్లుచేసారు. అదే తొలిసారిగా సుప్రీంకోర్టు కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం కావడం. ఆ తర్వాత రాజ్యాంగధర్మాసనం విచారణలను ప్రత్యక్షప్రసారంచేయాలని రెండేళ్లక్రితం నిర్ణయించారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం 370వ అధికరణం వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటి వాటిని దేశప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## జత్వానీ కేసుల విచారణ 22కి వాయిదా

>>పంపాలని వైకాపా నేత విద్యాసాగర్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.



శుక్రవారం మంగళగిరి టిడిపి కార్యాలయంలో
ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ తదితరులు

# ప్రజలు నమ్మారు.. నిలబెట్టుకుందాం

>> తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో టిడిపికి అండగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం. గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థి తుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయామన్నారు.న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదాపు 80 మంది వరకు కొత్తవారే . కుటుంబంలోనే భేదాభిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజకీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేశాం. రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా దాని వెనుక గంజాయ్ బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అను కూల ప్రభుత్వం వచ్చింది కను నిలదొక్కుకుం టున్నాం. 16437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ అక్రమణలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం.వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం. అందరినీఆదకున్నాం. దేశం మన వైపు చూస్తుంది.విధ్వంసమైన అమరావతిని,ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో గమనిస్తున్నామన్నారు.మళ్ళీ,మళ్ళీ చెబుతున్నా, పార్టీ ప్రజా ప్రతినిధులు మద్యం, ఇసుక పాలసీలకు దూరంగా ఉండాలి, అవినీతి,అవకతవకల పాల్పడితే సహించన న్నారు. వరదల సందర్భంలో మన ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన చేపట్టిన సహాయక కార్యక్ర మాలతో ప్రజలు మన సమర్థతను గుర్తించారు. మన మీద నమ్మకం ఉంది కాబట్టే ఎన్నడు లేని రీతిలో వరద సహాయక చర్యల కోసం ప్రజలు రూ.500కోట్లకు పైగా విరాళాలు అందించారు. మనం బాధితులందరికి సహకార మందించామన్నారు. మంచి ప్యాకేజీ ఇచ్చామన్నారు.ఈ సమా వేశంలో అనేక కీలకాంశాలపై చర్చించారు. సమావేశంలో ముందుగా పార్టీ వ్యవస్థాపకనేత దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి చంద్రబాబు,హిందుపురం ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ తదితరులతో కలిసి నివాళి అర్పించారు.

# నవంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు

>> ఆమోదం తీసుకోవాల్సి ఉంది. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు భారీగా సంక్షేమ పథకాల అమలుకు హామీ ఇచ్చింది. వాస్తవానికి చివరి నాలుగు నెలల కాలానికి బడ్జెట్ ఖర్చులకు ఆమెదం తీసుకోవాల్సి ఉన్నా ఏడాది మొత్తానికి పూర్తిస్థాయి బడ్జెటన ప్రవేశపెట్టాల్సిందే . దాదాపు రూ.2.90 లక్షల కోట్ల మేరకు బడ్జెట్ ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులు కీలకం కానున్నాయి. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా కూడా వివిధ పథకాలకు బడ్జెట్‌లో నిధులు చూపబోతున్నారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులు సమకూరుస్తూ దాదాపు 28 పథకాల కింద పనులు చేయబోతున్నారు. ప్రస్తుతం ఆర్థికశాఖ కార్యదర్శి ఆయా ప్రభుత్వ శాఖలతో ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చిస్తున్నారు. తదుపరి దశలో మంత్రుల స్థాయి సమావేశాలు ఉంటాయని సమాచారం.సమావేశంలో పలు కీలకంశాలతో పాటు స్త్రీలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చిస్తారు.

# విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

>>చేందుకు తుపాకీని కొనుగోలు చేసాడని విజయవాడ డీసీపీ మహేశ్వరరావు తెలిపారు.

# తిరుమలలో భక్తుల నిలువు దోపిడీ!

>> రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటేవీరిలో 70శాతంమంది భక్తులు ఆర్టీబస్సులు, రైళ్ళలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సిఆర్ఓ , పద్మావతి విచా రణకార్యాలయం, ఛైర్మన్ క్యాంపు కార్యాలయం, జెఇఒ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందు రోడ్డుపై నుండి సిఆర్ఒ, పిఎసిలు, పద్మావతివిచారణ కార్యాలయాలకు చేరుకోవా లంటే 300 రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుస్తున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతంమంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆదారపడుతుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యాకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు:** తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే .భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జిలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆచరణకు మాత్రం నోచుకోలేదు.

# 'ఉచిత బస్సు' ఎప్పుడండి!

>> ఉచిత ప్రయాణం కల్పిస్తే ఈ 300కోట్లు ఆర్టీసీకి ఇవ్వా ల్సి వస్తుందని భయమా? మహిళల ఓట్లు తీసు కున్నారు. హామీ ఇచ్చారు. ఇప్పుడు మహిళల కోసం 300కోట్లు ఖర్చు చేయలేరా? మీ సూపర్ సిక్స్ హామీల్లో 4 పథకాలు మహిళలవే ఇందులో ఉచిత ప్రయాణం ఒక్కటే తక్కువ ఖర్చు ఇలాంటి తక్కువ ఖర్చు పథకం మీకు అమలు చేయడానికి ధైర్య రావడం లేదు. మీకు ఇష్టం వచ్చినప్పుడు అమలు చేస్తారా? ఇదే అమలు చేయనప్పుడు ఇక పెద్ద పథకాల సంగతి ఏంటి? 5 ఏళ్ల ఇలానే కాలయాపన చేస్తారా? ఎప్పుడు అమలు చేస్తారు అని ప్రజలు అడుగుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం తో మహిళలకు భద్రత ఉంటుంది. ఎంతో మంది మహిళలు బస్సులను ఆశ్రయిస్తారు. ఇది చాలా మంచి పథకం. చంద్రబాబు ని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఉచిత ప్రయాణం అమలు చేయండి అదేవిధంగా మహిళల కోసం పెట్టిన పతకాలు వెంటనే అమలు చేయండి. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వండి. ఇప్పటికే మార్కెట్‌లో అన్ని ధరలు పెరిగాయి. మహిళలకు మీద భారం పడుతుంది. మహిహాలకు భరోసా కావాలి. మహిళలకు భద్రత విషయంలో ముందడుగు పడాలి. రాష్ట్రంలో నెల రోజుల్లో హత్యాచారాలు మీద రిపోర్ట్ తీశాం. అన్ని పెపర్ల నుంచి ఆర్టికల్స్ సేకరించాం. బాట రేట్ల లెక్క మద్యం ధరలు తగ్గించారు. 99కే మద్యం ఇస్తే మహిళల మీద హత్యాచారాలు పెరుగుతాయి. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాలని ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు పంపిస్తున్నాం. రాబోయే రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున పోస్ట్ కార్డులు పంపిస్తాం. ఇది చూసైనా వెంటనే చంద్రబాబు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు.

## వారం - వర్జ్యం

తేది : 19-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.9.49
భరణి ఉ.10.46
వర్జ్యం : రా.9.38-11.05
దు.ఉ.6.09-7.44
శుభసమయం:ఉ.7.45-8.30,సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ముఖ్యవిషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**మిథునం:** ఎంత శ్రమించినా ఫలితం దక్కదు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు, చికాకు పరుస్తాయి.

**కర్కాటకం :** చాకచక్యంగా పట్టుదలతో కొన్ని కార్యక్రమాలు చివరికి పూర్తి చేస్తారు.

**సింహం:** వివాహ, ఉద్యోగ యత్నాలు నిదానంగా పూర్తిచేస్తారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య:** శ్రమానంతరం పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు విధి నిర్వాహణలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** చర్చగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి.

**మకరం:** ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురై చికాకు పెడతాయి.

**కుంభం:** నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** శుభవార్తలు అందుకొంటారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 18/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 579730
2nd Prize Rs.7000/- 38583
3rd Prize Rs.3500/-
05513 16119 48632 66832 73784
77034 81131 85308 86011 99584
4th Prize Rs.200/-
0270 2334 2370 3193 4295
4326 5753 6262 6875 9201
5th Prize Rs.100/-
0649 2518 2803 3207 4682
5868 6198 6304 8502 9609
6th Prize Rs.50/-
0104 2439 4406 6614 7827 9058
0164 2861 4550 6683 8092 9139
0245 3188 4677 6765 8148 9145
0325 3218 4813 6785 8226 9151
0383 3354 4946 6852 8363 9154
0569 3374 5173 6913 8581 9174
0865 3495 5296 6914 8585 9291
0956 3555 5353 6960 8599 9334
0974 3594 5503 7124 8617 9378
1051 3764 5518 7384 8688 9498
1063 3833 5703 7396 8702 9637
1357 3905 5745 7397 8714 9804
1894 4048 5949 7470 8753 9808
1985 4128 6192 7530 8831 9861
2000 4178 6399 7572 8838 9975
2050 4361 6475 7580 8967
2159 4385 6558 7627 9016

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 960771
2nd Prize Rs.7000/- 09685
3rd Prize Rs.3500/-
21022 25002 26728 33154 39819
59540 70990 72357 79912 83222
4th Prize Rs.200/-
0680 2618 2664 5366 6105
7596 8547 8819 9324 9359
5th Prize Rs.100/-
1970 2041 2746 2787 3637
3972 4486 8225 9182 9794
6th Prize Rs.50/-
0089 1478 2790 4979 6459 8648
0142 1515 2817 5260 6577 8696
0204 1534 2827 5367 6868 8775
0264 1542 3045 5427 7005 8932
0488 1661 3117 5663 7099 8950
0567 1726 3476 5699 7113 9039
0711 1825 3479 5968 7637 9270
0751 1982 3762 6003 7683 9503
0913 2013 4024 6017 7810 9557
1013 2051 4193 6053 7970 9684
1033 2238 4402 6138 7997 9792
1045 2284 4439 6150 8065 9853
1101 2285 4489 6193 8144 9866
1128 2297 4550 6275 8195 9880
1210 2581 4633 6305 8339 9887
1272 2603 4754 6322 8468
1308 2707 4867 6452 8645

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 493313
2nd Prize Rs.7000/- 63251
3rd Prize Rs.3500/-
14490 43844 48594 49084 50156
64609 73658 79616 91817 94123
4th Prize Rs.200/-
0874 2013 2963 3582 4516
7166 7759 7860 8409 9357
5th Prize Rs.100/-
3368 3431 5345 5368 5716
6389 6670 8685 9409 9633
6th Prize Rs.50/-
0173 1547 3884 5026 7035 8908
0250 1771 3984 5082 7150 9152
0257 1852 4104 5086 7331 9237
0309 2474 4107 5141 7365 9241
0634 2510 4153 5630 7471 9309
0643 2562 4190 5688 7511 9368
0661 2746 4203 5761 7777 9440
0684 2841 4432 5778 7786 9464
0686 2855 4527 5841 7790 9505
0746 2966 4546 5870 7831 9618
0804 3115 4567 5904 8254 9710
0883 3204 4598 6049 8334 9757
0956 3491 4689 6105 8373 9758
0983 3653 4747 6427 8431 9903
1033 3673 4846 6643 8492 9941
1298 3807 4888 6766 8867
1373 3862 4943 7017 8887

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 987846
2nd Prize Rs.7000/- 41474
3rd Prize Rs.3500/-
13667 14894 19655 24523 66888
72050 86648 91914 97364 98103
4th Prize Rs.200/-
0167 0510 0930 1392 2590
3790 4521 4816 6257 8560
5th Prize Rs.100/-
0359 1995 2250 2280 3263
3424 3948 4409 5331 6512
6th Prize Rs.50/-
0059 1633 3317 4860 6818 7908
0063 1838 3352 5121 7015 8212
0308 1859 3700 5140 7099 8291
0355 1986 3751 5177 7114 8567
0399 2049 3904 5235 7143 8890
0505 2297 4064 5334 7217 9116
0761 2500 4106 5473 7242 9225
0833 2661 4141 5476 7314 9322
0858 2757 4155 5514 7336 9414
1264 2787 4191 5718 7342 9450
1267 2822 4199 5747 7575 9630
1402 2901 4390 5988 7655 9716
1449 2986 4413 6286 7713 9771
1452 2988 4422 6358 7732 9787
1593 3066 4457 6443 7829 9820
1602 3180 4484 6465 7831
1618 3217 4646 6701 7902

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 135305
2nd Prize Rs.7000/- 54695
3rd Prize Rs.3500/-
01705 10342 13596 32837 60870
62624 68635 74468 76642 82719
4th Prize Rs.200/-
1079 2278 2471 3228 5618
7132 7294 7485 9242 9979
5th Prize Rs.100/-
0198 0623 0879 4971 5485
5895 6013 6552 7497 8358
6th Prize Rs.50/-
0069 1726 3326 5048 6886 8231
0070 1916 3363 5239 6918 8270
0164 1961 3372 5257 7140 8356
0331 2113 3520 5326 7155 8575
0488 2126 3651 5442 7299 8747
0514 2131 3683 5557 7434 8763
0550 2269 4087 5568 7613 8995
0595 2531 4117 5685 7652 9220
0621 2667 4250 5779 7655 9308
0902 2713 4266 5791 7656 9625
0910 2802 4430 6138 7763 9740
0997 2962 4448 6152 7784 9853
1010 3050 4609 6160 7869 9874
1185 3088 4701 6269 8116 9924
1467 3116 4731 6365 8124 9987
1571 3127 4785 6747 8182
1624 3232 4944 6750 8187

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 266460
2nd Prize Rs.7000/- 05680
3rd Prize Rs.3500/-
05221 05641 28411 32903 50039
54539 58501 71046 88563 93200
4th Prize Rs.200/-
2835 3267 3639 5095 5138
6049 6072 6127 7712 8125
5th Prize Rs.100/-
2122 3958 5799 6178 6336
6784 7411 7464 7751 9159
6th Prize Rs.50/-
0061 1007 2703 4596 6088 8146
0110 1044 2880 4904 6111 8234
0141 1050 2913 4927 6135 8488
0168 1073 2933 4948 6294 8525
0171 1196 2956 5223 6394 8975
0218 1206 2965 5303 6410 9140
0317 1245 3035 5384 6481 9155
0395 1398 3258 5452 6544 9286
0408 1506 3416 5552 6721 9451
0464 1618 3574 5599 6957 9472
0503 1711 3791 5747 7220 9606
0626 1824 3879 5776 7230 9658
0630 1923 4129 5852 7513 9703
0789 2133 4208 5936 7708 9736
0866 2168 4277 5938 7823 9988
0891 2340 4373 5957 8024
0966 2359 4518 5990 8058

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 778745
2nd Prize Rs.7000/- 40668
3rd Prize Rs.3500/-
14641 26938 53582 54774 56827
56892 56973 59921 77014 97086
4th Prize Rs.200/-
1119 1144 2003 2465 2520
3722 6762 7356 7499 8006
5th Prize Rs.100/-
0034 0938 1064 2798 3183
5087 6496 6514 6770 9349
6th Prize Rs.50/-
0085 1843 3795 4906 6918 7791
0434 1906 3863 5167 6929 8326
0581 1936 3943 5246 7008 8427
0740 1967 3982 5275 7016 8470
0826 2346 3990 5327 7104 8536
0845 2510 4030 5347 7189 8599
1097 2651 4102 5654 7223 8656
1120 2843 4106 5729 7259 8671
1143 3062 4120 5764 7351 8854
1171 3206 4184 5862 7354 9111
1200 3277 4186 6048 7435 9272
1360 3551 4195 6285 7511 9314
1387 3572 4344 6393 7523 9539
1409 3607 4389 6558 7546 9813
1578 3613 4561 6719 7731 9922
1628 3631 4600 6740 7734
1673 3712 4831 6887 7743

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 318199
2nd Prize Rs.7000/- 86919
3rd Prize Rs.3500/-
00766 00809 15650 19717 21441
59876 61500 74424 86644 96963
4th Prize Rs.200/-
1229 1628 2609 2736 3999
5712 6061 6681 7618 8555
5th Prize Rs.100/-
1150 1883 2238 2684 2979
4036 4429 6379 8355 9521
6th Prize Rs.50/-
0070 1814 3365 4930 7097 8880
0137 1824 3478 5007 7101 9046
0376 2022 3507 5021 7148 9051
0388 2023 3558 5110 7321 9105
0421 2153 3766 5156 7424 9301
0472 2218 3958 5286 7518 9511
0534 2237 4061 5565 7588 9599
0552 2445 4314 5624 7709 9691
0827 2622 4323 5645 7842 9694
0866 2715 4329 6048 7873 9741
0934 2752 4331 6286 7880 9765
0955 2945 4332 6366 7947 9808
1163 3073 4487 6649 8153 9815
1241 3110 4561 6668 8342 9890
1365 3128 4760 6800 8356 9920
1549 3272 4849 6807 8424
1656 3310 4916 6896 8827

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 429830
2nd Prize Rs.7000/- 07536
3rd Prize Rs.3500/-
25178 46763 55866 66441 71179
81228 88746 89402 97872 98587
4th Prize Rs.200/-
0492 1658 2131 3529 4284
6185 6932 7715 8086 9565
5th Prize Rs.100/-
1436 3349 3555 4957 5330
6494 6917 7266 7911 9995
6th Prize Rs.50/-
0027 2064 3496 5244 7855 9269
0060 2092 3534 5346 7904 9275
0229 2152 3706 5563 8058 9289
0311 2238 3871 5621 8077 9515
0358 2276 3905 5642 8143 9542
0362 2592 3979 5918 8149 9558
0367 2705 4033 6068 8230 9572
0542 2762 4138 6446 8313 9613
0846 2775 4321 6525 8638 9657
1194 2907 4402 6822 8648 9781
1272 2953 4605 7052 8739 9798
1460 2994 4660 7132 8808 9799
1497 3053 4742 7524 8811 9803
1638 3115 4755 7604 9065 9813
1640 3275 4770 7631 9123 9962
1787 3296 4837 7717 9219
1943 3339 4918 7756 9266

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 356473
2nd Prize Rs.7000/- 40430
3rd Prize Rs.3500/-
14263 23157 24059 25538 25930
29378 32700 44822 64670 89898
4th Prize Rs.200/-
0457 2131 2739 4594 5664
5711 6586 7852 7995 9448
5th Prize Rs.100/-
1996 2025 3059 3103 3674
4673 5141 6662 7096 8693
6th Prize Rs.50/-
0003 1536 2753 5262 6356 7850
0090 1617 2947 5386 6371 8101
0196 1776 3030 5573 6690 8408
0215 1813 3406 5622 6838 8669
0239 1850 3472 5663 6902 8810
0319 1892 3590 5745 7256 8930
0339 1914 3955 5826 7414 9184
0893 1980 4037 5878 7429 9299
0913 2081 4053 5892 7499 9309
0951 2099 4104 6025 7524 9326
1057 2221 4416 6116 7538 9501
1187 2250 4480 6143 7565 9709
1208 2274 4907 6155 7609 9755
1262 2390 4930 6165 7751 9822
1485 2610 4999 6271 7756 9828
1509 2616 5187 6294 7772
1512 2646 5238 6297 7841

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 574412
2nd Prize Rs.7000/- 96783
3rd Prize Rs.3500/-
17472 28333 28642 39479 41392
41816 52470 63620 74927 96326
4th Prize Rs.200/-
0248 2106 2525 3435 6568
6905 7333 7765 8884 9849
5th Prize Rs.100/-
0394 0672 1036 2225 4360
4592 7194 8984 9311 9477
6th Prize Rs.50/-
0004 1259 3611 5033 7056 8218
0015 1467 3682 5335 7163 8336
0038 1510 3711 5371 7176 8565
0137 1536 3738 5432 7379 8590
0279 1556 3804 5527 7403 8691
0293 1606 3885 5531 7442 8745
0338 1942 3901 5560 7494 8793
0384 2008 4010 5575 7522 9128
0404 2275 4066 5861 7525 9395
0508 2321 4208 5920 7539 9492
0554 2467 4211 5976 7542 9557
0615 2498 4246 6184 7627 9659
0624 2909 4260 6275 7686 9758
0692 3164 4267 6291 7772 9770
0766 3287 4469 6381 7846 9777
0819 3340 4508 6682 8068
0847 3560 4795 7031 8100

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 984411
2nd Prize Rs.7000/- 95528
3rd Prize Rs.3500/-
16395 16761 27101 27696 38322
49237 51158 62590 73166 84649
4th Prize Rs.200/-
3714 4285 5324 5647 5976
6595 7137 7281 8175 9788
5th Prize Rs.100/-
0014 0130 1205 1434 2165
2592 3295 4743 5946 9240
6th Prize Rs.50/-
0025 1417 3276 4629 7078 8648
0091 1463 3372 4863 7225 8649
0232 1475 3575 5088 7349 8676
0318 1643 3582 5209 7379 8913
0371 1775 3583 5214 7578 8993
0396 1785 3597 5355 7805 9078
0449 1829 3608 5918 7834 9195
0533 2029 3670 6231 7938 9205
0594 2034 3810 6255 7967 9323
0620 2196 3860 6312 7977 9327
0731 2275 3937 6517 8166 9419
0739 2309 3945 6653 8257 9450
0866 2452 4181 6687 8337 9510
0939 2631 4227 6711 8517 9950
0961 3098 4303 6775 8549 9973
1177 3164 4363 6873 8619
1277 3175 4609 6960 8639

19-10Pg3exHMNWJQECKPL.qxd:19-10Pg3exHMNWJQECKPL.qxd 19/10/24 11:59 PM Page 1



## సజ్జలవి పగటి కలలు: విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నేతలు తప్పుల మీద తప్పులు చేశారని తెదేపా ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఇప్పుడు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. మళ్లీ అధికారంలోకి వచ్చి అక్రమ కేసులు పెట్టాలని వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి పగటి కలలుకంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా జీవితంలో వైకాపా ఇక కనపడదని ఈ విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు.



## కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు

**గురజాల, అక్టోబరు 18 (ప్రభాతవార్త):** గురజాల పట్టణంలో శుక్రవారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు చేరింది. లక్ష్మీటాకీస్ సెంటర్లోని గుంటూరు - మాచర్ల హైవే రోడ్డుపైకి నీరు రావడంతో ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా రోడ్డుపై నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని రోడ్లపైన నీరు లేకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత ఇసుక అని ధరలు పెంచుతున్నారు: మాజీ సిఎం జగన్



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉచిత ఇసుక అని చెప్పి ధరలు పెంచుతున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ విమర్శించారు. ఇసుక తీసే కాంట్రాక్టులను అధికారం పార్టీ మనుషులకే కట్టబెట్టారని ఆరోపించారు. తాడేపల్లిలోని నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడారు. రెండు రోజులమాత్రమే టెండర్‌కు సమయం ఇచ్చారని అందరూ పండగ బిజీలో ఉంటే దోచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో పారదర్శకంగా ఇసుక విధానం తీసుకొచ్చామన్నారు. దోపిడీకి అవకాశం లేని విధంగా చేశామని చెప్పారు. చంద్రబాబు ఇప్పుడు బూం,బూం బీర్, ప్రెసిడెంట్ మెడల్, గవర్నర్స్ చాయిస్, పవర్‌స్టార్999, రష్యన్ రోమనోవాఏసీబీ, 999 లెజెండ్,హెవెన్స్ డోర్, క్రేజీడాల్,క్లిఫ్ హ్యాంగర్, నెపోలియన్, సెవెన్త్ హెవెన్, హైదరాబాద్ బ్రాండ్ విస్కీ,వీరా, బ్లామ్‌డేలను అమ్ముతున్నారన్నారు. 2019లో అపదర్మ ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన బ్రాండ్లే తమ హాయంలో ఇచ్చామన్నారు.మార్చిందేమి లేదని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసారని ఆరోపించారు.ప్రస్తుతం బాబు ఈ అయిదు నెలల్లో అవే బ్రాండ్లు అమ్మినట్లు తెలిపారు.గతంలో బాబు హాయంలో 4380 మద్యం షాపులు, 43వేల బెల్ట్ షాపులు ఉండేవన్నారు.తాము వాటిని 2934కు తగ్గించామన్నారు. మచ్చుకు బెల్టు షాపు తమ ప్రభుత్వంలో లేదన్నారు.

## పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**పిచ్చాటూరు(శ్రీకాళహస్తి),అక్టోబర్ 18 ప్రభాతవార్త** సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు హనుమంత పురానికి చెందిన ఇరువురు శుక్రవారం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఓ కార్యాలయానికి సమాచారం అందింది. శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల్లో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ఈశాన్య రుతుపవనాల వల్ల విస్తృతంగావర్షాలు కురుస్తున్నాయి.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పిచ్చాటూరు పరిసరాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వాడకు చెందిన మణి(54), రాము(59)లు గ్రామానికి చెందిన రైతు దామోదరం పొలాల్లో పనులు చేయటానికి వెళ్ళారు. హఠాత్తుగా వర్షం మొదలైంది. దాంతో పాటు ఉరుములు,

మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండటంతో పరుగులు తీసారు.కానీ పిడుగులు వీరిద్దరిని వదలిపెట్టలేదు. ఇద్దరు స్నేహితులను పొట్టన పెట్టుకుంది. మృతి చెందిన మణికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.

## గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం చేయాలి: మంత్రి కొల్లు రవీంద్ర



సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:**గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రివర్యులు వారి నివాసంలో గిలకలదిండి. ఫిషింగ్ హార్బర్, మత్స్య శాఖ అధికారులతో హార్బర్ పురోగతి, మత్స్య శాఖ కార్యకలాపాలపై సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భ:గా మంత్రి వర్యులు గిలకల దిండి పిషింగ్ హార్బర్ నిర్మాణం రెండు సంవత్సరాలు అయినా ఎందుకు పూర్తి కాలేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం పనులు మాత్రమే అయ్యా యని ఇకపై పనులు వే గ వ ం త ం చేయాలని మంత్రి ఆదేశించారు. మరో 18 నెలలు హార్బర్ నిర్మాణం పొడిగించాలని ప్రతిపాదనలు పంపినట్లు ఏపీ మారిటైమ్ బోర్డు ఈఈకె.వి.కె. పల్లారావు మంత్రికి వివరించారు. బ్రేక్ వాటర్ చివరలో సాంకేతిక కారణాల వలన నిర్మాణం కొంత ఆలస్యం అవుతుందని ఐఐటి చెన్నై వారిచే కొన్ని ఆకృతులు తయారుచేసి అందించే పనిలో కాంట్రాక్టర్ ఉన్నారని మంత్రికి వివరించారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో భవనాల నిర్మాణానికి ఇసుక దొరకలేదని ఈ మంత్రికి వివరించారు. మత్స్య శాఖ జేడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో రెండు గ్రామాలను క్లైమేట్ రెసిలెన్స్ పిషర్ మ్యాన్ గ్రామాలుగా ఎంపిక చేసామని అందులో నాగాయలంక మండలంలోని సొర్లగొంది, గుల్లలమోద ఉన్నాయని మంత్రికి వివరించారు. ఆ గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ఒక్కో గ్రామానికి రెండు కోట్ల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తుందని మంత్రికి వివరించారు.

పవర్ పైనాన్స్ కార్పొరేషన్ ద్వారా డీప్సీ పిషింగ్ వెసెల్స్ కోసం టెండర్లను త్వరగా పిలవాలని ఇందుకోసం కమిషనర్‌తో మాట్లాడుతామని మంత్రి చెప్పారు. మత్స్యకారులకు ప్రస్తుతం ఇస్తున్న 40 శాతం సబ్సిడీ సరిపోవట్లేదని 75 శాతం సబ్సిడీతో పడవలు, వలలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి మత్స్య శాఖ జేడికి సూచించారు. ఈ సమావేశంలో గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ ఏఈ మహేష్ పి ఎం సి కన్సల్టెంట్ శశికుమార్ ఎప్డిఓ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పరిష్కారం దిశగా శ్రీకాళహస్తి - నడికుడి రైల్వేలైన్ భూసమస్య: కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి-నడికూడి రైల్వేలైన్ పనులకు సంబంధించిన భూసమస్య దశాబ్దాల తరువాత పరిష్కార దిశగా అడుగులేస్తోంది.ఇటీవల ప్రభుత్వ కార్యదర్శి,రైల్వే అధికారుల వర్చువల్ సమావేశంలో ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌న్ వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తి-నడికుడి రైల్వేలైన్ ఏర్పాటుతో హైదరాబాదు ప్రయాణం సుమారు వంద కిలో మీటర్లు తగ్గుతుందని అధికారులు అంచనాలు రూపొందించారు. అయితే సుమారు రెండు దశాబ్దాలుగా అధికారులు ప్రతిపాదించటం కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించటం తప్ప ఈ రైల్వేలైన్ పనులు ఆచరణకు నోచుకోలేదు.ఇటీవల కేంద్రంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందిన ఉమ్మడి ప్రభుత్వం కీలకంగా మారటంతో పలు ప్రాజెక్టులకు నిధుల వరద ప్రవహిస్తుందని చెప్పవచ్చు.ఓ వైపు కీలక, ప్రతిష్టాత్మకమైన పోలవరం, మరో వైపు అమరావతికి నిధులతో పాటు రైల్వే, విమానాశ్రయ ప్రాజెక్టు లకు నిధుల మంజూరులో ఽకేంద్రం ఉదారంగా వ్యవహ రిస్తుంది. శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే లైన్ ఏర్పాటుకు సంబంధించి ప్రతిబంధకాలను గురించి ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా కలెక్టర్‌గా పని చేసిన ప్రద్యూమ్న జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వరన్‌ను ప్రశ్నించారు. ఈ భూములకు సంబంధించి కలెక్టర్ వివరిస్తూ ఇది 182 ఎకరాల డికెటి భూములని వీటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అవార్డును పాస్ చేయగలమన్నారు.ఈ భూములకు సంబం ధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామన్నారు.ఈ రైల్వేలైన్ నడికుడి నుంచి రాపూర్ ఽదుగా సాగుతుందనిఅక్కడ భూ సమస్య ఉన్నట్లు గుర్తించారు.కార్యదర్శి ప్రద్యూమ్న మాట్లాడుతూ ఇప్పటికే తిరుపతి హైదరాబాదు మధ్య రైల్వేల ప్రాదాన్యత పెచ్చుపెరిగిందన్నారు. తిరుపతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఉమ్మడి రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాలతో కూడా భక్తులు వస్తున్నారు.కాబట్టి ఇంకా రైళ్ళ సంఖ్య పెరగవచ్చునని భావిస్తున్నట్లు వివరించారు.ఈ భూసేకరణ త్వరిత గతిన పూర్తి చేసి రైల్వేలైన్ పనులు పూర్తి చేయటానికి సహాకరించాలని కార్యదర్శికలెక్టర్‌కు సూచించారు.దాంతో జిల్లా కలెక్టర్ రాపూరు అధికారులతో ఈ సమస్యకు సంబంధించిన నివేదికలు కోరినట్లు తెలిసింది.





శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్

## సమాచార పౌరసంబంధాల శాఖలో జరిగిన అక్రమాలపై కేసు నమోదు

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో సమాచార పౌరసంబంధాల శాఖలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై కేసు నమోదు చేసేందుకు అవినీతినిరోధక శాఖ రంగం సిద్ధం చేసింది. పాత్రికేయ సంఘాల ఫిర్యాదుపై వారం రోజులుగా సాధారణ విచారణ చేపట్టిన ఏసీబీ ఐదేళ్ల పాటు కమిషనర్ మరి కొందరు. అధికారుల ప్రమేయంతో అవకతవకలు జరిగినట్లు గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా ఒక దిన పత్రిక టీవీ,ఛానల్‌కు రూ.వందల కోట్ల విలువైన ప్రకటనలు కట్టబెట్టినట్లు తేల్చింది. అప్పట్లో సమాచార శాఖలో పనిచేసిన పలువురు ఉద్యోగులను పిలిపించి విచారించి వివరాలు సేకరించింది. ఏ ప్రాతిపదికన ప్రకటనలు జారీ చేశారు? ఏబీసీ గణాంకాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? అని ప్రశ్నించగా తాము ఐ అండ్ పీఆర్ నుంచి ఏబీసీ సబ్‌స్క్రిప్షనే తీసుకోలేదని వారు సమాధానమిచ్చారు. నాటి ప్రభుత్వ పెద్దల యాజమాన్యంలోని పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనలు ఎలా ఇచ్చారు అనే అంశంపై ప్రశ్నలు వేసి ఏసీబీ సమాచారం రాబట్టింది. ప్రస్తుతం ఐ అండ్ పీఆర్ బాధ్యతలు చూస్తున్న అధికారులు, ఉద్యోగులను విచారించి, ప్రకటనల జారీకి ప్రాతిపదిక ఏంటి అనేది తెలుసుకుంది. పొరుగు సేవల ప్రాతిపదికన అనేకమందిని నియమించుకుని వారికి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లిస్తూ వైకాపా సేవలకు వినియోగించినట్లు ప్రాథమికంగా తేల్చింది. దీనికి సంబంధించిన దస్త్రాలను పరిశీలిస్తోంది. ఈ ప్రక్రియ ఒకటి, రెండు రోజుల్లోపూర్తయ్యే అవకాశముంది. ఇప్పటికే అక్రమాలకు సంబంధించి కీలక ఆధారాలను ఏసీబీ సేకరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ల కిందకేసు నమోదుకు సిద్ధమవుతోంది. ప్రకటనల జారీ సహా, ఇతరత్రా అన్నీ అంశాలకు సంబందించి నాటి సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ మౌఖిక ఆదేశాలే ఇచ్చేవారిని ఆయన చెప్పినట్లు చేయడం తప్ప తమకు వేరే ప్రత్నామ్నాయం లేదని అప్పట్లో పనిచేసిన కొందరు అధికారులు అన్నారు.

## పోలీసుల అదుపులో ఇద్దరు కిలాడీ లేడీలు



**రాపూరు, అక్టోబరు 18ప్రభాత వార్త** దుకాణాలలో వస్తువులు కాజేస్తున్న ఇద్దరు మహిళా దొంగలను శుక్ర వారం రాపూరు లోని దుకాణదారులు పట్టుకోని పోలీసులకు అప్పచేప్పారు. పట్టణంలోని మూడు దుకాణాలలో దుకాణాల యజమానులు వ్యాపారాలలో వుండగా దుకాణాల ముందు వుంచిన నునే డబ్బాలను ఇద్దరు మహిళలు ఎత్తుకోని వెళ్లిపోయారు. దీంతో నూనే డబ్బాలు మాయమవడం చూసిన యజమానులు వెంటనే అర్టీసి బస్టాండ్‌కు వెళ్లి పరిశీలించగా వెంకటగిరి బస్సులో నూనే డబ్బాలను సీటు కింద వుంచుక్ను ఇద్దరు మహిళలను గుర్తించారు. వీరిని పట్టుకోని రాపూరు పోలీసులకు అప్పగించారు. వీరు తమది తిరుపతి అని పోదలకూరుకు వెలుతూ తెలియక రాపూరులో దిగినట్లు చేపుతున్నారు.

## స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం జ్ఞాన ప్రసూనాంబకు బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయఽస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.



## రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర: హోంమంత్రి అనిత



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు.

ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ అన్నారు. ఎవరు తప్పు చేసినా ఆయన సహించరన్నారు. ప్రజలకు సుపరిపాలనే లక్ష్యంగా పార్టీ సమావేశం జరుగుతోందని చెప్పారు. రైతు సంఘాల నీటి సంఘాలను వైకాపా నిర్వీర్యం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

రైతు ప్రాతినిధ్యంతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశ విదేశాల్లోని తెలుగువారంతా పార్టీ సభ్యత్వంపై ఆసక్తి చూపిస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. శాశ్వత సభ్యత్వానికి చాలా మంది ముందుకొస్తున్నారని చెప్పారు.

# తిరుమల సమాచారం

## నవంబర్ 28నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### -27న అంకురార్పణ, డిసెంబర్ 1న గజవాహనం, 6న పంచమీతీర్థం



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబం ధంగా ఉన్న తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28వతేదీ నుండి మొదలుకానున్నాయి. డిసెంబర్ 6వతేదీ వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలోనే జరిపిస్తారు. నవంబర్ 28వతేదీ నుండి డిసెంబర్ 6వతేదీ వరకు తొమ్మిదిరోజులు ఎంతో వేడుకగా టిటిడి అధికారులు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబర్ 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, లక్షకుంకుమార్చన, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2వతేదీ గజవాహనం, 3వతేదీ గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు ,ఇతర సౌకర్యాలను కల్పిస్తారు. తిరుచానూరు ఆలయం పరిసరాల్లో భక్తుల వాహనాల పార్కింగ్‌కు పూడిరోడ్డు, రేణిగుంటరోడ్డు, మార్కెట్‌యార్డు ప్రాంతాల్లో స్థలాలను సిద్దం చేయనున్నారు. భక్తులు సేదదీరేందుకు వీలుగా నవజీవన్ కంటిఆస్పత్రి, జడ్పీహైస్కూల్, పూడిరోడ్డులోని గోశాల వద్ద జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేయాలని జెఇఒ వీరబ్రహ్మం ఆదేశించారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్సీబొత్స



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఎంఎల్‌సి బొత్స సత్యనారాయణతెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో రావడంతో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా - ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామి వారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఆర్‌జి ఆనంద్, సినీనటుడు ఓంకార్, అశ్విన్‌బాబు తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి సాంప్రదాయదుస్తుల్లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో నటి ఆశికారంగనాథం



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజ లందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటి ఆశికారంగనాథం తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆమె కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జనవాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జనసేన నాయకులు



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీకేంద్ర కార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన జనవాణికార్యక్రమానికి రాష్ట్రంలో పలు ప్రాంతాలకు చెందినవారు హాజరై తమ సమస్యలు తెలుపుకొన్నారు. వారు ఇచ్చిన అర్జీలను ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ స్వీకరించారు. అత్యవసర సమస్యలపై సంబంధిత అధికారులకి ఫోన్ చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు బి. మహేందర్ రెడ్డి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ పార్టీ నేతలు సుందర రామిరెడ్డి, పెంటేల బాలాజీ, అన్నపూర్ణ, బయ్యవరపు నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రత్యేకమైన కేసులను సిఐడికి అప్పగించాం: డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో కొన్ని ప్రత్యేకమైన కేసులను లోతుగా విచారించేందుకే సీఐడీకి అప్పగించామని ఏపీ డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమల రావు తెలిపారు.దాదాపుగా ఆవన్ని ప్రధానమైనవన్నారు.తగిన సాక్ష్యాలు న్నాయి.అయితే ఈ ప్రధాన కేసుల్లో నిందితులుగా ఉన్నత స్థాయి వ్యక్తులు ఉన్నారన్నారు.వారిని విచారించడం పోలీసులకు కష్టమవుతందనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారిని నియమించామన్నారు.రాష్ట్రంలో గంజాయి విక్రయాలు, వాణాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.ఇటీవల జరిగిన మంత్రుల సమావేశంలో యాంటీ నార్కోటిక్ టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.450 మంది పోలీసు సిబ్బంది ఈ బృందంలో పనిచేస్తారని తెలిపారు.ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణ చేస్తారన్నారు. గంజాయి మూలాలను వెలికి తీస్తామన్నారు. ఇప్పటికే ఐజీ రవికృష్ణను యాంటీ నార్కోటిక్ బృందానికి చీఫ్‌గా నియమించామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ, అనంతపురం జిల్లా
నెం.438786/2024/Saksham AWC/2024 షార్ట్ టెండరు ప్రకటన తేది: 17.10.2024
అనంతపురం జిల్లా పరిధిలో (10) ICDS ప్రాజెక్టుల్లో గల సాక్ష్యం అంగన్వాడీ కేంద్రముల అప్‌గ్రేడ్ నిమిత్తం DIY toy Kits for play based Pedagogy, Sishu Desks, Floor mat/ Dari Mats, imaginative play/art & craft corners కొనుగోలు చేయుటకు షార్ట్ టెండర్ కోరబడుచున్నవి. ఆసక్తి కలవారు ఈ కార్యాలయము నందు తేది: 18.10.2024 నుండి టెండర్ దరఖాస్తును పొందగలరు. టెండరు దరఖాస్తును తేది: 24.10.2024 మ.3.00 గం.ల లోపు సమర్పించగలరు.
సం/- సంయుక్త కలెక్టర్ & చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, అనంతపురం జిల్లా
DIPR.No.14287/CL/Advt/1/1/2022-23, తేది: 18.10.2024


జీవించడానికి అర్హులైన వారెవ్వరూ భయపడకూడదు. భయమే అపజయాలకు కారకం.

-పుల్లర్

# ప్రకృతితో పరాచకాలొద్దు!

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని మీద ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ నష్టం, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న మార్పులు, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణమవుతున్నాయని ఏనాటి నుంచో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునేవారే లేకుండాపోతున్నారు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల దగ్గర నుంచి మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, ఇంకొక పక్కనగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో దశాబ్దకాలంలో భారత్‌లో జనాభా మరో అదనంగా ముప్పైకోట్లకు పెరుగుతుందని, అందుకు తగ్గట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి ఎగబాకుతుంది. అందులో భాగంగానే అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు వీటన్నింటికి మించి నదీలోయల్లో ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. కొన్ని రకాల ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్నివందల సంవత్సరాలు పడుతుంది. అలాంటి వాటిని నిషేధించినా కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంత నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా వాహనాల సంఖ్య అంతకంతకు పెరిగి కాలుష్యాన్ని రెట్టింపు స్థాయిలో పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని ఊహించని రీతిలో పెంచుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీ లాంటి ప్రదేశంలో వాయుకాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకున్న సందర్భాలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా నవంబర్ నెల వస్తున్నదంటే ఢిల్లీతోపాటు అనేక నగరాల్లో ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కేవలం వాయుకాలుష్యం వల్లనే పాఠశాలలకు సెలవులు ప్రకటించే పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇక నీటికాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నదేమో. పెరుగుతున్న మురికివాడల నుండి వెలువడుతున్న కలుషిత నీరు అంచలంచెలుగా నదుల్లోకి చేరుకొని పెద్ద పెద్ద నదులను మురికి కూపాలుగా మారుస్తున్నాయి. ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రతపెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని శాస్త్రవేత్తల హెచ్చరికలను ఆలకించేవారే లేకుండాపోయారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం పెరిగిపోతున్నది. గత మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా కోస్తాతీరంలో కురుస్తున్న వర్షాలు అందుకు ఉదహరించవచ్చు. మొన్న ఒక్క రోజే నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని జలదంకి గ్రామంలో గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో కొన్ని గంటల్లోనే నలభైఎనిమిది సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదు అయింది. ఇక సముద్రం ఆటుపోట్లకు గురై దాదాపు ఇరవై మీటర్లకు పైగా ముందుకు చొచ్చుకువచ్చినట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని చోట్ల గ్రామాల్లోకి కూడా నీరు ప్రవేశించింది. రానురాను ఉపద్రవాలు పెరిగిపోతూ మానవ జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యేటా సగటున మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటివల్ల లక్షలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, న్యూజిలాండ్, జపాన్, నేపాల్ లాంటి దేశాల్లో తరచుగావస్తున్న భూకంపాలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. సిరియాలో భూకంపం కారణంగా తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాశారు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనల వార్తలు వింటూనే ఉన్నాం. ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ లాంటి దాదాపు డెబ్బైనగరాలకు భూకంపం పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఈ వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. తుఫాన్ బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. ఏదిఏమైనా ఉపద్రవాలనియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగాకృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఇలానే నిర్లక్ష్యం చేస్తే మరెన్నో విలయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.



వోల్టేర్

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వవద్దు.



రామకృష్ణ పరమహంస

# ధరల పాపం తలా పిడికెడు

**అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్ నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువుధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలినాలీ చేసుకునేవారు రెక్కాడితే కానీ డొక్కాడని వారు నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య.**

దామెర్ల సాయిబాబ

పదాలకన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు. మనసు కన్నా గొప్పది సంకల్పం. మనపాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగా ప్రజలకు ఇక్కట్లమీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తోంది. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజా జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణ శుద్ధిగా జరగడం లేదనిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలకు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం. అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నారు. కానీ ఇవేమీపట్టించుకునే పరిస్థితిలో దళారులులేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం వాటిని నియంత్రిస్తామని హామీలివ్వడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకుని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వం అన్నా అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులు వారివారి విధులను స్వేచ్ఛగా చేయనీయడంలేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు లొంగని సమర్థులైన అధికారులను బదలీ వేటుతో శంకరగిరి మాన్యాలకు పంపే సంస్కృతి ఏనాటినుంచో ఆరంభం అయింది. అందుకే గతంలో ఉన్న భయభక్తులు ఇప్పుడులేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పవచ్చు. అవినీతి ఆశలో కొందరు అధికారులు చేయరాని, చేయకూడని పనులకు ఎగబడుతున్నారు. మరికొందరు బిల్లు,బెల్లు అనే తీరులో వ్యవహరిస్తున్నారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకం అయిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబసభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయంకాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభం అయినది కూడా కాదు. కానీ ఈ సాంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతోంది. ఎన్నికలు కూడా కొంతవరకూ అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పరుచుకుంటున్నారు. చివరికి ఈ భారం అంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీనితో ఎన్ని కేకలు పెట్టినా మరెన్ని హెచ్చరికలు చేసినా తనను ఏమీ చేయలేరనే ధీమా అక్రమ వ్యాపారుల్లో అంతకంతకూ పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి, అదుపు తప్పడానికి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలంకూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం కందిపప్పు, మినపప్పు తదితర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పులేకాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు నూనెల వంటి ధరలు చుక్కలను తాకుతున్నాయి. పప్పుదినుసులు సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. ఈ ఏడాది అధిక వర్షాలు చీడపీడలతో మరింత పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను ముందుగా ఊహించి దీన్ని సొమ్ముచేసుకునేందుకు కొందరు వ్యాపారులు, దళారులు పావులు కదపడం సహజమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. గతంలో ఎన్నోసార్లు నిత్యావసర

## ఒక్క మాట

వస్తువుల కొరతలు ఏర్పడినప్పుడు ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెప్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ధరలు అదుపుచేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. అంతెందుకు ఆమధ్య ఉల్లిగడ్డల ధరలు పెరిగినప్పుడు ప్రజల్లో పాలకుల పట్ల అసంతృప్తి వ్యక్తం అవుతున్న దశలో అప్పటితెలంగాణ ప్రభుత్వం చొరవచూపి ఉల్లిగడ్డలు ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి మార్కెట్లకు తెచ్చి కొంతవరకైనా అందించి ధరలను నియంత్రించగలిగింది. ప్రస్తుతం ఉల్లిగడ్డల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. అయినా అలాంటి ప్రయత్నాలేమీ జరగడంలేదు. ఇక బియ్యం పరిస్థితి అగమ్యగోచరంగాఉంది. వాస్తవంగా గత నాలుగైదేళ్లుగా ధాన్యం దిగుబడి ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. నిల్వచేసుకోవడానికి కూడా గోదాములేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి స్థితిలో బియ్యం ధరలు తగ్గాలి. కానీ అవి అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం గతంలో ఎప్పుడూ లేనివిధంగా కిలో 60 నుంచి 70 రూపాయలవరకూ అమ్ముతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి ధరలు నియంత్రించే విషయంలో శ్రద్ధ తీసుకున్నట్లు కనిపిస్తున్నారు కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మన పెద్దలు ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోయి ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు, సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ప్రజల ఆకలి తీర్చేందుకు ఒక పద్ధతిప్రకారం కొంతవరకైనా సరుకులు అందించేందుకు ఒకవ్యవస్థను ఏర్పాటుచేసారు. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. మన దేశానికి సంబంధించి 1881 ప్రాంతంలో తీవ్రక్షామం ఏర్పడి సరుకులు లభించకపోవడంతో అనేకమంది ఆకలి చావుల బారినపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఆకలిచావుల నుంచి బీదాబిక్కి ప్రజలను కాపాడేందుకు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆహార కొరతలకు మూలకారణం కరవులు. ఆ కరవులు ఎందుకు వస్తున్నాయి? ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో ఎలా అందుబాటులో ఉంచాలి? తదితర అంశాలకు ఆ కమిటీ కొన్నిసూచనలుచేసింది. ఆకలి తీర్చుకునేందుకు ప్రజలు నేరుగా చౌక దుకాణాల ద్వారా కొంతవరకూ సరుకులు అందివ్వడం, ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వపరంగా కొన్ని పనులు చేపట్టడం, సరుకులు కొందరి చేతిలో నిల్వ ఉండకుండా చూడటం వంటి సూచనలు చేసింది. అప్పట్లో బ్రిటిష్ పాలకులు ఆ సూచనలు అంతగా పట్టించుకోలేదు. కానీ ఆ తర్వాత 1943లో ఏర్పడిన తీవ్రక్షామంతో దేశవ్యాప్తంగా ఎంతోమంది చనిపోగా ఒక్క బెంగాల్‌లో 30 లక్షలమందికిపైగా ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష్ పాలకులు బెంబేలెత్తారు. అప్పుడు గతంలో ఆ కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకుతీసారు. ఆనాటి నుంచి అంతోఇంతో అమలుచేస్తున్నారు. అందులో భాగంగానే 1965లో భారతఆహారసంస్థ (ఎఫ్‌సిఐ)ను ఏర్పాటుచేసారు. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలుచేసే ధాన్యంలో కొంతశాతం విధిగా ఎఫ్‌సిఐకిప్రభుత్వం ప్రకటించిన ధరకు లెవీగా ఇవ్వాల్సిందిగా నిబంధనలు విధించింది. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలు అదుపులో ఉంచేందుకు ఇంకొకపక్క పేద, బడుగు బలహీన వర్గాలకు సబ్సిడీకింద అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలక పాత్రవహిస్తోంది. అలాగే ధరలు అదుపుచేసేందుకు నల్లబజారుకు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందుకోసం నిత్యావసర వస్తువుల చట్టాన్ని తీసుకువచ్చి ఆ తర్వాత రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజార్ల విధానం ప్రవేశపెట్టారు. కానీఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్‌ను నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువు ధర ఎంతపెరిగినా చీకూ చింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలీ చేసుకునేవారు, రెక్కాడితే కానీ డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ●

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

బి.మధుపాళి

ఈ మధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు లైంగిక వేధింపులు చూస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై అందరి హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరిగేసినా ఏదో ఒక మూలన మహిళలపై అభం,శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకుకడుతూ ఉంటాయి. స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం. కేంద్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాలు వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండడం ముఖ్యంగా ఆడపిల్లలు గల తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీసు, న్యాయవ్యవస్థ మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు, దౌర్జన్యాలకు అడ్డుకట్టవేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షిస్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపోతుండటం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైన కేవలం ఒక్క కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు, పోలీసు శాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవ హక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేకాకుండా గ్రామ, గ్రామాల్లో, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళ అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైనా అడ్డుకట్ట వేయవచ్చు. ఏదిఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ చేకూరి, నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై, వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలి. యావత్తు మహిళాలోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్యసాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణి, వీరనారి ఝాన్సీలక్ష్మిబాయిలా ముందుకు దూసుకువెళ్లాలి. ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణఆకృత్యాలను పూర్తిస్థాయిలో నియంత్రించేలా రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. తమహక్కులను కాపాడుకోవాలి. వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. మహిళలు తమ ఉనికిని గొప్పగా చాటుకోవాలి. ●

# ప్రజావాక్కు



### పాలకులకు కనువిప్పు కలిగేదెప్పుడు?

ప్రజలు ఎంతోనమ్మకంతో తమకేదో ఒరగబెడతారనే ఆశతో ప్రజాప్రతినిధులను చట్టసభలకు ఎన్నుకుంటుంటారు. వాళ్లు మాత్రం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ వారి ఆశలపై నీళ్లు చల్లుతుంటారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కండినిండా నిద్ర, కడుపునిండా తినలేని పరిస్థితులను కల్పిస్తుంటారు. అధికారంలో ఉన్ననాళ్లు నానా కష్టాలు పెట్టి చివరికి వారి తిరస్కారానికి గురై అధికారాన్నికోల్పోతుంటారు. తమ స్వయంకృతాపరాధంతో పాలకులు ప్రజలు తమకిచ్చిన అవకాశాన్ని పోగొట్టుకుంటుంటారు. అధికారానికి దూరం చేసుకుంటుంటారు. తరతరాలుగా ఇలా జరుగుతూనే ఉంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నాన్‌స్టాప్ బస్సులు నడపాలి

**ఉదయం** పూట నాన్‌స్టాప్ బస్సులు నడుపుటకు ఆర్టీసీవారు చర్యలు తీసుకోవాలి. ఉదయం ఉద్యోగులు వివిధ కార్యాలయాలకు వెళ్లేవారు చాలా మంది ఉంటారు. నాన్ స్టాప్ బస్సులునడపటంవల్ల చాలామంది ఉద్యోగులకు సమయం ఆదా అవుతుంది. ఇక ఇతర సామాన్య ప్రజలు కూడా ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు వినియోగించుకోగలుగుతారు. కొంత చార్జీ ఎక్కువైనప్పటికీ ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు చాలా మంది వినియోగించుకోగలుగుతారు. దీనివల్ల ఆర్టీసీకి కూడా ఆదాయం పెరుగుతుంది. సాయంత్రం సమయంలో కూడా నాన్‌స్టాప్ బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### విస్తరిస్తున్న వ్యాధులు

**ఇటీవల** మండల కేంద్రాలకు దగ్గర ఉన్నగ్రామాల్లో డయేరియాసోకి మరణాలు సంభవించాయి. కేవలం దీనివల్లే అయితే పేషెంట్ బంధువుల అవగాహనలోపం లేక నిర్లక్ష్యం ఉండొచ్చు. సీజనల్ వ్యాధులకు గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ప్రథమ చికిత్స, ఫీల్డ్ స్టాఫ్ జోక్యం ప్రధానం. పరిస్థితిని బట్టి దగ్గరి వైద్య చికిత్సకు తరలించాలి. చాలావరకు శృతిమించిన తర్వాత వెళ్లి వ్యాధుల స్థాయి దాటి ప్రాణాలుపోతున్నాయి. గ్రామంలో పారిశుధ్యలోపం, కొన్ని మందులు సరిగా దొరక్క, కొనలేని ఆర్థిక దుస్థితి కూడా ఉండొచ్చు. వీటిని నివారించేందుకు గ్రామాల్లో హెల్త్ వాలంటీర్లకు శిక్షణ ఇస్తే చాలా ఉపయోగం.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### ప్రభుత్వం అప్రమత్తం అవ్వాలి!

రాష్ట్రానికి తుఫాను ముప్పు ప్రమాదం పొంచి ఉన్నదని వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా వర్షపు నీరుసవ్యంగా పారేలా డ్రెయిన్లలో పూడికలు తొలగించాలి. కుంటల కట్లను పటిష్టం చేయాలి. ఎక్కడైనా గతంలో పడిన గండ్లను పూడ్చుకుంటే యుద్ధ ప్రాతిపదికన గండ్లను పూడ్చాలి. చెక్ డ్యాంలలో పూడికలు తొలగించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా తక్షణం పనులు ప్రారంభించాలి. ఇందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయించాలి. వరద నీరు పంట పొలాలను ముంచెత్తకుండా సకల జాగ్రత్తలు తీసుకుంటే పంట నష్టం గణనీయంగా తగ్గించవచ్చు. చాలా ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమైనందున వ్యవసాయశాఖ రైతులకు తగు సూచనలు ఇవ్వాలి. ఇటీవలి బుడమేరు అనుభవాలతో ప్రభుత్వం తగుజాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలి

**భారత** త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తలో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంఅయింది. అయినా వెనక్కితగ్గని కేంద్రం ఎయిర్ ఫోర్స్, నేవీ, ఆర్మీవిభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ పథకంలో పాత విధానంలో ఉన్నదీర్ఘకాలిక పదవీకాలం, పెన్షన్‌వంటి ఇతర ప్రయోజనాలుండవు. సాయుధదళాలలో చేరాలని ఆకాంక్షిస్తున్న వ్యక్తులు కొత్తపథకం నిబంధనలతో నిరాశ చెందారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### చట్టాల్లో మార్పులు రావాలి

**ఏచట్టం** అయినా వ్యవస్థ ఉన్నతీకరణకు, వ్యవస్థను విశాలపరచడం కోసం ఉపయోగపడాలి. కానీ చట్టం మనిషి పట్ల కక్ష సాధింపు చర్యలకు లేదా ఆ మనిషి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను గుప్పిట పట్టుకోవడానికి ఉపయోగపడకూడదు. అటువంటి ఒక క్రూరమైనచట్టం ఉపా ఈచట్టం ఖరీదు ఒక మనిషి నిండు జీవితం అర్థాంతరం కావడమే. ఇక్కడ విషాదం అయితే ఈ చట్టంలో కేవలం అనుమానాల ఆధారంగా నెలల తరబడి జైళ్లలో పెట్టొచ్చు అనే నిబంధన న్యాయవ్యవస్థ తిరోగమనంలో ఉంది.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పవన్ కళ్యాణ్‌లో మార్పును ఎలా చూడాలి!



అన్నవరపు బ్రహ్మయ్య

పవన్ కళ్యాణ్ యుటర్న్ తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. జనసేన ప్రారంభించిన కొత్తలో చేగువేరాతనకు ఆదర్శమనే ధోరణిలో వ్యవహరించారు. జనసేనకుల టి షర్ట్‌లపైన, మోటారు వాహనాలపైన జనసేన పార్టీ ఎంబ్లమ్ కింద లేదా పైన చేగువేరా బొమ్మ ముద్రించడం అందరికీ తెలుసు. విలేకరుల సమావేశంలో కూడా తనకు చేగువేరా ఆదర్శమని ప్రకటించారు. కానీ బిజెపితో స్నేహం చేయడం ప్రారంభించిన నాటి నుండి ఆయన వ్యవహార ధోరణిలో పూర్తి మార్పు కనిపిస్తోంది. తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ఆ మార్పు తారాస్థాయికి చేరుకుంది. తిరుపతిలో జరిగిన సభలో తాను 21 సంవత్సరాల వయస్సు నుంచే సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నట్లు ప్రకటించారు. సనాతన ధర్మాన్ని ఆచరించే వ్యక్తికి కమ్యూనిస్టు దేశమైనా క్యూబాలో ఫెడర్ కాస్ట్రోతో కలసి సంపూర్ణ విప్లవానికి కృషి చేసిన చేగువేరా ఏ విధంగా ఆదర్శమో అర్థం కావడంలేదు. లడ్డు వ్యవహారం తర్వాత జనసేన ప్రవర్తన చూస్తుంటే లడ్డు తయారీలో చౌకరకం నెయ్యి కలపడం వల్ల ఆందోళన కంటే మించి లక్ష్యం ఏదో ఉన్నట్టు కనిపిస్తోంది. సహజంగా ప్రాయశ్చిత్తం అనేది తప్పు చేసిన వారు తమ తప్పును సరిదిద్దుకోవడానికి చేస్తుంటారు. ఏదైన ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే ఆనాటి పాలకులు లేదా నాటి టిటిడి అధికారులు చేసుకోవాలి. తిరుమల లడ్డులో కల్తీనెయ్యి వాడకానికి పవన్ కళ్యాణ్ ఏమాత్రం కారణం కాదు, ఆయనకు అసలు సంబంధమేలేదు. కానీ ఆయన ఎందుకుప్రాయశ్చిత్తం చేసుకొన్నారో అర్థంకావడం లేదు. ఒకవేళ కల్తీనెయ్యితో చేసిన లడ్డు ప్రసాదంగా స్వీకరించినందుకు ప్రాయశ్చిత్తం చేసుకొన్నారనుకొంటే ఆయన కంటే ముందు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, అయోధ్యలో రామాలయం ప్రారంభం సందర్భంగా తిరుపతి లడ్డుప్రసాదం స్వీకరించిన లక్ష మంది భక్తులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ప్రాయశ్చిత్తం అనంతర తిరుపతిలో జరిగిన సభలో సనాతన ధర్మం అంశం ఒక్కసారిగా ముందుకువచ్చింది. సభలో ఆయన ఉన్నట్టుండి తమిళంలో ప్రసంగించడం, తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌ని పరోక్షంగా విమర్శించడం చూస్తుంటే పవన్ కళ్యాణ్ పూర్తిగా బిజెపి కనుసన్నలలో ఉన్నట్టు కనిపిస్తోంది. తమిళనాట పవన్ కళ్యాణ్‌పై పోలీసు కేసు నమోదు కావడం వంటి అంశాలతో సనాతన ధర్మం పేరిట ఆయన వార్తలలో వ్యక్తిగామారారు. ప్రస్తుతం జరిగిన, జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే దక్షిణాదిన ప్రధానంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో పట్టుకోసం బిజెపి మరోసారి ప్రయత్నం ప్రారంభించినట్టు అనిపిస్తోంది. గతంలో జయలలిత మరణం తర్వాత తమిళనాట పాగా వేయాలని ప్రయత్నించిన బిజెపి అభాసుపాలైంది. ఏ విధంగానైన దక్షిణాదికి చెందిన తమిళనాడులో పట్టుసాధించాలనే లక్ష్యంతోఉంది. అయితే బిజెపికి మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసిన 21స్థానాలకుగాను 21స్థానాలలో విజయంసాధించారు. ప్రజలలో సినిమా నటునిగా మంచి గుర్తింపు ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, సామాజికవర్గాల తర్వాత ముఖ్యమంత్రి కావాలని ఎంతో



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కాలంగా ఎదురుచూస్తున్న కాపు సామాజికవర్గానికి చెందినవాడు కావడం వంటి అనేక అంశాల నేపథ్యంలో బిజెపి పవన్ కళ్యాణ్‌ను ఎంపిక చేసుకుందనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే సామాన్యప్రజలు పవన్‌కళ్యాణ్‌వైపు చూడటం ప్రారంభించారు. ఈ సనాతన ధర్మానికి జనసేనపార్టీకి సంబంధం ఏమిటో సామాన్యులకు అర్థంకావడం లేదు. సనాతనధర్మం అనే పదంలో చాలా అంశాలు ఇమిడిఉన్నాయి. పైకి కనిపిస్తున్న తేలికైన అంశంకాదు. సనాతన ధర్మంలో మానవాళికి అనుకూలమైన సానుకూల అంశాలతోపాటు ఇబ్బందికలిగించే అంశాలు ఎక్కువ. ప్రాయశ్చిత్వంలో భాగంగా విజయవాడలో అమ్మవారి మెట్టుకడుగుతున్నఫొటో పత్రికలలో పవన్ ఫొటో ప్రచురితమైన సందర్భంలో 'ఎంత ప్రాయశ్చితపడిన నీవు మెట్లవరకే పరిమితం' మెట్టుదాటి గర్భగుడిలో ప్రవేశించలేదు అని సోషల్‌మీడియా ఒక వ్యాఖ్య వచ్చింది. సనాతన ధర్మాన్ని అనుసరిస్తే ప్రధానంగా చాతుర్వర్ణ వ్యవస్థనుఆమోదించాలి. అంటే పవన్ కళ్యాణ్ బ్రాహ్మణులు శిరస్సునుంచి క్షత్రియులు భుజాల నుంచి, వైశ్యులు ఉదర భాగం నుంచి, శూద్రులు పాదాలనుంచి ఉద్భవించా రన్న సిద్ధాంతిని అంగీకరిస్తున్నారని అర్థం అవుతోంది. సనాతన ధర్మం శూద్రవర్గాలకే కాకుండా మహిళలందరికీ విద్యను నిరాకరించింది. ఇటువంటి అశాస్త్రీయ అంశాలను సనాతనంపేరిట జనసేనఆమోదిస్తుందా? వర్ణం వేరు, కులంవేరు అనేపదాలు చెప్పడానికే కానీ ఆచరణలోలేవు. సనాతనధర్మంలో విడాకులకు తావు లేదు. ముక్కోటి దేవతాలలో పెళ్లిళ్లు, పిల్లలుఉన్న కథనాలు ఉన్నాయి. కానీ విడాకులకు చెందిన కథనాలు లేవు. ఇంకా చెప్పాలంటే ప్రస్తుతం మతంకంటే కులం డామినేట్‌చేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ చక్కటి పేరు సంపాదించారు. తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలతోపాటుగా అనేక అంశాలపై కలెక్టర్ల సమావేశం నిర్వహించడం, పర్యావరణానికి సంబంధించి ముందుచూపు అనేక సూచనలు చేయడంద్వారా రాష్ట్ర పరిపాలనలో ఉపముఖ్యమంత్రిగా పట్టుసాధిస్తున్న తరుణంలో పవన్ కళ్యాణ్ ప్రజల దారి నుంచి సనాతన ధర్మం పేరిట దారిమళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కొండా వెంకటరంగారెడ్డి తొలి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. 1972 లో కాసుబ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు జె.వి నర్సింగరావు, 1982లో భవనం వెంకట్రామిరెడ్డి కేబినెట్‌లో సి.జగన్నాథరావు, 1992లో కోట్లవిజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడుకోనేరు రంగారావు, 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయినసందర్భంలో దామోదర రాజ నరసింహలు ఉపముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఇప్పటివరకు ఏ ఉపముఖ్యమంత్రికి లభించని గౌరవ మర్యాదలు నేడు పవన్‌కళ్యాణ్‌కు లభిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఇంచుమించు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సమానంగా మర్యాదలు పొందుతున్నారు. తన సోదరుడు చిరంజీవిప్రారంభించిన ప్రజారాజ్యంపార్టీకి, ఆ తర్వాత తాను ప్రారంభించిన జనసేన పార్టీకి వారి ప్రమేయం లేకుండా ఒక సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే ముద్రపడింది. అయితే కారణాలు ఏమైనా గత అసెంబ్లీఎన్నికల్లో ఆ కులముద్ర నుంచి కొంత మేరకు బయటపడినట్లుగా ఆయనలభించిన ఓట్లశాతంచెబుతోంది. ఈస్థితిలో ప్రజలలో మరింత చొచ్చుకుపోయి ప్రజలకు చేరువకావడానికి బదులుగా సనాతనపేరిట తనవిస్తృత పరిధిని తనకు తానే కుదించుకున్నట్టు కనిపిస్తోంది. ●

05ATP18_05ATP18.qxd 18-10-2024 PM 11:33 Page 1



## బెల్టు షాపులు ప్రోత్సహించవద్దు

### - నింబధనలు తుంగలోకి తొక్కితే...
### - సిఐ నరేంద్రారెడ్డి, ఎస్సై మల్లికార్జునరెడ్డి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 18, ప్రభాతవార్త : మద్యం షాపులు నిర్వహించేందుకు లైసెన్స్ పొందిన వారు బెల్టు షాపులను ప్రోత్సహిం చవద్దని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేంద్రారెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరెడ్డిలు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల తో మాట్లాడుతూ....రాష్ట్రంలో ఎక్కడా లేనిది ఇక్కడే బెల్టు షాపులకు మద్యం అమ్ముతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిలా మద్యం షాపుల నిర్వాహకులు వ్యవహరిస్తున్నారన్నారు. బెల్టు షాపులకు ప్రభుత్వం ఎలాంటి అనుమతులు మంజూరు చేయలదన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే మద్యం అమ్మకాలు సాగించాలన్నారు. అలా కాకుండా గ్రామగ్రామన మద్యం దుకాణాలు తెరచి మద్యం అమ్మడం చట్ట విరుద్ధం అన్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.


మద్యం వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

**240 బాటిళ్ల మద్యం స్వాధీనం :** మండల పరిధిలోని తుమ్మలకుంట్లపల్లి, గాజుకుంటపల్లిలో విక్రయించేందుకు అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్థావరాలపై ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. 5 కేసుల మద్యం అనగా 240 బాటిళ్ల స్వాధీనం చేసుకుని 6గురుని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు రిమాండుకు తరిలించినట్లు ఎస్సై వెల్లడించారు.

## అలరించిన రెడ్డి ఉమ నృత్య ప్రదర్శన

నంబులవ్రూలకుంట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని బైన్ స్కూల్‌లో 3వ తరగతి చదువుతున్న కె.రెడ్డి ఉమ (9) తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోని రవీంధ్రబారతిలో గురువారం నృత్య ప్రదర్శన ఇచ్చింది. దసరా సందర్భంగా దసరా నవరాత్రి సంగీత నృత్య మహోత్సవం-2024 పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంగీత నృత్య ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని పలు జిల్లాల నుంచి వచ్చిన బాలబాలికలు తమ నృత్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో కదిరి తాలూకా నంబులపూల కుంటకు చెందిన రెడ్డిఉమ అ ఖిలాండేశ్వరి, ఛాముండేశ్వరి, ఆలయా గౌరీ అనే పాటకు నృత్యం చేశారు. నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. అనం తరం బాలికలకు ప్రశంసాపత్రంతోపాటు షీల్డును బహుకరించారు. బాలిక కదిరి నృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో సైతం ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకుంటోంది. నాట్యాచార్యులు రాజశేఖర్ దగ్గర శిక్షణ పొందుతోంది. బాలిక తండ్రి కె.వెంకటరంగాచార్యులు వ్యవసాయ శాఖలో ఏఈఓగా పని చేస్తున్నారు. బాలిక సంప్రదాయ నృత్యం పట్ల ఆసక్తి కలిగి ఉండడంతో ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


నృత్య ప్రదర్శన దృశ్యం

## గాండ్ల పెంట మండలంలో గ్రామ సభలు

గాండ్లపెంట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే గ్రామ సభలను గాండ్లపెంట మండలంలో ఈనెల 18న కమతంపల్లి, 21న మద్దివారిగొంది, 23న చామచేనుబైల్, 24న మడుగువారిగొఇంది, 25న జీనులకుంట, 26 కురుమామిడి, 27న తుమ్మలబైల్‌లలో గ్రామ సభలుపై తెలిపిన తేదీలలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగునని తహశీల్దారు ఒకప్రకటన ద్వారా తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధి ఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం

నల్లచెరువు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని కందికుంట వెంకటప్రసాద్ కదిరి శాసనసభ్యులు మరియు సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లచెరువు గ్రామ పంచాయతీలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లచెరువు, పూలకుంట రోడ్డు నుండి సుబ్బయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణంకు భూమిపూజ చేశారు. ఈ పనులు ఉపాధి హామీ పథకం నిధులు మరియు ౦చనా మొత్తం ఒరువాయికి రూ.10లక్షలతో పనులు చేపట్టను న్నట్లు ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలలో ఏపీడి రమేష్‌బాబు, ఏఓ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ, మాజీ మండల కన్వీనర్ దాదం శివారెడ్డి, మాజీ ఎంపిపి మాబు సాహెబ్, అబ్దుల్ ఖాదర్, ఎద్దుల అంజనప్ప, జక్క లక్ష్మీనారాయణ, శ్రీరాములు, బిజెపి నాయకులు జరిపిటి శంకర్, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


సీసీరోడ్డులకు భూమిపూజ చేస్తున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

తనకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

తనకల్లు పోలీస్‌స్టేషన్ నందు రౌడీ షీటర్లను సీఐ నాగేంద్ర, ఎస్సై గోపిలు పిలిపించి శుక్రవారం వారికి కౌన్సిలింగ్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రామంలో నైనా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరిగితే శిక్షలు తప్పవని కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, తనకల్లు ఎస్సై గోపి రౌడీషీటర్లను హెచ్చరించారు. గ్రామాల్లో జాగ్రత్తగా మెలగాలని, అవాంచనీయ సంఘటనకు పాల్పిడితే ఉపేక్షించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ నాగేంద్ర, ఎస్సై గోపి

## సర్వేలో తప్పులు ఉంటే గ్రామ సభలో ఆర్జీలు ఇవ్వండి

తనకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

ఈ సర్వేలో తప్పులు జరిగి ఉంటే గ్రామసభల్లో ఆర్జీలు ఇవ్వాలని, మండలంలో రీ సర్వే జరిగిన గ్రామ ములయందు ఏవైనా తప్పులు జరిగి ఉంటే గ్రామసభల యందు ఆర్జీలు ఇచ్చుకొని సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా గ్రామ ప్రజలకు తహసీల్దార్ సువర్ణ సుందరమ్మ, రీ సర్వే తహసీల్దారు మల్లికార్జునలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఈ నెల 19వ తేదీన దిగువమాండ్లిపల్లి, 22వ తేదీన దండువారిపల్లి, 25వ తేదీన వెంకటరాయినిపిల్లి, 27వ తేదీన ముద్దినాయుణిపాల్యం, 29వ తేదీన ఉలవలవాండ్లపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామసభల్లో ప్రజలు హాజరు కావాల్సిదిగా వారు కోరారు.

## ఘంటసాల బాలసుబ్రహ్మణ్యం జ్ఞాకార్థం కోసం పాలట కచేరి

తనకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

తనకల్లు మండల ప్రొఫెసర్ కందుకూరి రెడ్డప్ప ఆధ్వర్యంలో కందుకూరి గానలహరి పాటలకచేరి ఈ నెల 20వ తేదీ ఆదివారం కంది గర్ల్స్ హై స్కూల్ నందు 6గంటలకు ప్రారంభం కానున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వారి సతీమణి వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గాయనీ గాయకులు తిరుపతి నుండి నెల్లూరు నుండి అనంతపురం పాటలు సింగర్స్ హాజరవుతున్నారని ప్రొఫెసర్ రెడ్డప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి తపలిస్ట్ రమణ, గంగాధర్ తదితరులు హాజరవుతున్నారు.


గాన కోకిల రెడ్డప్ప ప్రొఫెసర్

## పల్లెసీమల్లో ప్రగతి బాటలు

### - జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 18, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో మునుపెన్నడలేని విధంగా పల్లె సీమలు ప్రగతి బాటలు పడుతున్నాయని జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి అన్నారు. శుక్రవారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఓడీచెరువు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో ప్రధానంగా రోడ్ల, డ్రైనేజిల నిర్మాణానికి అధికంగా నిధులు కేటాయించిందన్నారు. అభివృద్ధి అంటే ఇది అని కేవలం బటన్ నొక్కితే అభివృద్ధి జరిగినట్లు కాదని పరోక్ష ంగా గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, ఎంపీటిసి శ్రీనివాసులు, టిఎన్‌టియుసి నిజాం, సింగిల్ విండ్ మాజీ డైరెక్టర్ ఆరీఫ్‌ఖాన్, ఏపిఓ సుధాకర్, ఎస్ అంజిన్‌రెడ్డి, బూదిలి సాంబశివారెడ్డి, పలక గంగన్న, శివారెడ్డి, ఎఫ్ఏలు మనోహర్, గంగాద్రి, సాదీ నాగరాజు, జౌళి బాబా, లక్ష్మీనారాయణరెడ్డి, షాను, షబ్బీర్, చాంద్ బాషా, సునీల్, శ్రీనివాసులు, పీట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న టిడిపి నాయకులు

## వాల్మీకి తత్వ సిద్ధాంతాలు ఎంతో ఆదర్శనీయం

### - శ్రీ మహర్షి వాల్మీకి జయంతి మాజీ మంత్రి బి.నాగేంద్ర


ప్రసంగిస్తున్న మాజీ మంత్రి బి.నాగేంద్ర


హాజరైన వాల్మీకి సమాజం ప్రజలు

బళ్లారి, అక్టోబర్18, ప్రభాతవార్త; మహర్షి వాల్మీకి రచించిన రామాయణంతో నేడు మనమంతా ఆదర్శ పురుషుడు శ్రీరాముడిని జపిస్తున్నాం. జగత్‌కు వాల్మీకి మహర్షి చూపిన తత్వ సిద్ధాంతాలు మానవాళికి ఆదర్శనీయమని మాజీ మంత్రి, బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నగరంలోని వాల్మీకి భవన్‌లో జరిగిన శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ఆయన శ్రీరాముడి ధర్మపాలన గురించి సమాజంలో మనుషుల మధ్య జీవనం ఎలా ఉండాలనేది రామాయణ గ్రంథం ద్వారా తెలిపారని, వాల్మీకి సమాజం ప్రజలు నేటికీ ఆర్థిక, సామాజికంగా వెనుకబడి ఉండడం ఆందోళనకరమని, అభివృద్ధి పథంలో వారిని నడిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. శ్రీ మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థ నిధుల అక్రమ కేసుకు సంబంధించి తనను అనవసరంగా ఇరికించారని, వాల్మీకి సమాజంలో పుట్టిన తాను అంతటి నీచమైన పని చేయలేదని, తన సమాజానికి చెందిన అభివృద్ధి సంస్థ నిధులు కొల్లగట్టేతంత బుద్ధి తనకు లేదన్నారు. అయితే తాను ఈ కేసులో నిరపరాధిగా బయట పడతానని చెప్పారు. నాకు జైలు లెక్కలేదు. అయితే చెడు రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు తనపై మోపారని, దీనిని తాను గుర్తించుకుంటానని, కోర్టులో తనకు న్యాయం లభించినప్పుడు వారికి సరైన సమాధానం చెబుతానన్నారు. తనపై ఈ ఆరోపణ చేసిన నాయకుల్ని జిల్లా నుంచి పంపుతానని చెప్పారు. ఒకదశలో తన ప్రసంగంలో కంటతడి పెట్టిన నాగేంద్ర, తనపై ఇంతటి ఆరోపణ రావడంతో విసుగుచెంది రాజకీయాల నుంచే దూరంగా ఉండాలని యోచించానని, అయితే తమ నాయకుల హిత బోధతో నిరపరాధిగా రుజువు చేసుకుంటానని, తనపై ఆరోపణలు చేస్తున్న బీజేపీ నాయకుల పేర్లను బెంగళూరు పరప్పన అగ్రహార జైలు గోడపై రాసి వచ్చానని, త్వరలో వారందరూ కూడా వారు చేసిన కేసులతో జైలుకు పోయేది మీరంతా చూస్తారన్నారు. ఈ కేసు నుంచి నిర్దోషిగా బయటపడితేనే తాను రాజకీయాల్లో కొనసాగుతానని చెప్పారు.

- జన్మంటూ ఉంటే వాల్మీకుల్లో పుడతాను..... ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో రాముడిని పూజించేలా జరగాలి. ఒక్కరోజు మాత్రం వాల్మీకిని స్మరిస్తే చాలదు. ప్రతిరోజూ మహర్షి వాల్మీకి స్మారణ జరగాలి. నాకు ఇంకో జన్మ ఉంటే వాల్మీకి సమాజంలోనే పుడతానని చెప్పారు. ఎమ్మెల్యే నాగేంద్ర తనకు సోదరుడులాంటివాడని, తన సొంత సోదరుల్ని లెక్కచేయకపోవచ్చు. అయితే తన మాటను ఎప్పుడూ కాదనలేని మహా మనిషి అని, వచ్చే వాల్మీకి జయంతికి తిరిగి మంత్రిగా నాగేంద్ర అన్నను చూస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మేయర్ ముల్లంగి నందీష్, లిడ్కర్ అధ్యక్షుడు ముంద్రగి నాగరాజ్ తదితరులు ప్రసంగించారు. వేదికపై వాల్మీకి సమాజం నాయకులు రాంప్రసాద్, కమల మర్రిస్వామి, బళ్లారి రూరల్ క్షేత్రం బగర్‌హుకుం సాగు సక్రమణ సమితి అధ్యక్షుడు హెచ్.తిమ్మారెడ్డి, అల్లీపుర వెంకటస్వామి, శివరాజ్‌హెగడే, బి.వెంకటేష్, పాలికె సభ్యులు కె.హనుమంతప్ప, వి.కుబేర, హుమయూన్‌ఖాన్, వెంకటేష్ హెగడే, పి.జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో లక్ష్మిదేవి రత్నగిరిచే మహర్షి వాల్మీకి గురించి విశేష ఉపన్యాసం చేశారు. అనంతరం జి.రుద్రప్ప రామాయణం మహత్యాన్ని సభికులకు వినిపించారు. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు జరిగాయి.

## సండూరులో నూతన గృహ ప్రవేశం చేసిన గాలి జనార్ధన్‌రెడ్డి

### - సండూరు ఉప ఎన్నిక రణ రంగంపై గాలి గురి


సండూరులో సతీసమేతంగా నూతన గృహ ప్రవేశం చేసిన గాలి జనార్ధన్‌రెడ్డి

బళ్లారి, అక్టోబర్18, ప్రభాతవార్త; జిల్లాలోని సండూ రు అసెంబ్లీ నియోజక వర్గం ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్ని కలు ఎదుర్కొనేందుకు స్వయం గా మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో సండూరు పట్టణ ంలో శుక్రవారంనాడు నూతన గృహ ప్రవేశం చేసి ఎన్నికల సమరానికి సై అంటూ ప్రత్యర్థి పార్టీకి పరోక్షంగా సవాల్ విసిరినట్లయ్యింది. సండూరు ఉప ఎన్నికను ఛాలెంజ్‌గా తీసుకున్న గాలి జనార్ధన్‌రెడ్డి, తన సోదరుడు గాలి సోమశేఖర్‌రెడ్డి, భార్య లక్ష్మి అరుణ, బీజేపీ ఆశావాహ అభ్యర్థి కె.ఎస్.దివాకర్ తదితరులతో కలిసి కొత్త ఇంట్లో పూజలు చేసి సంప్రదాయరీతిలో గృహ ప్రవేశం చేశారు. ఇదే సందర్భంలో బీజేపీ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. జరిగే ఉప ఎన్నికలో తన సర్వశక్తులు ఒడ్డి బీజేపీ అభ్యర్థిని గెలిపించుకు తీరాలన్న పట్టుదలతో గాలి జనార్ధన్‌రెడ్డి సండూరులో తిష్ట వేసినట్లు సమాచారం. తన రాజకీయ ప్రాబల్యాన్ని మరోసారి నిరూపించుకునేందుకు గాలి జనార్ధన్‌రెడ్డి సండూరు ఉప ఎన్నికను వేదికగా చేసుకున్నట్లు తెలుస్తోంది. సండూరులో గాలి జనార్ధన్‌రెడ్డి నూతన గృహ ప్రవేశం చేయడం పట్ల రాజకీయ సంచలనంగా మారింది. సండూరుకు వచ్చి రాగానే బళ్లారి ఎంపీ ఇ.తుకారామ్ సోదరి, ఆమె భర్త నాగరాజ్ ఇంటికి వెళ్లి బీజేపీ అభ్యర్థికి మద్దతునివ్వాలని కోరడం గమనార్హం. అనంతరం నియోజకవర్గంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని బీజేపీకి చెందిన నాయకుల సభలో పాల్గొని గాలి జనార్ధన్‌రెడ్డి మాట్లాడారు. పార్టీ హైకమాండ్ బీజేపీ అభ్యర్థిగా ఎవరికి టికెట్ ఇచ్చినా అభ్యర్థిని గెలిపించే దిశలో పనిచేయాలని పిలుపునిచ్చారు. సండూరులో కొత్త చరిత్ర సృష్టిద్దామని, రాష్ట్రంలో బీజేపీ పున: వైభవానికి సండూరు క్షేత్రం ఫలితం దిక్సూచీ అవుతుందని చెప్పారు. మరోసారి పూర్తిస్థాయి సభ జరిపి మనమందరం కలుద్దామని చెప్పారు.

# రోడ్డెక్కిన విద్యార్థుల తల్లిదండ్రులు

### - విద్యార్థులకు న్యాయం చేయాలంటూ నిరసనకు మద్దతు తెలిపిన టిడిపి శ్రేణులు - సివిఆర్‌టి కళాశాలలో జరిగిన అవినీతి అక్రమాలపై న్యాక్ బృందానికి జె.సి ఫిర్యాదు - న్యాక్ బృందం హామీతో ధర్నాను విరమించిన విద్యార్థుల తల్లిదండ్రులు

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

నిబంధనకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తమ సర్టిఫికెట్లు అందించడంలో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందంటూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు సివిఆర్‌టి కళాశాల ఎదుట బైటాయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూరల్ పరిధిలోని సర్ సివి రామన్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై అనేక ఆరోపణలు చేశారు. తమ సర్టిఫికెట్లు యాజమాన్యం ఇవ్వకుండా అధిక ఫీజులు కోసం విద్యార్థులను వేధిస్తున్నారన్నారు. సర్టిఫికెట్‌లు వారి వద్ద వుంచుకుని విద్యార్థులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వర్సిటీ నిబంధనల మేరకు ఫీజులను తీసుకోవాలని, విద్యార్థుల అర్హత సర్టిఫికెట్లు సకాలంలో వాపసు చేయాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి కళాశాల వద్దకు చేరుకుని విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఆయనతో పాటు ప్రముఖ టిడిపి నాయకులు ఎస్‌వి రవీంద్రారెడ్డి, మరికొందరు నాయకులు అక్కడికి చేరుకున్నారు. కళాశాలలో జరుగుతున్న అవినీతిని విద్యార్థుల ద్వారా తెలుసుకుని కళాశాలలో జరిగిన అక్రమాలపై న్యాక్ బృందానికి ఫిర్యాదు చేశారు. స్పందించిన న్యాక్ అధికారులు జె.సి ప్రభాకర్‌రెడ్డికి సమస్యను పరిష్కరిస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చారు. కాగా తమ ఆందోళనకు జె.సి మద్దతు లభించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆందోళన విరమించారు.


కళాశాల వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం


న్యాక్ అధికారులతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

## వైజాగ్ ప్రీమియర్ లీగ్‌కు తాడిపత్రి క్రీడాకారుడు ఎంపిక

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

తాడిపత్రికి చెందిన అష్రాఫ్ వైజాగ్ ప్రీమియర్ లీగ్‌కు ఎంపికయ్యారు. గతంలో ఆర్డీటి తరుపున అండర్-16, అండర్-19 విభాగాలోలన సీనియర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. అయితే వైజాగ్ ప్రీమియల్ లీగ్ వేలంలో హెచ్‌ఎస్‌ఎ మా సిరిక్ టీం అష్రాఫ్‌ను కొనుగోలు చేసింది. అష్రాఫ్ ఎంపిక పట్ల తాడిపత్రి ఆర్డీటి క్రికెట్ కోచ్ భార్గవ్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.


ప్రీమియర్ లీగ్‌కు ఎంపికైన అష్రాఫ్

## తాడిపత్రికి చేరిన బస్సుయాత్ర

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

తాగునీటి సాధన కోసం సిపిఎం జిల్లా కమిటీ చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం తాడిపత్రికి చేరుకుంది. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అన్నదాతల కష్టాలు పాలకులకు పట్టడంలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలరంగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజారాంరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కుళ్లాయప్ప, నాగరాజు, చౌడయ్య, చంటి, తదితరులు పాల్గొన్నారు.


బస్సుయాత్రలో పాల్గొన్న నాయకులు

## అర్జాస్ స్టీల్ జర్నీ పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని అర్జాస్ స్టీల్ ఫ్యాక్టరీలో శుక్రవారం అర్జాస్ స్టీల్ జర్నీ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్జాస్ స్టీల్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ కృష్ణమూర్తి, హెచ్‌ఆర్ నరేంద్ర మిస్రా, ఇండస్ట్రీస్ ఆఫీసర్ జయప్రకాష్ దేవరాజ్, తహశీల్దార్ రజాక్‌వలి, సిఐ శివగంగాధర్‌రెడ్డి, అర్జాస్ స్టీల్ ఫ్యాక్టరీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.


అర్జాస్ స్టీల్ జర్నీ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

## మండలంలో గ్రామసభలు

అమడగూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

అమడగూరు మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్‌పిఎంలు వుండే రైతులకు సబ్‌డివిజన్ చేయబడునని ఈ విషయంపై గ్రామాల వారిగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ వై.రామనాథరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా 18న దాదాంవారిపల్లు, 21న కరిమిరెడ్డిపల్లి, 23న ఎస్.కురువపల్లి, 24న రామనాథపురం, 26న గడిదంవారిపల్లి, 28న చీకిరేవులపల్లి, 30న ఈదిగివారిపల్లి, నవంబర్ 1న పూలకుంటపల్లి, 2న కసముద్రం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు.

## ఎస్.గూడూరు గ్రామంలో పల్లె పండుగ

పుట్లూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని ఎస్.గూడూరు గ్రామంలో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 24 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి గ్రామ సర్పంచు, అధికారులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ చెన్నకేశవులు, ఆర్‌డబ్ల్యు ఎస్ ఏఇ, ఈసి విజయనాగేంద్రరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.


పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

## మునగాకు వాడండి - ఆరోగ్య ప్రయోజనాలు పొందండి - ఐసిడిఎస్‌పి పిడి

యాడికి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ షాజిదాబేగం ఆధ్వర్యంలో మహిళలకు మునగాకు విశిష్టత గురించి వివరించారు. మున గాకు పొడి వాడండి ఆరోగ్య ప్రయోజనాలు పొందండి ఇంటింటా మునగ చెట్టును నాటు దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ తెలిపారు. అనంతరం మునగాకు విశిష్టత గురించి వివరించారు. మునగాకు రోగనిరోధకశక్తిని పెంచుతుందని, మెరుగైన జీర్ణక్రియ, విటమిన్ ఏ,సి, కాల్షియం, ఐరన్, పొటాషియం, తదితర పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ప్రొటీన్స్ మినరల్స్ అమినో ఆసిడ్స్ లభిస్తాయని చక్కెర వ్యాధిని, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుందని చర్మం, జుట్టుకు మేలు చేస్తుందని 100 జబ్బులను నివారిస్తుందని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ విజయకుమారి, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు - సిఐ

యల్లనూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని పుట్లూరు సిఐ సత్యబాబు పేర్కొన్నారు. శుక్రవారం యల్లనూరు పోలీసుస్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు వుంటే ముందే వెళ్లి పరిష్కరించాలని, రౌడీషీటర్లపై నిఘా ఉంచాలన్నారు. రౌడీయి జం, ఫ్యాక్షన్ కార్యకలాపాలకు పాల్పడినా కొనసాగించినా తమదైనశైలిలో కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా వుండేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల గురించి ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు.


సిఐ సత్యబాబు

## సుబ్బరాయసాగర్‌ను పరిశీలించిన నాయకులు

పుట్లూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని సుబ్బరాయ సాగర్‌ను సిపిఎం పార్టీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. సిపిఎం చేపడుతున్న బస్సుజాత పుట్లూరు మండలానికి చేరుకుంది. ఈ బస్సు జాత కడవకల్లు, సూరేపల్లి, ఏ.కొండాపురం మీదుగా నార్పల మండలానికి వెళ్లింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు రాంభూపాల్, రాష్ట్ర నాయకులు ఓబులు, జిల్లా కార్యదర్శి సూరి, రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటచౌదరి, రాజారాంరెడ్డి, ప్రజానాట్యమండలి శ్రీనివాసులు, పుల్లన్న, నాగరాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్, ఓబుల్ మాట్లాడుతూ సుబ్బరాయసాగర్‌కు నీరు నిల్వ చేసి పుట్లూరు మండలంలోని బొప్పేపల్లి చెరువు ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలన్నారు. అందుకోసం హెచ్‌ఎల్‌సి ఆధునీకరణ పనులు చేపట్టి ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మించి అక్కడి నుండి కాలువ వెడల్పు చేసి జిల్లాకు రావాల్సిన కోటాను తీసుకుని పిల్లకాలువలను ఏర్పాటు చేసి ఆయకట్టుకు చెరువుకు, కుంటలకు సాగునీరు ఇవ్వాలని కాలువ గట్ల భద్రతకు తుంగభద్ర ప్రాజెక్ట నిర్వహణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని వారు కోరారు. ఇప్పటి వరకు 45 టిఎంసిల నీరు వృధాగా పోతోందని కానీ ఇక్కడ వున్న రిజర్వాయర్‌కు మాత్రం నీళ్లు తీసుకరాలేదన్నారు. ఈ రిజర్వాయర్‌కు నీరు వస్తే ఇక్కడి నుండి కుడికాలువ ద్వారా చెరువులకు నీరు తీసుకుని సాగు భూములకు నీరు ఇచ్చే అవకాశం వుందని కానీ పాలకులు ఆ దిశగా ఆలోచించడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఆలోచించి ఈ ప్రాంతంలోని చెరువులకు నీరు నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పెద్దయ్య, భాస్కర్, నాగభూషణం, కుళ్లాయప్ప, గురుస్వామి, ఆదినారాయణ, మారుతి, లక్ష్మీరంగయ్య, చిన్నకుళ్లాయప్ప, రైతు కూలీలు, తదితరులు పాల్గొన్నారు.


సుబ్బరాయసాగర్‌ను పరిశీలిస్తున్న నాయకులు

## 25న మండల సర్వసభ్య సమావేశం

యల్లనూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈ నెల 25న శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ వాసుదేవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఆయన తెలియచేశారు.

## మూడు గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదు

పుట్లూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని చెర్లోపల్లి, మడ్డిపల్లి, నారాయణరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవా రం బిజెపి శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. మనం ధర్మాన్ని, భారతదేశాన్ని కాపాడుకోవాలంటే భారతీయ జనతా పార్టీ సభ్యత్వం ఖచ్చితంగా తీసుకోవాలని భారతీయజనతాపార్టీకి భారతీ యులందరూ కులమత బేదం లేకుండా మద్దలు తెలపాలన్నారు. దేశం అభివృద్ధి చెంది ప్రపంచ దేశాల్లో మొదటి స్థానానికి చేరుకోవాలన్న ప్రధాని నరేంద్రమోడితోనే సాధ్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్పల మండల అధ్యక్షులు కమ్మరి కాశీవిశ్వనాథ్, ఎస్‌సి మోర్చా మండలా ధ్యక్షులు రామ్మోహన్, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొంత రామాంజనేయరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొన్న బిజెపి నాయకులు

## మడుగుపల్లిలో గ్రామసభ

పుట్లూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే చేసిన గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఉన్నతాధికారులు గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి వాటిని పరిష్కారం చూపడానికి ఈ నెల 18 నుండి 21వతేదీ వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దా ర్ శేషారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని మడుగుపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. శనివారం చింతకుంట, కందికాపుల, 21న అరకటవేముల, వేములపల్లి, సూరేపల్లి గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తామని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కావునా భూ సమస్యలు వున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తెలియచేశారు.


గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

## బీజేపీపై అనవసరంగా మాట్లాడితే ఊరుకునేది లేదు

### - చేసిన తప్పు వెనకేసుకుని మాట్లాడితే హీరోయిజం కాదు
### - నాగేంద్రకు గాలి జనార్ధన్‌రెడ్డి హితవు

బళ్లారి, అక్టోబర్18, ప్రభాతవార్త; కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్రభుత్వాలను కూలగొట్టేందుకు తనను బీజేపీ చేసిన కుట్ర మేరకు ఈ.డి. అరెస్టు చేసిందని ఎమ్మెల్యే బి.నాగేంద్ర చెప్పారని, బీజేపీపై అనవసరంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, అది హీరోయిజం అనిపించుకోదని ఎమ్మెల్యే నాగేంద్రకు మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి హితవు పలికారు. నగరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో పత్రికాగోష్టిలో ఆయన మాట్లాడారు. గతంలో తనతో పాటు యూపీఏ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలుగా ఉన్న అనిల్‌లాడ్, ఆనంద్‌సింగ్, సురేష్‌బాబు, నాగేంద్ర, సతీష్‌శైల్‌లు కూడా సీబీఐచే బంధితులై జైలులో ఉండడం మరిచిపోకూడదని చెప్పారు. తిరిగి మంత్రి కావాలనే ఉద్దేశ్యంతో బీజేపీ పట్ల అసత్య ఆరోపణలు నాగేంద్ర చేస్తుండడం మానుకోవాలని చెప్పారు. ఈ.డి. అధికారులు కోర్టుకు సమర్పించిన చార్జ్‌షీట్‌లో వాల్మీకి అభివృద్ధి సంస్థ నిధుల గోల్‌మాల్ ఘటనలో విమానప్రయాణాల టికెట్ ఖరీదుతో పాటు ఇంటికి ఖర్చులకు కూడా నిధు లను వినియోగించడం చార్జ్‌షీట్‌లో పేర్కొన్నారని, లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లకు రూ.14.80 కోట్లు పంచి పెట్టేందుకు ముగ్గురు ఎమ్మెల్యేలు భరత్‌రెడ్డి, గణేష్, కూడ్లిగి ఎమ్మెల్యే డా.శ్రీనివాస్‌లకు పంచి పెట్టారని ఆరోపించారు.

06ATP27_06ATP27.qxd 18-10-2024 PM 10:16 Page 1



## ఆధార్ వారోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**- ఎంపిడిఓ సాయి మనోహర్ ప్రజలకు సూచన**

ధర్మవరం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఎంపిడిఓ సాయి మనోహర్

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేది నుంచి 25వ తేది వరకు మొబైల్ ఆధార్ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ వారోత్సవా లను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. తాము తెలిపిన తేదీలలో మొబైల్ క్యాంపు లను నిర్వహిస్తూ తగు సూచనలను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సచివాలయం లో ప్రజలు స్కూల్ పిల్లలు వచ్చేలా చూడాలని తెలిపారు. అదే విధంగా 0-5 సంవత్సరాలు వయస్సు కలిగిన వారందరినీ కూడా ఎన్‌రోల్‌మెంట్ చేయాలని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్లకు టీఏతోపాటు డిఏ కూడా మంజూరు చేయబడునని తెలిపారు. 2011 సంవత్సరం నుంచి 2016 మధ్యలో ఆధార్ తీసుకోబడిన, కొత్తగా ఎన్‌రోల్‌మెంట్ అయిన వారి డాక్యుమెంట్స్ అప్‌డేట్ చేయించుకోవాలని తెలిపారు. డాక్యుమెంట్స్ వెరిఫికేషన్‌ను సంబంధిత సచివాలయంలోని మహిళ పోలీస్ కార్యదర్శి విధిగా పరిశీలించి సంతకం చేయాలని తెలిపారు. మొబైల్ డిజిటల్ అసిస్టెంట్ల స్థానంలో సదరు సచివాలయంలో మరొకరికి డిజిటల్ అసిస్టెంట్ ఇన్‌చార్జ్ కూడా ఇవ్వాలని తెలిపారు. ఈ ఆధార్ వారోత్సవాల్లో ప్రతి సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి టీం లీడర్‌గా మహిళా పోలీస్ పరిశ్రలన అధికారిగా డిజిటల్ అసిస్టెంట్ కన్వీనర్‌గా ఉండాలని తెలిపారు. కావున ప్రతి సచివాలయంలో కూడా ఈ మొబైల్ ఆధార్ వారోత్సవాలను తప్పనిసరిగా విజయవంతం చేసేలా సమన్వయంతో తమ విధులను నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలోనూ ఈ షెడ్యూల్ తేదీలను సదరు గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం కూడా చేయాలని తెలిపారు. మండల పరిధిలోని 14 గ్రామ పంచాయితీలలో ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, తేదీలవారీగా సేవలు ప్రజలకు అందించబడునని తెలిపారు. అదే విధంగా మండల విద్యాశాఖ అధికారి ద్వారా 0-5 సంవత్సరంలోపు వయసు ఉన్న విద్యార్థులకు అందరూ ఆధార్ అప్‌డేట్ తప్పక చేసుకునే విధంగా పాఠశాల ఉపాధ్యాయులకు సమాచారాన్ని అందించాలని కూడా వారు తెలిపారు. తదుపరి వెలుగు ఏపీఎం మహిళా సంఘాల సభ్యులు సూపర్‌వైజర్లు ఐసిడిఎస్‌ల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ వారు తమ ఉపాధి హామీ కూలీలకు తప్పక ఆధార్ అప్‌డేట్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని వారు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని గ్రామ పంచాయితీ పరిధజలోని గ్రామ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎడతెరిపి లేని వర్షానికి తడిసి ముద్దైన రికార్డులు

**- పైపెచ్చు ఊడటంతో కారుతున్న తహశీల్దారు కార్యాలయం**

అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



తడిసిన రికార్డుల దృశ్యం



పై పెచ్చులు ఊడిన దృశ్యం

మండలంలోనే రద్దీగా ఉండే తహ శీల్దారు కార్యాలయానికి గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న జడి వానకు రికార్డులన్నీ తడిసి ముద్దయ్యాయి. కంప్యూటర్ గదిలో నీళ్లు నిల్చోవడంతో ఆ గదిని ఖాళీ చేశారు. అదే విధంగా రికార్డులు గది సైతం జలమయమైంది. తహశీల్దారు, ఆర్ఐ సిబ్బందిని విధులు నిర్వహించే గదులు సైతం కారుతుండటంతో తహశీల్దారుతోపాటు సిబ్బంది విధులు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పై పెచ్చులు ఊడటంతో గోడలు సైతం పాత పడటంతో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. తడిసిన రికార్డులను ఆరవేయడంతోపాటు కంప్యూటర్‌ను ఇతర గదుల్లోకి మార్చారు. పని చేసుకోవడానికి మొత్తం కారడంతో ఇబ్బందులు పడుతున్నారు. కావున సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని కారుతున్న తహశీల్దారు కార్యాలయాన్ని మరమ్మత్తు చేయించాలని ప్రజలతోపాటు రెవెన్యూ సిబ్బంది కోరుతున్నారు.

## జూదరులపై సిఐ, సిబ్బంది దాడి.. 9 మంది అరెస్టు

అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని దాసేగౌడనపల్లి పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్నట్లు సిఐ రాజ్‌కుమార్‌కు సమాచారం అందడంతో సిఐతోపాటు ఏఎస్ఐ బషీర్, సిబ్బంది దాడులు చేసి 9 మంది పేకాట దారులను అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. జూదరుల నుంచి 24,550 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..పేకాట జూదం, ఆన్‌లైన్‌మట్కా, అక్రమఇసుక రవాణా, కర్ణాటక మద్యం అమ్మకం దారులపై గట్టి నిఘా ఉంచుతామని తెలిపారు.

## ఘనంగా పల్లెపండుగ కార్యక్రమం

గుడిబండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పల్లె పండుగ నిర్వహిస్తున్న దృశ్యం

గుడిడబండ మండల పరిధిలోని ముత్తకూరు, తాళ్లకెర, గుణేమోరుబాగలు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి కోసం సిసి రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగాధర్, ఈఓఆర్డి నాగరాజునాయక్, పంచాయితీ క్యాదర్శిలు ప్రకాష్, అమరీష్, సర్పంచులు జగదాంబ కృష్ణప్ప, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, మైనార్టీ నాయకులు షబ్బీర్, ఈసి లక్ష్మానాయక్, ఏపిఓ భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్లు దాస్, తిరుమలగౌడ్, కాచికుంట వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు మంజునాథ్, రమేష్, చిత్రలింగ, జనార్ధన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి సౌకర్యాలు మెరుగుపర్చండి

**-పట్టణంలో సంక్షేమ హాస్టళ్ల తనిఖీలో జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గాకళ్యాణి**

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త



విద్యార్థులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గాకళ్యాణి

విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ మెరకు నాణ్యమైన భోజనం అందించి వసతిగృహాల్లో సౌకర్యాలను మెరుగుపర్చాలని ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గాకళ్యాణి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జడ్జి పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలవద్దగల సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాలు, ఆర్టీసీ డిపో ముందుగల రెండు వసతిగృహాలు, బీసీ వసతిగృహం, జూనియర్, డిగ్రీ కళాశాలల బాలికల వసతిగృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. వసతిగృహాల్లోని వంట గదులు, టాయిలెట్లు, డారె మ్టరీ, ఇతరత్రా గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. నిత్యం భోజనం సక్రమంగా పెడుతున్నారా, కప్పుకోవడానికి దుప్పట్లు ఉన్నాయా, వార్డెన్లు ఎలా చూసుకుంటున్నారన్న తదితర అంశాలపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. మెనూ అనుగుణంగా విద్యార్థులకు భోజనం అందించాలని, ప్రమాదాలు జరుగకముందే పైకప్పు శిధిలమైన భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని వార్డెన్లను ఆదేశించారు. వర్షాలు పడుతున్న దృష్ట్య విద్యార్థులు రోగాల బారిన పడకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించి జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల నమ్మకానికి అనుగుణంగా విద్యార్థులను కన్న బిడ్డల్లా వారి బాగోగులు చూసుకొవాలని జడ్జి డి.దుర్గాకళ్యాణి సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థి నర్రా చైతన్య మృతి

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త



నర్రా చైతన్య (ఫైల్ ఫోటో)

కర్నాటక రాష్ట్రం బెంగళూరులోని సజ్జాపురవద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నర్రా సుజాత, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్, టీడీపీ సీనియర్ నేత నర్రా కేశన్న దంపతుల ఒక్కగానొక్క కొడుకు, వైద్య విద్యార్థి నర్రా చైతన్య (25) మృతి చెందాడు. ఉదయం 6 గంటల సమయంలో కాఫీ తాగి రావడం కోసం వైద్య విద్య ఫైనల్ ఇయర్ చదువుతున్న నర్రా చైతన్య విడపనకల్లు మండలం ఆర్.కొట్టాల గ్రామానికి చెందిన తన స్నేహితుడు, వైద్య విద్యార్థి పూర్ణానందతో కలిసి ఉరవకొండకు చెందిన మరో స్నేహితుడుకు చెందిన ద్విచక్ర వాహనంలో బయటకు వెళ్లినట్లు సమాచారం. ఈ క్రమంలో వారి ద్విచక్రవాహనం ప్రమాదానికి గురికాగా నర్రా చైతన్య తీవ్రంగా గాయపడగా, పూర్ణానందకు కూడా గాయాలైనట్లు తెలిసింది. స్థానికులు ప్రమాద విషయాన్ని గాయపడిన వారి మొబైల్ ఫోన్‌లో డయల్ అయిన నంబర్ల ఆధారంగా స్నేహితులకు తెలియజేయగా వారు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువురిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. అయితే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నర్రా చైతన్య కోమాలోకి వెళ్లి చికిత్స పొందుతూనే తుదిశ్వాస విడిచినట్లు తెలిసింది. నర్రా చైతన్య వైద్య విద్యను పూర్తీ చేసుకొని వైద్యుడిగా వస్తాడనుకొని ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు నర్రా సుజాత, నర్రా కేశన్న దంపతులు ప్రమాద విషయం తెలియగానే కుప్పకూలిపోయారు. హుటాహుటిన సన్నిహితులతో కలిసి బెంగళూరుకు తరలివెళ్లారు. శుక్రవారం రాత్రి మృతదేహం ఉరవకొండకు చేరగా శనివారం ఉదయం వారి స్వగ్రామం మోపిడిలో అంత్యక్రియలు కొనసాగనున్నట్లు తెలిసింది.

**నర్రా చైతన్య మరణం తీవ్రంగా కలిచివేసింది:** రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థి నర్రా చైతన్య మరణం తమను తీవ్రంగా కలిచివేసిందని జెడ్పీటీసీ సభ్యురాలు ఏ.సి.పార్వతమ్మ, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు కల్గిన నర్రా చైతన్య అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. భగవంతుడు నర్రా చైతన్య ఆత్మకు శాంతి చేకూర్చి తల్లిదండ్రులు నర్రా సుజాత, నర్రా కేశన్నకు మనోనిబ్బరాన్ని ప్రసాధించాలని ప్రార్థిస్తున్నామన్నారు.

## పల్లె పండుగ ద్వారా కేటాయించిన పనులు ఉపాధి కూలీలతో చేయించాలి

**-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి**

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త




సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు, యంత్రాలతో కాకుండా ఉపాధి కూలీలతోనే చేయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.బి.చిన్నరాయుడు, రాష్ట్ర సమితి సభ్యులు నారాయణమ్మ, సీపీఐ సీనియర్ నాయకులు గెన్నే మల్లేసితో కలిసి మాట్లాడారు. కేంద్రం నుండి వచ్చిన ఉపాధి హామీ నిధులు ఎక్కువ మొత్తం మెటీరియల్ కాంపోనెంట్‌కి కేటాయించకుండా ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించేలా లేబర్ కాంపోనెంట్‌కి నష్టం జరుగకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. సిమెంటు, బీసీ రోడ్లు, ప్రహరీలు, గోకులం షెడ్లకు కేంద్రం మంజూరు చేసిన ఉపాధి నిధులతో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆ పనులు కూలీలతోనే జరిపించాలన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉపాధి నిధులను 2014 నుంచి 2019 వరకు చేసిన నీరు-చెట్టు పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు కనబడుతోందన్నారు. దీనివల్ల ఈ ఏడాది ఉపాధి కూలీలకు కల్పించే పనులకు నిధుల కొరత ఏర్పడి సరిపడా పనులు కల్పించడానికి ఆటంకం కలుగుతుందని అన్నారు. మెటీరియల్ కాంపొనెంట్ ద్వారా నిర్వహించే పనుల్లో కూడా ఉపాధి కూలీల ద్వారానే పనులు చేయించడంవల్ల ఉపాధి కూలీలకు జీవనభృతి కూడా దొరుకుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధిహామీలో, ఉపాధి కూలీల ద్వారా ఎంత ఎక్కువ పనులు కల్పిస్తే మెటీరియల్ కాంపొనెంట్‌కు కూడా ఎక్కువ నిధులు కేంద్ర నుండి పెరుగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా ఉపాధిహామీకు పెంచాలని, 200 రోజులు పని దినాలు, రోజు కూలీ 700 రూపాయలులోపాటు ఉపాధి హామీలో బకాయిలు లేకుండా చూడాలన్నారు. ఉపాధి కూలీలకు అన్యాయం జరిగిఏ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం మేట్ల సంఘం నాయకులు గోవిందప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల్‌రాయుడు, మహిళా నాయకులు సంజమ్మ, వన్నూరమ్మ, నాయకులు లింగన్న, నాగప్ప, ప్రకాష్, నాయకులు పురిడి తిప్పయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

కనగానపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపిడిఓ, టిడిపి మండల కన్వీనర్

తగరకుంట చెర్ల పంచాయితీ పరిధిలోని గుంతపల్లి గ్రామంలో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి మంజూరైన సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపిడిఓ అనిల్‌కుమార్, టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిసిరోడ్ల నిర్మాణం పనులు వేగవంతంతోపాటు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ సర్పంచు నాగభూషణం, ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడిబండలో మహిళ ఆత్మహత్య

గుడిబండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మృతురాలు సువర్ణమ్మ

మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీ కేంద్రానికి చెందిన సువర్ణమ్మ (67) ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రొళ్ల మండలానికి చెందిన మల్లసముద్రం గ్రామానికి చెందిన నారాయణాచారి భార్య సువర్ణమ్మ గత ఆరు సంవత్సరాలుగా రాజీవ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున కడుపునొప్పి తాళలేక ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## నరసంపల్లిలో గ్రామ సభ




గ్రామ సభలో పాల్గొన్న తహశీల్దారు, రైతులు

కనగానపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో శుక్రవారం రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభ భూ సర్వేలో భూ సమస్యలు వచ్చిన రైతుల నుంచి రెవెన్యూ అధికారులు అర్జీలను స్వీకరించారు. అనంతరం అర్హులైన రైతులకు కచ్చితంగా భూమి వారికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని రైతుకలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రమాదేవి, డిప్యూటీ తహశీల్దారు జి.వి.ప్రసాద్, మండల సర్వేయర్ కరుణాకర్, గ్రామ సర్వేయర్ అడ్డ నాగార్జున, విఆర్ఓ పెద్దన్న పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో వాహనాల తనిఖీలు

కొత్తచెరువు అక్టోబర్ 18 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు.

జిల్లా ఎస్పి వి.రత్న ఆదేశాల మేరకు శుక్రవారం పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహిచారు. అంతే కాకుండా పెట్రోలింగ్ నిర్వహించి ప్రధాన రహదారు బస్టాంట్, రైల్వేస్టేషన్లో, పోలీసులు అపరిచిత వ్యక్తుల పై ప్రత్యేక దృష్టి సాదించారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించారు. గంజాయి మత్తు పదార్థాలు వాడడం వల్ల కలిగే అనార్ధాలను వివరించారు. వాహనాల తనఖీలు, అక్రమ మద్యం, ఇసుక, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టారు. సైబర్ నేరాలు పై అవగాహన కల్పించారు. పాత నేరస్తుల కదలికపై ప్రత్యేక దృష్టి సాధించడంతోపాటు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సమస్యలు ఏవైనా ఉంటే దృష్టికి తీసురావాలని గ్రామాల ప్రజలకు తెలియజేశారు.

## ఒంటరి మహిలకు కుట్టుమిషన్ వితరణ

పుట్టపర్తి టౌన్ అక్టోబర్ 18 ప్రభాతవార్త




కుట్టుమిషన్‌కు పంపిణీ చేస్తున్న సిఐ సునీత

పుట్టపర్తి పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద ఒంటరి మహిళకు ఖిద్మత్ ఏ ఖల్క్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి షామీర్ ఆధ్వర్యంలో సిఐ సునీత చేతులు మాదుగా కుట్టు మిషన్ వితరణ చేశారు. ఈ సందర్భంగా షామీర్ మాట్లాడుతూ కొత్తచెరువు మండలం లోచర్ల గ్రామానికి చెందిన పావని అనే మహిళకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారని ఇటీవల ఆమే భర్త మరణించాడని తెలిపారు. పిల్లలను పోషించుకోవడానికి దిక్కుతోచని పరిస్దితులలో తమను సంప్రదించగా తమ వంతు సహాయంగా కుట్టు మిషన్ అందిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, షాకీర్, శేషు, అలీ, మాల మనోహర్ జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో విద్యార్థులకు ఫ్రైడే డ్రైడేపై అవగాహన

గోరంట్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి

మలేరియా అధికారి డాక్టర్ కెసికె నాయక్ వైద్య సిబ్బందితో గోరంట్ల జిల్లాపరిషత్ బాలికల పాఠశాలను సందర్శించి ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం వున్నందున పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి శుక్రవారం అందరూ ఫ్రైడే డ్రైడే పాటించాలని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ వుండకుండా వుంచుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. జ్వరాలువచ్చిన వారు వెంటనే మలేరియా, డెంగీ పరీక్షలు చేయించుకోవాలని, డాక్టర్లసలహా మేరకు మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మినాయక్, ప్రధానోపాధ్యాయులు మాధవిలత, హిందూపురం మలేరియా సిబ్బంది శివన్న, గంగాధర్, గోపి, గోరంట్ల మెడికల్ ఆఫీసర్ వాసు, ఎంపిహెచ్‌సిఒ రమణ, సువర్ణదేవి, భాస్కర్, త్రిపుర, మల్లేశ్వరి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కసాపురం ఎస్‌ఐగా వెంకటస్వామి



ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటస్వామి

గుంతకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కసాపురం పోలీసుస్టేషన్ నూతన ఎస్ఐగా టిపి వెంకటస్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కళ్యాణదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని కుందుర్పి ఎస్ఐగా పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న నరేంద్రను ఉన్నతాధికారులు విఆర్‌కు పంపినట్లు తెలిసింది. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలతో పాటు అసాంఘికకార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు.

## భూ వ్యత్యాసాలపై గ్రామసభ

గుంతకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



రైతులతో మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు

ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని సంగాల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. భూముల వ్యత్యాసాలతోపాటు జాయింట్ ఎల్‌పిఎం తదితర సమస్యలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. పలుసమస్యలపై రైతులనుండి అర్జీలు స్వీకరించి పరిష్కరించాలని ఆర్డీఓ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, రీ సర్వే డిటి షెక్షావలి, మండల సర్వేయర్ మారెప్ప, ఆర్ఐ హరిప్రసాద్, విఆర్ఓ నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

## మునగాకు వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది

గుంతకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



బాలింతలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మునగాకు తినడం వల్ల వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి అన్నారు. శక్రవారం మండలంలోని గుండాలతాండాలో మునగ మోరింగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలకు మునగాకు వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్త మల్లికాబేగం, అంగన్‌వాడి టీచర్ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో పల్లెలకు కొత్త రోడ్లు

**-నల్లన్నపల్లి, శెట్టిచిన్నప్పల్లి గ్రామాల్లో సిమెంట్ రోడ్డుకు భూమిపూజ**

గోరంట్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త



సిమెంట్‌రోడ్డుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

మండలంలోని వెంకటరమణపల్లి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం పల్లెపండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓఆర్‌డి, స్థానిక మాజీ ఎంపిటిసి హంపయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలోని నల్లన్నపల్లి నగ్రామంలో 200 మీటర్ల సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే శెట్టిచిన్నపల్లి గ్రామంలో 120 మీటర్ల సిమెంట్ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర, వెంకటేశు, లక్ష్మినారాయణ, వెంకటరంగారెడ్డి, నరసింహ, నరేష్, ఉతప్ప, సోము, తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన క్లినిక్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

గుత్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు

గుత్తి పట్టణంలోని తురకపల్లిరోడ్డులో విధులకు గైర్హాజరైన ఓ వైద్యుడు పేరుపై నిర్వహిస్తున్న క్లీనిక్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్, సిపిఐ కార్యదర్శి రామదాసు, కుల వివక్షత నిర్మూలన పోరాట సమితి కన్వీనర్ మల్లికార్జునలు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆ క్లీనిక్‌లో వైద్యసేవల లోపం కారణంగా పలువురు మృత్యువాతపడ్డారన్నారు. బినామీ డాక్టర్‌గా వ్యవహరిస్తున్న ఆర్ఎంపి డాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు తెలియచేశారు. ఈ సమావేశంలో లాలెప్ప, హరి, శివ, రామాంజి, లోకనాథ్, ఓబులేసు, ఓబులరావు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ ద్వారా సిసి రోడ్లకు భూమిపూజ

అమరాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మండలంలో అభివృద్ధి కార్యక్రమాలల్లో భాగంగా సిసి రోడ్లకు భూమిపూజ కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్పలు నిర్వహించారు. మండలంలోని తమ్మడేపల్లి పంచాయతీ దేవగానపల్లి, బసవనపల్లి పంచాయతీ ఉప్పార్లపల్లి గ్రామంలో ఎంపిడిఒ రామారావు, గ్రామ కార్యదర్శ మనోహర్‌శర్మ, సమక్షంలో సిసి రోడ్లకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా తమ్మడేపల్లి పంచాయతీలో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి కృషి చేయనున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామారావు, ఏపిఒ జగదీష్, టిఎ మంజునాథ్, సీనియర్ టిడిపి నాయకులు, మాజీ సర్పంచు చంద్రశేఖర్‌గౌడ్, స్టూడియో హనుమంతు, టైలర్ రామాంజనేయులు, సిద్ధేశ్వర, కానప్ప, మాజీ ఎంపిటిసిలు చంద్రప్ప, లింగరాజు, యువనాయకులు తమ్మడేపల్లి శివలింగప్ప, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చన్నప్ప, కాంతరాజు, ఉప్పారపల్లిలో టిడిపి పంచాయతీ కన్వీనర్ పరమేశ్వరప్ప, ఉప్పార్లపల్లి శివకుమార్, అసిస్టెంట్లు హనుమంతరాయ, రంగారెడ్డి, హనుమంతనపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 18-10-2024 PM 10:57 Page 1






# ముడా కార్యాలయంపైన ఇడి అధికారుల దాడి

మైసూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి


కాపలా కాస్తున్న సెంట్రల్ రిజర్వు పోలీసులు

మైసూరులోని ముడా కార్యాలయం అక్రమ నివేశనాల పంపిణి కేసుకు సంబంధించి శుక్రవారం కేంద్ర ఇ.డి అధికారుల బృందం దాడి చేసింది. ఇవాళ ఉదయం 11.00 గంటలకు 12మంది అధికారుల ఇడి బృందం ముడా కార్యాలయంలోనికి వచ్చి ముడా కమిషనర్ ఇతర ఉన్నతాధికారులను ప్రశ్నించి సోదాలు జరిపింది. ఈఅధికారుల వెంట సిఆర్‌పిఎఫ్ దళాల పోలీసులు పహరాగా వచ్చారు. అధికారుల వచ్చిన వెంటనే సిఆర్‌పిఎఫ్ యోధులు ముడా కార్యాలయానికి తాళం వేసి లోపలికి ఎవ్వరిని అనుమతించలేదు. దీంతో ఇవాళ వివిధ ప్రాంతాల నుంచి రెవెన్యూపన్నులు కట్టేందుకు వచ్చిన ప్రజలు ఇబ్బందుల పాలయ్యారు. ముడా అధ్యక్షుడు కె.మరిగౌడ రాజీనామా చేసిన నేపథ్యంలో ఇవాళ ఇ.డి డైరెక్టు యాక్షన్‌కు దిగింది. సాయంత్రం వరకు 12మంది ఇడి అధికారుల చేత ముడా అధికారుల విచారణ సోదాలు జరిగాయి.

# భవానీ రేవణ్ణ బెయిల్ రద్దుకేసులో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోదు

బెంగళూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి


భవానీ రేవణ్ణ

కెఆర్ నగర మహిళ కిడ్నాప్ కేసులో బెయిల్ పైన విడుదలైన భవానీ రేవణ్ణకు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ కర్ణాటక ఎస్ఐటి అధికారులు సుప్రీంకోర్టుకు పెట్టుకున్న అర్జీపై జస్టిస్ సూర్యకాంత్, ఉజ్వల్‌భుయాన్ డివిజన్‌బెంచ్ శుక్రవారం జోక్యంచేసుకోబోమని తెలిపింది. భవానీ రేవణ్ణకు కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్ పట్ల సుప్రీంకోర్టు జోక్యం చేసుకోబోమని హైకోర్టు తీర్పును సపోర్టు చేసింది. దీంతో భవానీ రేవణ్ణకు బెయిల్ కొనసాగనుంది.

# కాంగ్రెస్ సర్కారును కూలదోసేందుకు వెయ్యికోట్లు సిద్ధంచేసుకున్న బిజెపి నాయకులు

**-యత్నాళ్ ఆరోపణల గురించి కాంగ్రెస్ పోలీసు ఫిర్యాదు**

దావణగెరె,అక్టోబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటక కాంగ్రెస్ సర్కారును కూలదోసేందుకు బిజెపి నాయకుడు ఒకరు వెయ్యికోట్లు రూపాయలు రడీ చేసుకున్నారని బిజెపి రెబల్ నాయకుడు యత్నాళ్ చేసిన ఆరోపణల గురించి దర్యాప్తు జరిపించాలని బెంగళూంరు హైగ్రౌండ్స్ పోలీసు స్టేషన్‌లో దాఖలైన కేసును పోలీసు అధికారులు శుక్రవారం దావణగెరె గాంధీనగర్‌పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. ఇటీవల యత్నాళ్ దావణగెరెలో రెబెల్ బిజెపి నాయకుల మీటింగులో కాంగ్రెస్ సర్కారు కూల్చివేసేందుకు ఒక మన నాయకుడు వెయ్యికోట్లు సిద్ధం చేసుకుని సిఎం సూటును కూడా కుట్టించుకున్నాడని ఆరోపించారు. ఈ ఆరోపణల పట్ల బెంగళూరులో కాంగ్రెస్ నాయకుడు మనోహర్ కేసు పెట్టాడు. ఈకేసు దావణగెరె పట్టణం పరిధిలో ఉండటంతో కేసును ఇవాళ ఇక్కడికి బదిలీ చేశారు. బిజెపి యువ నాయకుడు గురించి యత్నాళ్ గురిచేసుకుని ఆరోపణలు చేశారు. దీనిపై విచారణ జరపాలని పోలీసులకు కాంగ్రెస్ నాయకలు మనవి చేశారు.

# చెన్నపట్టణలో ఉమ్మడి అభ్యర్థి ఎంపిక కోసం సిపి యోగేశ్వర్‌తో జెడిఎస్ నాయకుల చర్చలు

బెంగళూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి

రామనగర జిల్లా చెన్నపట్టణ విధానసభ ఉప ఎన్నికల్లో ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థిగా ఎవరిని బరిలోనికి దించాలన్న విషయం గురించి జెడిఎస్ నాయకులు శుక్రవారం రాత్రి బెంగళూరులో బిజెపి నాయకుడు ఎంఎల్ఏ సీటుకు పోటీ ఇస్తున్న సిపి.యోగేశ్వర్ తో చర్చలు జరుపుతున్నారు. ఈసీటులో జెడిఎస్ పోటీ చేయాలని బిజెపి కేంద్ర నాయకత్వం తలపోస్తుంటే ఇక్కడ స్థానికంగా బిజెపి నాయకుడు యోగేశ్వర్ తనకే టిక్కెట్టు ఇవ్వాలన భీష్మించుకుని కూర్చున్నారు. ఈసీటులో అయిదు సార్లు పోటీచేసిన యోగేశ్వర్ ఈసారి ఉప ఎన్నికలో పోటీచేయకపోతే వచ్చే 2028వరకు తనకు ఎంఎల్ఏ అయ్యే అవకాశం ఉండదని ఆతరువాత రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయో అప్పుడు ఎవరు బిజెపినుంచి పోటీ చేస్తారో అనే ఆటంకంలో యోగేశ్వర్ ఉన్నారు. లోక్‌సభ సభ్యుడి కుమారస్వామి చెన్నపట్టణ నుంచి వలసవెళ్లి మండ్యలో తన రాజకీయాలను నడుపుతున్నందువలన చెన్నపట్టణ సీటును తనకు కేటాయిస్తే ఉభయులకు మేలు కలుగుతుందని అంటున్నారు. తనకే బిజెపి నాయకత్వం టిక్కెట్టు ఇస్తుందన్న నమ్మకం ఉందని లేకపోతే మరోదారి చూసుకుంటానని చెప్పినట్లు సమాచారం.

# శిగ్గావి ఉప ఎన్నికలో బసవరాజ్ బొమ్మాయి తనయుడిని దింపేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలు

హావేరి,అక్టోబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి

హావేరి జిల్లా శిగ్గావి ఉప ఎన్నికలో ఈసీటును తన కుమారుడికి ఇప్పించేందుకు హావేరి జిల్లా ఎంపీ బసవరాజ్ బొమ్మాయి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. బొమ్మాయి తనయుడు భరత్‌ను బరిలో దింపటానికి పార్టీ నాయకత్వం సానుకూలంగా లేదని సమాచారం అందింది. ఇక్కడ నుంచి మాజీ మంత్రి మురుగేష్ నిరాణి లేదా శ్రీకాంత్ దుండినగౌడర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. శిగ్గావి సీటులో పెద్దసంఖ్యలో లింగాయత ఓట్లు పోగు పడి ఉండటంతో ఇక్కడ నుంచి ప్రముఖ లింగాయత నాయకుడుచేత పోటీ చేయించి సీటును మళ్లీ కైవసం చేసుకోవాలన్న ఆలోచనలో బిజెపి నాయకత్వం ఉంది. ఈనెల 25న నామినేషన్ల స్వీకరణ తేదీలోపు బిజెపి అభ్యర్థిని ప్రకటించి పార్టీ అధ్యక్షుడు బి ఫారం ఇవ్వాల్సి ఉంటుంది. మధ్య కర్ణాటక ప్రాంతంలోని హావేరి జిల్లాలో బిజెపి పట్టును కొనసాగించేందుకు ఆపార్టీ నాయకలు వ్యూహం పన్నారు.

# బెంగళూరులో రెండో విమానాశ్రయం వారంరోజుల్లో స్థలం కరారు

**-భారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి.పాటిల్**

బెంగళూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి


ఉన్నతాధికారుల సమావేశంలో మంత్రి ఎంబి పాటిల్.

బెంగళూరు నగరానికి రెండో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించేందుకు వారం రోజుల్లో స్థలం పేరు కరారు చేస్తామని భారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి.పాటిల్ చెప్పారు. ఆయన శుక్రవారం బెంగళూరులో ఈమేరకు సర్కారు ఉన్నతాధికారులతో సమావేశం జరిపి విలేకరులతో మాట్లాడారు. బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం కు వస్తున్న ఏర్‌ట్రాఫిక్ దృష్ట్యా నగరానికి మరో ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు నిర్మాణం అవసరం చాలా ఉందన్నారు. సర్కారు ఇప్పటికే నెలమంగల, డాబస్‌పేట, బిడది, హారోహళ్లి వద్ద స్థలాలు ఉన్నట్లు సమాచారంసేకరించింది. దీనికితోడు మరో స్థలాన్ని కూడా పరిశీలనలో ఉందన్నారు. వారంరోజుల్లో రెండో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించే స్థలం పేరు కరారు చేయనున్నట్లు తెలిపారు. దీంట్లో ఎవ్వరి హస్తం ఉండదన్నారు. బెంగళూరు హెబ్బాళ్ సమీపంలో సింగిల్ యూనిట్ వాహనాల కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు బెంగళూరు మెట్రోరైల్ సంస్థ 45ఎకరాల భూమిని గుర్తించింది. అయితే సదరు భూమి సర్కారు స్వాధీనంలో లేదు. అది ప్రవేట్ భూమి అని చెప్పారు. మెట్రోరైల్ యాజమాన్యం ప్రవేట్ వారితో సంప్రతించి భూమి కోనుగోలు చేయవచ్చు. సమావేశంలో సర్కారు ప్రధానకార్యదర్శి శాలిని రజనీష్, వాణిజ్యపరిశ్రమలశాఖ కార్యదర్శి సెల్వకుమార్, కెఐఎడిబి సంస్థ సిఇవొ మహేష్ పాల్గొన్నారు.

# తుమకూరును గ్రేటర్ బెంగళూరులో భాగం చేయాలి

**- డాక్టర్ జి.పరమేశ్వర**

తుమకూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి


డాక్టర్ జి.పరమేశ్వర

బెంగళూరు తరువాత నాలుగో నెంబర్ జాతీయ రహదారిలో రాజధాని నగరానికి సమీపంలో ఉన్న తుమకూరు నగరాన్ని గ్రేటర్ బెంగళూరు లో భాగంగా గుర్తించి విలీనం చేయాలని తుమకూరు జిల్లా ఇంఛార్జీ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర చెప్పారు. ఆయన శుక్రవారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. బెంగళూరు తరువాత జాతీయరహదారిలో అతివేగంగా విస్తరిస్తున్న తుమకూరును గ్రేటర్ బెంగళూరులో భాగంగా గుర్తించి అభివృద్ధి చేస్తే తుమకూరు ప్రజలకు మేలు కలుగుతుందని చెప్పారు. తుమకూరులో 20వేల ఎకరాల్లో అతిపెద్ద పారిశ్రామికవాడను అభివృద్ధిచేస్తునట్లు చెప్పారు. ఈ పారిశ్రామికవాడ ఫేజ్1 ఫేజు2 పనులు ముగింపు దశలో ఉన్నాయి. ఇక్కడ 150 పెద్దపెద్ద పరిశ్రమలు, మరో 150ఎకరాల్లో జపాన్ టౌన్‌షిఫ్ నిర్మాణం జరుగుతుంది. బెంగళూరు తరువాత పారిశ్రామికంగా తుమకూరు వేగంగా విస్తరిస్తోంది. ఈ ప్రాంతాన్ని కూడా గ్రేటర్ బెంగళూరులో భాగంగా గుర్తింపు ఇచ్చి ప్రోత్సహిస్తే ఈప్రాంతం ఇంకా బాగుపడుతుందని అన్నారు. సర్కారుకుతాను మనవి చేసినట్లు మంత్రి చెప్పారు.

# సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

గుంతకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త


విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పప్పుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం రైతు సేవా కేంద్రాల్లో మండల వ్యవసాయాధికారిని స్వాతితో కలిసి ఆయన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో విత్తనాలు అందుబాటులో వున్నాయన్నారు. డబ్బు చెల్లించిన ప్రతి రైతు విత్తనాలు తీసుకోవాలని ఆయన కోరారు. భారీ వర్షాల సూచన మేరకు పప్పుశనగ విత్తుకు రైతులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని ఏఒ స్వాతి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవి, జెడ్‌పిటిసి కదిరప్ప, వ్యవసాయాశాఖ సిబ్బంది నాగరాజు, భార్గవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు బండార్ ఆనంద్, కృష్ణారెడ్డి, తలారి మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ

అమరాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని కె.శివరం ఎస్‌సి కాలనీలో తాగునీటి సమస్య వున్నందున కొత్త బోరును మండల పరిషత్ నిధుల కింద ఎంపిపి ఈరన్న సమక్షంలో బోరు వేసినట్లు పుష్కలంగా నీరు పడినట్లు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి కృష్ణమూర్తి, సర్పంచు మంజుల చిత్తన్న, ఎంపిటిసి జయరామ్, వార్డు మెంబర్ మారన్న, నాయకులు అంబరీష్, బాబు, శివన్న, నటరాజు, బసవరాజు, రంగన్న, నరేష్, ఈశ్వరప్ప, రాజప్ప, రంగస్వామి, మారప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిత్రదుర్గలో కాలేజి కట్టడం పైనుంచి దూకి యువతి ఆత్మహత్య

చిత్రదుర్గ,అక్టోబర్ 18,ప్రభాతవార్త ప్రతినిధి

చిత్రదుర్గ పట్టణంలో శుక్రవారం ఒక విద్యార్థిని పాగల్ ప్రేమికుడు వేధింపులను భరించలేక కాలేజీ కట్టడం నుంచి పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. చిత్రదుర్గ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రేమ అనే విద్యార్థిని అక్కడి కాలేజీ నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. సదరు విద్యార్థిని ప్రేమిస్తునట్లు ఒక యువకుడు నిత్యం వేధించేవాడు. వీడి వేధింపులకు విద్యార్థిని భయపడి ఇవాళ ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు యువకుడి కోసం గాలిస్తున్నారు.

# సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త


భూమి పూజ చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ పేరున కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పశువుల షెడ్ల నిర్మాణాలు లాంటివి చేపట్టి మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని, వీటన్నింటినీ ఉపాధిహామీ పథకంలో భాగంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే పి బ్యాడిగెర పంచాయితీలో నూతన సిసి రోడ్ల నిర్మాణానికి అధికారులతోపాటు ఎంపిడిఓ ఉపాధి సిబ్బంది పాల్గొన్నా రు. అదే విధంగా హెచ్‌డి హళ్లి పంచాయితీలో సైతం నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఉపాధిహామీ పనులను ఎమ్మెల్యే రాజుతోపాటు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకుల సహకారంతో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఏపిఓ శివన్న, ఉపాధి సిఏలు, నాయకులు వన్నేష్, మాజీ సర్పంచు మంజునాథ్, చౌడప్ప, కాంతరాజు, నాగరాజు, వర్దన్, బసవరాజు, దేవరాజు, భూతరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేణుమాకులపల్లివద్ద తాగునీటి ప్రధాన పైప్‌లైన్ లీకేజీ

**-ఆగిన నీటి సరఫరా, కొనసాగుతున్న మరమ్మతు పనులు**

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త


రేణిమాకులపల్లివద్ద పైప్‌లైన్ లీకేజీను అరికట్టడంలో నిమగ్నమైన కార్మికులు

మండల పరిధిలోని రేణిమాకులపల్లి గ్రామంవద్ద తాగునీటి సరఫరా ప్రధాన పైప్‌లైన్‌కు రంధ్రం ఏర్పడింది. దీంతో నీరు వృధా అవుతుండగా ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు మరమ్మతు పనులు చేపట్టారు. నింబగల్లులోని సీపీడబ్ల్యూ స్కీమ్ నుండి ఉరవకొండకు తాగునీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ కావడంతో ఉరవకొండకు నీటి సరఫరా నిలిచిపోయింది. రేణుమాకుపల్లి, నింబగల్లు గ్రామాల మధ్య అధికంగా తాగునీటి ప్రధాన పైప్‌లైన్ పగిలిపోవడం, లీకేజీలు ఏర్పడటంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడటం సర్వ సాధారణమైంది. అధికారులు స్పందించి దశాబ్దాల క్రితం వేసిన పైప్‌లైన్ స్థానంలో నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరం


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ అన్నారు. పి.కౌ కుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని నింబగల్లు జెడీ్ప ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పీసీ పీఎన్‌డీటీ-1994 చట్టం, బేటి బచావో బేటీ పడావో, స్త్రీ వివాహ వయసు టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే దుష్పరిణాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ నిష్పత్తి గణనీయంగా తగ్గడానికి ప్రధాన కారణం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు అనే అపోహాలు, మూఢనమ్మకాలు బలంగా నాటుకుపోవడమే కారణమన్నారు. పీసీ పీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పీక్షలు చేయించుకున్న, ప్రోత్సహించిన వారికి జైలుశిక్ష, జరిమానా విధించబడుతుందన్నారు. బేటి బచావో..బేటీ పడావో అనే కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2015 జనవరి 22 నుండి ప్రారంభించడం జరిగిందని సమాజంలో స్త్రీ రకరకాల పాత్రలను పోషిస్తూ మానవజాతి మనుగడకు ఎంతో ఉపయోగపడుతోందని అటువంటి స్త్రీను అణగదొక్కడమే కాకుండా అవమానిస్తున్నారని వివరించారు. చిన్న వయసులో వివాహాలు చేయడంవల్ల కుటుంబాల్లో కలతలు చెలరేగడమే కాకుండా అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఈఓ గోవిందు, హెల్త్ సూపర్‌వైజర్లు చౌడప్ప, నాగరత్న, ఆరోగ్య సహాయకులు ప్రసాద్‌రావు, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఏఎన్‌ఎం నాగమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త ఉలిగేశ్వరి, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు ఉమాదేవి, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అమరాపురంలో వాల్మీకులు బైకుర్యాలీ

అమరాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త


బైకుర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలో వాల్మీకి సోదరులు శుక్రవారం బైకుర్యాలీ నిర్వహించారు. వాల్మీకి జయంతి సందర్భంగా ప్రత్యేక వాహనంలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ముఖ్యంగా వాల్మీకి జయంతి వేడుకలను అమరాపురంలో శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. స్వామివారికి విశేషపూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ వేడుకలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు, వాల్మీకి పట్టణ యువకులు పాల్గొన్నారు.

# చాబాల, ధర్మపురి గ్రామాల్లో అట్టహాసంగా 'పల్లె పండుగ'

**-సీసీ రోడ్ల నిర్మాణాలకు కొనసాగిన భూమిపూజలు**

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త


పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చాబాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల ధర్మపురి గ్రామాల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో నూతనంగా నిర్మించతలపెట్టిన సిమెంటు రోడ్ల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతేటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామాల్లో ప్రజలకు మౌళిక వసతులను మెరుగుపర్చడంపై దృష్టి కేంద్రీకరించి నిన్నా, మొన్నటి వరకు పడకేసిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చాబాల మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రూపానాయక్ తండాలో అపరిష్కృత సమస్యలు పరిష్కరించండి

**-మండల ఇంజనీర్, ఈఓఆర్‌డీను కోరిన బంజారా నేత ఎస్.కె.కేశవనాయక్**

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త


అధికారులతో మాట్లాడుతున్న బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్

గ్రామంలో నెలకొనివున్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని బంజారా సంఘం జాతీయ గౌరవాధ్యక్షులు, టీడీపీ సీనియర్ నేత ఎస్.కె.కేశవనాయక్ కోరారు. శుక్రవారం వజ్రకరూరు మండలం రూపానాయక్ తండాను మండల ఇంజనీర్ మణిభూషణ్, ఈఓఆర్‌డీ దామోదర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించగా వారితో సమావేశమైన ఆయన వివిధ అంశాలను వారికి వివరించారు. 2021లో గ్రామంలోని అంగన్‌వాడీ భవనాన్ని ఐసీడీఎస్ వారి అనుమతి లేకుండా నేలమట్టం చేసి మెటీరియల్‌ను కూడా భద్రపర్చకుండా అన్యాక్రాంతం చేశారన్నారు. గతంలో పనిచేసిన స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి తప్పుడు తీర్మాణాలురాసి అంగన్‌వాడీ భవనాన్ని పడగొట్టారని భవన నిర్మాణానికి సంబంధించిన స్థలం అన్యాక్రాంతం అయిందన్నారు. గ్రామ పంచాయతీలో సమస్యలను చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొంటూ బిల్లులు చేయించుకున్నారని వార్డు సభ్యులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని గ్రామాభివృద్ధిలో భాగస్వాములను చేయడం లేదన్నారు. ఈ విషయాన్ని డీపీఓ దృష్టికి తీసుకెళ్లామని ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ, బంజారా సంఘం ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గుంతకల్లు డీఎస్పీను కలిసిని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ డివిజినల్ కమిటీ సభ్యులు

**-షాలువాకప్పి సన్మానించి పూలమొక్క అందించి శుభాకాంక్షలు**

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త


గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాసరావును కలిసి సన్మానించి పూలమొక్కను అందిస్తున్న దృశ్యం

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు శుక్రవారం గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసారు. గుంతకల్లులోని సబ్ డివిజినల్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీను కలిసిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కౌకుంట్ల రవి, జి.హరి ప్రసాద్ యాదవ్, సాకే గోవిందు, కావలి మల్లికార్జున, ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆయనకు షాలువాకప్పి సన్మానించి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కౌకుంట్ల రవిను షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ తాలుకా అధ్యక్షుడు రాంపురం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంతుడు ఆదికవి మహర్షి వాల్మీకి

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప**

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప

ఆదికవి మహర్షి వాల్మీకి నేటి సమాజానికి ఆదర్శంతుడని వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తాన ప్ప అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిను వైభవంగా నిర్వహించగా ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. తొలుత మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహించిన సభలో వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప మాట్లాడుతూ మహర్షి వాల్మీకి సంస్కృతంలో ఆదికవిగా, భారతీయ కవిగా ప్రజలకు ఆదర్శంతుడిగా శోకము నుండి శ్లోకం ఆవిర్భవించిందని, రామాయణం ఒక ఇతిహాస గ్రంథం అని రామకథను తీసుకొని రామాయణాన్ని రచించినటువంటి మహాకవని కొనియాడారు. అంతే కాకుండా రామాయణంలో పితృభక్తి, పతిభక్తి, అన్నదమ్ముల అన్యోన్య బంధం నేటి సమాజానికి ఆదర్శంగా ఉంటాయన్నారు. సూర్యచంద్రులు, నక్షత్రాలు ప్రకాశించినంతవరకు రామాయణం ప్రకాశిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు ఎం.పరమేష్, ఫిజిక్స్ అధ్యాపకులు రాజేష్, హిందీ అధ్యాపకులు కృష్ణవేణి, స్టాటిస్టిక్స్ అధ్యాపకులు వెంకటరమణ, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

19-10pg10.qxd:19-10pg10.qxd 19/10/24 10:56 PM Page 1



ఆట

# తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో మూడో రోజు టీమిండియా వెనుకబడి ఉంది. శుక్రవారం ఆట ముగిసేసరికి టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 231 పరుగుల స్కోరుతో ఉంది.

## 125 పరుగుల వెనుకంజలో టీమిండియా

అయితే ప్రస్తుతం న్యూజిలాండ్ కంటే 125 పరుగుల వెనుకంజలో కొనసాగుతోంది. క్రీజులో సర్ఫరాజ్ ఖాన్ 70 పరుగులతో ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 1 వికెట్ దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ 52 పరుగులు, విరాట్ కోహ్లీ 70 పరులు చేసి హాఫ్ సెంచరీలతో రాణించారు. అంతకు ముందు భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు 402 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో కివీస్ జట్టు 356 పరుగులు ఆధిక్యం సాధించింది. మ్యాచ్ మూడో రోజైన శుక్రవారం న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు స్కోరుతో ఆట ప్రారంభించింది. 22 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన రచిన్ రవీంద్ర సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 157 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 134 పరుగులు చేశాడు. రచిన్ ఒక వైపు నుండి బ్యాటింగ్ చేస్తూనే ఉండగా, మరోక వైపు నుండి వికెట్లు పడుతూనే ఉన్నాయి.

తొలి సెషన్‌లో డారిల్ మిచెల్ 18 పరుగులు, టామ్ బ్లండెల్ 5 పరుగులు, గ్లెన్ ఫిలీప్స్ 14 పరుగులు, మాట్ హెన్రీ 8 పరుగులతో ఔటయ్యారు. తొలి ఓవర్లలో 4 వికెట్లు పతనమైన తర్వాత టిమ్ సౌథీ రచిన్‌రవీంద్రకు అండగానిలిచి జట్టు స్కోరును 370 పరుగులకు చేర్చాడు. వీరిద్దరి మధ్య 8వ వికెట్‌కు 137 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. భారత్ గడ్డపై 8 వికెట్లకు ఇదేఅత్యధిక భాగస్వామ్యం కావడంతో వీరిద్దరూ 50 ఏళ్ల రికార్డును బద్దలు గొట్టారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌట్ అయింది.

## వరల్డ్ కప్ షూటింగ్‌లో భారత్‌కు మరో రెండు పతకాలు





### వివాస్‌కు రజతం, అనంత్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్ ఖాతాలో మరో రెండు పతకాలు చేరాయి. టోర్నమెంట్ వకరల్డ్ కప్ ఫైనల్స్ చివరి రోజున భారత్‌కు ఒక రజతం, ఒక కాంస్య పతకాలు లభించాయి. దీంతో వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసే సరికి భారత్‌కు మొత్తం 4 పతకాలు దక్కాయి. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లో జైపూర్‌కు చెందిన వివాన్ కపూర్ రజత పతకాన్ని సొంతం చేసుకోగా, పురుషుల స్కిట్ ఈవెంట్‌లో అనంత్ జిత్ సింగ్ నరూకా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఆరుగురు షూటర్లు పోటీపడ్డ ట్రాప్ ఫైనల్లో 22 ఏళ్ల వివాన్ 44 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వివాన్ కెరీర్‌లో ఇది తొలి అంతర్జాతీయ వ్యక్తిగత పతకం. గతంలో అతడు మూడుసార్లు వరల్డ్ కప్ టీమ్ ఈవెంట్స్‌లో రజత పతకాలు సాధించాడు. ఇక స్కిట్ ఈవెంట్ ఫైనల్లో పారిస్ ఒలింపియన్ అనంత్ జిత్ 43 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానాన్ని పొందాడు. అనంత్ కెరీర్‌లో ఇదే తొలి వరల్డ్ కప్ మెడల్ కావడం విశేషం. కాగా మహిళల స్కిట్ ఈవెంట్ ఫైనల్లో భారత్ షూటర్ గనీమత్ సెఖోన్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ టోర్నీలో మొత్తంగా భారత్ 2 రజతాలు, 2 కాంస్యాలతో 4 పతకాలు నెగ్గి తొమ్మితో ర్యాంకులో నిలిచింది.

## టీ20 సిరీస్ శ్రీలంక కైవసం

### వెస్టిండీస్‌పై 2-1తో గెలుపు

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై తాజాగా శ్రీలంక జట్టు మెరుపులు మెరిపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో లంక జట్టు ఘన విజయం సాధించింది. 9 వికెట్లు తేడాతో విండీస్ సేనను చిత్తు చేసింది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2-1 ఆధిక్యంతో శ్రీలంక చేజిక్కించుకుంది. కాగా దంబుల్లా వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచిన విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే స్కోరు చేయగలిగింది.

కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, గుడకేశ్ మోతీ 32 పరుగులతో మంచి స్కోరును అందించి జట్టును ముందుకు నడిపించాడు. మిగిలిన వారందరూ ఇన్నింగ్స నిర్మించడంలో దారుణంగా విఫలమయ్యారు. ఇక లంక బౌలర్లలో మహీశ్ తీక్షణ 2 వికెట్లు, వనిందు హసరంగ 2 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక వెస్టిండీస్ నిర్ధేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని లంక జట్టు 18 ఓవర్లలో ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయి సాధించింది.

స్టార్ వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 68 పరుగులు చేసి అర్ధశతకంతో రాణించగా, కుశాల్ పెరీరా 55 పరుగులతో జట్టుకు స్కోరును అందించాడు. ఈ ఇద్దరితో పాటు, పాతుమ్ నిసాంక 39 పరుగులతో అద్భుతంగా ఆడి అదరగొట్టాడు. కాగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుంది.

## టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలుపు



**న్యూఢిల్లీ:**ఎట్టకేలకు పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. సొంత గడ్డపై టెస్టు మ్యాచ్‌లో గెలుపు సాధించాలనే కోరికను నిజం చేసింది. ముల్తాన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. చాలా కాలం తర్వాత టెస్టు క్రికెట్‌లో బాబర్ అజామ్‌ను తొలగించిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు ఈ విజయం దక్కింది. రెండో టెస్టులో ఇంగ్లండ్ వికెట్లన్నింటినీ పాక్ స్పిన్నర్లు పడగొట్టడం విశేషం. మొత్తం 20 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ పాక్ విజయంలో హీరోగా నిలిచాడు. ఈ అద్భుత విజయంతో పాకిస్థాన్ 1,338 రోజుల సుదీర్ఘ నిరీక్షణ కూడా ముగిసింది. ఈ రెండో టెస్టు

### 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తున

మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో పాక్ 297 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్స్ ముల్తాన్ పిచ్‌పై పాక్ స్పిన్నర్లకు లొంగిపోయారు. ఇంగ్లండ్‌కు చెందిన 8 మంది బ్యాట్స్‌మన్‌లను నోమన్ అలీ ఒక్కడే పెవిలియన్‌కు చేర్చాడు. ఫలితంగా జట్టు మొత్తంకలిసి 150 పరుగులు కూడా చేయలేకపోయింది. లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన ఇంగ్లండ్ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో కమ్రాన్ గులామ్ చేసిన సెంచరీ ఆధారంగా 365 పరుగులు చేసింది.

బాబర్ ఆజాం స్థానంలో జట్టులోకి అడుగు పెట్టిన క్రమాన్ 118 పరుగులు చేశాడు.దీంతో ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్‌సలో 291 పరులు చేసింది. పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో సల్మాన్ అఘా 63 పరుగులు చేశాడు. పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 221 పరుగుల వద్ద ముగిసింది. దీంతో ఇంగ్లండ్ 297 పరుగులలక్ష్యాన్ని అందుకుంది. 298 పరుగుల లక్ష్యాన్ని సాధించడానికి ఇంగ్లండ్‌కు పూర్తి సమయం ఉన్నా వారు చేరుకోలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఖాన్ 7 వికెట్లు, నోమన్ అలీ 3 వికెట్లు తీయగా, రెండో ఇన్నింగ్స్‌లో నోమన్ అలీ 8 వికెట్లు, సాజిద్ 2 వికెట్లు తీశాడు. అంటే 20 మందిలో నోమన్ అలీ 11 వికెట్లు తీయగా, సాజిద్ ఖాన్ 9 వికెట్లు తీశాడు.

## న్యూజిలాండ్‌తో వన్డేకు భారత్ మహిళా టీమ్ ఖరారు



**న్యూఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్‌లో నిరాశజనక ప్రదర్శన అనంతరం ఈ నెల 24 నుండి న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగనున్న వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా కొనసాగనుంది. తాజా వరల్డ్ కప్‌లో భారత్ మహిళా జట్టు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించగా, సారధ్య మార్పు అంశం తెరపైకి వచ్చింది. కానీ సెలక్టర్లు మాత్రం ప్రస్తుతానికి నాయకత్వ మార్పు జోలికి వెళ్లకుండా హర్మన్‌పైనే నమ్మకం ఉంచారు. దీంతో అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 24, 27, 29న జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం సెలక్షన్ కమిటీ 16 మందితో కూడిన భారత్ మహిళల జట్టును ప్రకటించింది. ఇందులో నలుగురు కొత్త ప్లేయర్లకు చోటు దక్కింది. 12వ తరగతి బోర్డు పరీక్షల నేపథ్యంలో వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయ లేదు. ఆల్ రౌండర్ పూజ ప్రస్తాకర్‌కు విశ్రాంతి నివ్వగా, ఆశ శోభనను గాయం కారణంగా పరిగణించ లేదు. ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత్ ఎ జట్ట నుండి తేజల్ హస్నాబిస్, సయాలీ సత్గారె, ప్రియా మిశ్రాతో పాటు, మహిళల ఐపీఎల్‌లో రాణించిన సైమా ఠాకూర్ తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చారు. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హేమలత, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, యస్తిక భాటియా, ఉమా ఛెత్రి, సయాలీ, అరుంధతిరెడ్డి, రేణుక సింగ్, తేజల్ హసాబ్నిస్, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, రాధయాదవ్, శ్రేయాంక పాటిల్ ఉన్నారు.

## ఆకాశ ఎయిర్‌లైన్‌కు రూ.30 లక్షల జరిమానా..

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రముఖ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్‌కు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) రూ.30 లక్షలు జరిమానా విధించింది. ఎస్ఎన్‌వి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఆకాశ ఎయిర్ పలు నియంత్రణ ఉల్లంఘనలకు పాల్పడిందని పేర్కొంది. ఈ జరిమానాను 30 రోజుల్లోపు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసిఎఒ) ఆధ్వర్యంలోని ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ రెగ్యులేషన్ ప్యానల్ (ఎటిఆర్‌పి) ఆమోదం లేకుండా పైలట్లకు శిక్షణ ఇస్తున్నట్లు డిజిసిఎ పేర్కొంది. దాంతో పాటు పైలట్ల శిక్షణ సమయం అధికంగా ఉందని చెప్పింది. క్యాట్ 2/3 ఆపరేషన్ కోసం అర్హత లేని ఎగ్జామినర్‌లను నియమించడం వంటివి ఉల్లంఘనల్లో ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి అనేక అవకాశాలు ఇచ్చినప్పటికీ ఆకాశ ఎయిర్ సరైన విధంగా స్పందించలేదని డిజిసిఎ పేర్కొంది. మే 20, 2024న డిజిసిఎ స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేయడంతో ఈ ఉల్లంఘనలు బయటపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆగస్టు 29, 2024న జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంస్థ వివరణ ఇచ్చింది. అయితే దీనిపై డిజిసిఎ సంతృప్తి వ్యక్తం చేయలేదు. దాంతో ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్ 1937లోని రూల్ 162 ప్రకారం రూ.30 లక్షలు జరిమానా విధించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఆకాశ ఎయిర్ స్పందిస్తూ డిజిసిఎ నుంచి జరిమానా విధించాలంటూ అక్టోబరు 17, 2024న నోటీసు అందింది. సంస్థ ప్రపంచ భద్రత ప్రమాణాలకు కట్టుబడి ఉంది. ఈ విషయంలో డిజిసిఎతో కలిసి పని చేస్తాం అని పేర్కొంది. ఒకవేళ కంపెనీ దీనిపై అప్పీల్ చేయడానికి లేదా పెనాల్టీ చెల్లించడానికి 30 రోజుల సమయం ఉంటుంది.




## ఎంప్లాయీస్‌కు విప్రో గుడ్‌న్యూస్..

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ టాప్-5 ఐటి సేవల కంపెనీలో ఒకటిగా కొనసాగుతున్న విప్రో ఈ యేడాది తన ఉద్యోగులకు వరుసగా శుభవార్తలు చెబుతూనే ఉంది. తాజాగారెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విప్రో, కంపెనీలో

రెండవ త్రైమాసిక ఫలితాలను వెల్లడిస్తున్న క్రమంలోనే కంపెనీ ఉద్యోగుల వేతన పెంపుల గురించి ఈ ప్రకటన చేసింది. హైక్స్ తర్వాత కూడా టెక్ దిగ్గజం తన ఆదాయాల మార్జిన్ పెంచు కోగలిగినట్లు వెల్లడైంది. ప్రస్తుత వ్యాపార వాతావరణంలో టిసిఎస్ ఇప్పటికే శాలరీ పెంపు కొనసాగిస్తుండగా, హెచ్‌సిఎల్ టెక్ కనీసం 7శాతం నుంచి అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యక్తులకు 12-15 శాతం హైక్ అందిస్తున్నట్లు పేర్కొంది. ఇదే క్రమంలో

పనిచేస్తున్నన టెక్కీలు సంతోషం లో పండుగ చేసుకుం టున్నారు. తాజాగా విప్రో తన ఉద్యోగులకు వేతన పెంపులను ప్రకటించింది. సెప్టెంబర్ 1, 2024 నుంచి పెంచిన హైక్స్ చెల్లించబడతాయని చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ శ్రీనివాస్ పిళ్లై మీడియాకు వెల్లడించారు. తాజాగా

ఇన్ఫోసిస్ మాత్రం ఆర్థిక సంవత్సరం రెండవ అర్థ భాగానికి వేతన పెంపును పోస్ట్‌పోన్ చేసినట్లు వెల్లడించింది. విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్ 2023లో ఒక ప్రత్యేకమైన బిజినెస్ సైకిల్ శాలరీ ఇంక్రిమెంట్‌లో జాప్యానికి కారణమైందని, అయితే సెప్టెంబర్ రోల్‌అవుట్ ముందుకు సాగడానికి సాధారణ హైక్ సైకిల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఫ్రెషర్ల హైరింగ్ గురించి చెబుతూ కంపెనీ మొదటి త్రైమాసికం నుంచి స్థిరం గా త్రైమాసికానికి 2500-3000 మధ్య ఉద్యోగులను ఆన్ బోర్డ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదే క్రమంలో విప్రో 2025 ఆర్థిక సంవత్సరానికి క్యాంపస్‌లో, బయట సహా 10వేల నుంచి 12వేల మందిని నియమించుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్ వెల్లడించారు. అలాగే ఫ్రెషర్ బ్యాక్‌లాగ్ గురించి అడిగినప్పుడు మూడవ త్రైమాసికం చివరి నాటికి అది క్లియర్ అవుతుందని హామీ ఇచ్చారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల మధ్య సూచీలు రాణించాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొను గోళ్ల మద్దతుతో లాభాల బాటపట్టాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో పాటు ఆటో షేర్లలో కొనుగోళ్లతో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 80,749.26 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 218 పాయింట్లు పెరిగి 81,224.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104 పాయింట్లు పెరిగి 24,854 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.80.06గా నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.43 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,726 డాలర్ల వద్ద కొనసాగింది.



## 'ఆఫీసుకు రావాల్సిందే': అమెజాన్


వాణిజ్యం

**ముంబై, అక్టోబరు 19:** వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలుకుతూ ఉద్యోగులను కార్యాలయాలకు రావాలంటూ పలు సంస్థలు పిలుపునిచ్చాయి. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు ఆఫీసుకే వచ్చి పనిచేస్తున్నారు. కానీ మరికొందరు ఇంటి నుంచి పని చేయడానికే మక్కువ చూపుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలకాలని అమెజాన్ ఎడబ్ల్యూఎస్ సిఇఒ మాట్ గార్మాన్ అన్నారు. వారానికి ఐదు రోజులు కార్యాలయానికే వచ్చి పనిచేయాలనే నిర్ణయాన్ని ఆయన బహిరంగంగా వెల్లడించారు. ఇది ఇష్టం లేని వారు ఉద్యోగం వదిలేయొచ్చన్నారు. కార్యాలయంలో తాజాగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన మాట్ గార్మాన్ వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పనిచేయాలని సూచించారు. 10 మంది ఉద్యోగుల్లో 9 మంది ఈ విధానాన్ని స్వాగతించారు. ఆఫీసు వాతావరణంలో పని చేయడానికి ఇష్టపడని వారు, వర్క్ ఫ్రమ్ హోమ్ కావాలనుకునే వారికి ఇతర కంపెనీలు ఉన్నాయంటూ గర్మాన్ హెచ్చరించారు. నూతన విధానాల అమలుకు కృషి చేస్తున్నాం. రిమోట్ వర్క్ కారణంగా కొత్త ఆవిష్కరణలు తీసుకురావడంలో సహకారం కష్టంగా మారుతోంది. మూడు రోజులు కార్యాలయానికి వచ్చి పనిచేస్తే కంపెనీ లక్ష్యాలను చేరుకోవడం చాలా కష్టం అని ఆయన అన్నారు. అమెజాన్ సిఇఒగా యాండీ జెస్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతికి ముగింపు పలకాలని నిర్ణయించారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆయన ఆదేశించారు. కంపెనీలో ఆవిష్కరణలను మెరుగుపరచడానికి ఐదు రోజులు కార్యాలయానికి రావడం అవసరమని ఆండీ జాస్సీ గత నెలలో ప్రకటించారు. ప్రస్తుతం అమెజాన్ వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే విధానాన్ని అమలు చేస్తోంది. వచ్చే యేడాది నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది.




## గూగుల్ కొత్త చీఫ్ టెక్నాలజిస్ట్ ప్రభాకర్ రాఘవన్

**ముంబై, అక్టోబరు 19:** గూగుల్ కంపెనీకి చీఫ్ టెక్నాలజిస్ట్‌గా ప్రభాకర్ రాఘవన్ నియమితులైనట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా కంపెనీకి సేవలందిస్తున్న రాఘవన్, గూగుల్‌సెర్చ్, అసిస్టెంట్, జియో,యాడ్స్, కామర్స్ వంటి వాటికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. భారత దేశంలో పుట్టి పెరిగిన ప్రభాకర్ రాఘవన్ 1981లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత 1982లో శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీ రింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1986లో బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. 2012లో ప్రభాకర్ రాఘవన్ గూగుల్‌లో చేరారు. అంతకంటే ముందు ఈయన యాహూలో పనిచేశారు. యాహూ నుంచి గూగుల్‌లో చేరిన తర్వాత సెర్చ్ అండ్ యాడ్ ర్యాంకింగ్‌తో పాటు యాడ్ మార్కెట్ ప్లేస్ డిజైన్‌లో పని చేశారు. ఆ తర్వాత గూగుల్ యాప్స్, గూగుల్ క్లౌడ్‌లలోనూ పనిచేశారు. ఈ సమయంలోనే ఈయన స్మార్ట్ రిప్లై అండ్ స్మార్ట్ కంపోజ్ వంటి ఏఐ ఫీచర్స్ ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.



## క్షీణించిన టాటా కెమికల్స్ లాభం

**ముంబై, అక్టోబరు 19:** టాటా కెమికల్స్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బలహీన పనితీరు ప్రదర్శించింది. కన్సాలిడేటెడ్ నికర లాభం 50శాతం మేర తగ్గి రూ.267 కోట్లకు పరిమితమైంది. కానీ సీక్వెన్షియల్‌గా చూస్తే మార్చి త్రైమాసికంలో వచ్చిన రూ.190 కోట్లతో పోలిస్తే పెరిగింది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.495 కోట్లుగా ఉండడం విశేషం. ఆదాయంలో పెద్దగా మార్పు లేకుండా రూ.3,999 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదేకాలంలో ఆదాయం రూ.3,998 కోట్లుగా ఉంది. భారత్‌లో సోడాయాష్‌కు డిమాండ్ స్థిరంగా ఉంది. అమెరికా, యూరప్‌లో కంటెయినర్ గ్లాస్ తదితర విభాగాల్లో డిమాండ్ స్తబ్ధుగా ఉంది. జులై-ఆగస్టులో అసాధారణ వర్షాలతో మిథాపూర్ ప్లాంట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడింది. ఉత్పత్తి తగ్గడంతో మార్జిన్లపై ప్రభావం పడింది అని టాటా కెమికల్స్ ఎండి, సిఇఒ ఆర్ ముకందన్ తెలిపారు. మార్చి త్రైమాసికంతో పోలిస్తే పనితీరు మొత్తం మీద మెరుగుపడినట్లు చెప్పారు. కస్టమర్లను అట్టిపెట్టుకోవడంతో పాటు స్థిరమైన కార్యకలాపాలపై తమదృష్టి కొనసాగుతుందన్నారు. ఫలితాల నేపథ్యంలో బిఎస్‌ఇలో టాటాకెమికల్స్ షేరు 2.41శాతం తగ్గి రూ.1,074 వద్ద ముగిసింది




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 19 అక్టోబర్ 2024 పేజీలు : 04

# సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న కేంద్రమంత్రి మురుగన్





సత్యసాయి సమాధి చెంత కేంద్రమంత్రి మురుగన్., మంత్రికి జ్ఞాపికను బహుకరిస్తున్న ఆర్జే రత్నాకర్

**పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త**


సత్యసాయి మహాసమాధి దర్శనం కోసం కేంద్ర సమాచార, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ శుక్రవారం శాంతిభవన్‌కు విచ్చేశారు. శాంతిభవన్ అతిథి గృహము వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కేంద్రమంతికి స్వాగతం పలికారు. ఆయన శుక్రవారం బెంగళూరు నుండి రోడ్డుమార్గంలో ప్రత్యేక కాన్వాయ్‌లో సాయంత్రం 5;15 నిమిషాలకు పుట్టపర్తి శాంతిభవన్‌కు చేరుకున్నారు. ఆయనకు అధికారులతో పాటు ట్రస్ట్ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి బాబా సమాధిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ సెంట్రల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం ట్రస్ట్ వర్గాలు కేంద్రమంత్రిని సత్కరించి జ్ఞాపిక బహుకరించారు.

# సమస్యల ఒడి.. ప్రభుత్వ బడి..

## - శిథిలావస్తలో ప్రభుత్వ పాఠశాల.. ఆరుబయట పాఠాలు



శిథిలావస్తకు చేరిన మండల పరిషత్ పాఠశాల


Respected Sir.

శిథిలావస్తలో ఉన్న పాఠశాల భవనాన్ని మరమ్మత్తులు చేయించాలని స్థానిక ఎమ్మెల్యే, విద్యాశాఖ అధికారికి లేక రాసిన ఉపాధ్యాయుని శిరీష

**మడకశిర టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ప్రభుత్వ బడులు నానాటికి పునరులుతున్నాయి. ఇక్కడ విద్యార్థులకు సదుపాయాలు లోపించాయి. మడకశిర, రొళ్ల మండల పరిధిలోని లక్కప్పనపల్లి గ్రామంలో మండల పరిషత్ పాఠశాలకు ఎలాంటి మరమ్మత్తులు చేయించకపోవడంతో పూర్తిగా పాఠశాల భవనం శిథిలావస్తకు చేరింది. దీంతో తరచూ తరగతి గదుల్లో పైకప్పు పెచ్చులు ఊడి విద్యార్థులపై పడుతున్నాయి. చిన్నపాటి వర్షం పడితే చాలు వాన నీరంతా తరగతి గదుల్లోకి చేరి విద్యార్థుల పుస్తకాలను తడిపి వేస్తున్నాయి. పాఠశాలలో ఎటు చూసినా ఊడిన పెచ్చులతోపాటు, ఇనుప చువ్వలు బయటకు తేలిన భయంకరమైన దృశ్యాలు రొళ్ల మ ండలం పరిధిలోని లక్కప్పన పల్లి గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ పాఠశాలలో ఈదురుగాలులు వచ్చిన ప్రతిసారి ఏదో ఒక చెట్టు పాఠశాలపై పడటం విద్యార్థులు భయాందోళనకు గురి కావడం పరిపాటిగా మారింది. ఏ సమయంలో ఏం జరుగుతుందోనన్న భయాందోళన విద్యార్థులు, ఉపాధ్యాయురాలు గడుపుతున్నారు. గత నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు కురవడంతో గోడలన్నీ పూర్తిగా తడిసిపోయి ప్రమాదకరంగా మారాయి. పాఠశాలలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయురాలు ఆందోళన చెందుతున్నాయి. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు ముందస్తు చర్యలలో భాగంగా విద్యార్థులకు చెట్ల కింద పాఠాలు బోధిస్తున్నారు. ఇలా విద్యార్థులంతా ఒకే చోట ఉండి విద్యా బోధన నేర్చుకోవటంతో అర్థం కావడం లేదని కొందరు, చదువు నష్టపోతున్నామని మరికొంతమంది బాధిత విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ప్రభుత్వం మేలుకోవాలని పాత్రికేయుల ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు లక్కప్పనపల్లి ఉపాధ్యాయురాలు శిరీష వినతిపత్రం రూపంలో తెలియజేస్తున్నానని ఉపాధ్యాయులు శిరీష తెలిపారు. శిథిలావస్తలో ఉన్న భవనాన్ని పూర్తిగా తొలగించి నూతన భవనాన్ని నిర్మించి ఆదుకోవాలని విద్యార్థులు, ఉపాధ్యాయురాలు శిరీష స్థానిక ఎమ్మెల్యే రాజుకు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

## - డిపిఓకి సూచించిన జడ్పి చైర్మన్



జడ్పి చైర్మన్‌ను సన్మానిస్తున్న డిపిఓ నాగరాజు

**అనంతపురం సిటీ, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

జిల్లాలోని గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలనిజడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ డిపిఓ నాగరాజు నాయుడుకు సూచించారు. జిల్లా పంచాయితీ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాగరాజునాయుడు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు జడ్పి చైర్మన్ సూచించారు.

# ప్రజా సమస్యలు చర్చకు వచ్చేనా..

## - నేడు జడ్పి సర్వసభ్య సమావేశం




**అనంతపురం సిటీ, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జడ్పిచైర్మన్ బోయగిరిజమ్మ అధ్యక్షతన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. గత సర్వసభ్య సమావేశానికి మంత్రులు మినహా పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు హాజరయ్యారు. శనివారం నాటి సమావేశానికి జిల్లా మంత్రులు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఇటీల తుఫాను ప్రభావంతో జిల్లాలో వ్యవసాయ రంగం తీవ్ర నష్టం చేకూరింది. జిల్లా సర్వసభ్య సమావేశంలో రైతాంగాన్ని ఆదుకునేలా చర్చ జరిగేనన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తం అవుతోంది. అదే విధంగా జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సైతం హాజరు కానుండటంతో వాటిపై కూడా చర్చలు జరిగే అవకాశం కనిపిస్తోంది. జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకమైన జిల్లా సర్వసభ్య సమావేశం అనుకున్న రీతిలో ప్రజా సమస్యలు చర్చకు వచ్చి వాటి పరిష్కారానికి మార్గం చూపేనా అన్న ఆసక్తి వ్యక్తమవుతోంది.

# బ్రహ్మసముద్రం అంగన్‌వాడీలో చిన్నారులపై కుల వివక్ష



విచారణ చేస్తున్న పోలీసులు

**బ్రహ్మసముద్రం, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

అంగన్వాడి చిన్నారులపట్ల కుల వివక్ష చూపించిన ఘటన బ్రహ్మసముద్రం మండలంలో జరిగింది. పడమటి కోడిపల్లి అంగన్వాడికి సొంత భవనం లేకపోవడంతో ఓ అద్దె ఇంటిలో కేంద్రం ఏర్పాటు చేశారు. కాగా ఇంట్లోకి ఎస్సీ, ఎస్టీ పిల్లలు రావద్దని ఇంటి యజమాని సిబ్బందికి చెప్పారు. దీంతో సిబ్బంది పిల్లలను బయట కూర్చోబెట్టారని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా సిడిపిఓ లక్ష్మిప్రసన్న, పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

# జిల్లాలో మాతా శిశుమరణాలు జరగరాదు - జిల్లా కలెక్టర్



పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో శుక్రవారం జిల్లా స్థాయి మాతాశిశు మరణాల సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సంవత్సరం జూలై నుండి సెప్టెంబర్ వరకు జరిగిన 4 మాతృ మరణాల కేసులకు సంబంధించి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ శిశువు జన్మిస్తూ మరణించకూడదని, ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదన్నారు. జిల్లాలో జరిగిన మాతృమరణాలకు గల కారణాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి వివరించారు. మాతృమరణాలు నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై వివరణ ఇచ్చారు. మరణానికి గల కారణాలు తెలుసుకుని మరోసారి ఇలాంటి మరణాలు జరగకుండా వైద్యులు తమ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నాలుగు మాతృమరణాలకు సంబంధించి నిర్లక్ష్యం వహించిన డాక్టర్లకు, పారా మెడికల్ సిబ్బందికి మెమోలు ఇవ్వాలని డిఎంహెచ్ఒను ఆదేశించారు. గర్భవతులు ప్రసవించే సమయంలో వచ్చే సమస్యలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు ఓరియంటేషన్ ట్రైనింగ్‌ను నిపుణులైనటువంటి గైనకాలజిస్ట్‌లచే వారం రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజరిన్ కాన్పులు కాకుండా సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. అనంతరం పోషకారి గవి - ఆరోగ్యప్రదాయిని అనేక పోస్టర్‌ను శిశు సంక్షేమశాఖ అనంతపురం వారి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మునగాకు తీసుకోవడం వల్ల రోగనిరోధకశక్తిని, ఎనెర్జీని పెంచుతుందన్నారు. మెరుగైన జీర్ణక్రియ, విటమిన్-ఎ, సి, కాల్షియం, ఐరన్, పొటాషియం, తదితర పోషకాలు లభిస్తాయన్నారు. చక్కెర వ్యాధిని, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుందని చర్మం, జుట్టుకు మేలు చేస్తుందని 100 జబ్బులను నివారిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి గైనిక్ విభాగం అధికారి డాక్టర్ శంషాద్‌బేగం, డిసిహెచ్ఎస్ ఇన్‌చార్జ్ డాక్టర్ డేవిడ్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్‌కుమార్, బ్లడ్‌బ్యాంకు నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డిఐఒ డాక్టర్ యుగంధర్, లక్ష్మన్న, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# షికారీలకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకావాలు కల్పిస్తాం

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న విశాలఫెర్రర్

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

షికారీలకు నైపుణ్య శిక్షణ ఇచ్చి తగు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం అనంతపురం నగరంలోని పంగల్‌రోడ్డులోని ఆర్డీటి సమ్మిళిత ఉన్నత పాఠశాలలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడూ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి మేలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేసినప్పటికి కొన్ని కారణాల వల్ల కొన్ని గ్రామాలు, ప్రాంతాల, కమ్యూనిటీలు వివిధ రకాల సమస్యలతో అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితులు ఎదురవుతాయన్నారు. షికారీలు ఊరి మధ్యలో వున్నప్పటికి ఇతిహాసక కారణాల వల్ల గుర్తింపుకు నోచుకోలేక పోతున్నారన్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆర్డీటి లాంటి స్వచ్ఛంధ సంస్థ ముందుకు రావడమే కాకుండా జిల్లా పోలీసుశాఖ, మరికొందరి దాతల సహకారంతో షికారీలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. పరివర్తన కార్యక్రమం ద్వారా ఎస్‌పి నేతృత్వంలో పోలీసుశాఖ చొరవ మరియు సహాయ సహకారాలను అభినందిస్తూ జిల్లా ఎస్‌పికి కృతజ్ఞతలు తెలియచేశారు. 14 షికారీల కుటుంబాలకు 6 కిలోల కందిపప్పు, 6 కిలోల రాగులు, 6 కిలోల గోధుమలు, 18 కిలోల బియ్యాన్ని, మూడు లీటర్ల పామోలిన్ ప్యాకెట్లను అందించిన తాడిచర్ల గ్రామ ప్రజలకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం ఆర్డీటి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాలఫెర్రర్ మాట్లాడుతూ పరివర్తన కార్యక్రమంలో భాగంగా పోలీసుశాఖ మరికొందరు దాతలతో కలిసి ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషంగా వుందన్నారు. ఎన్‌టిఆర్, బుడ్డప్పనగర్‌కు చెందిన షికారీలకు చెందిన మహిళలకు మహిళా సంఘం సభ్యులుగా చేయడమే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటిలో వంటలు చేయడం లాంటి అంశాలపై వారికి అవగాహన కల్పించి వారు నేర్చుకునేలా కృషి చేశామన్నారు. తమ సంస్థ ద్వారా 18 మందికి ఉద్యోగాలు ఇప్పించామన్నారు. ఈ సందర్భంగా వారికి ఆర్థికంగా ఎదిగేందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మూడు సంఘాల్లోని 11 మందికి మహిళా అభివృద్ధి నిధి కింద 2,70,000 రూపాయలను అందించామని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మీనాక్షమ్మ చారిటబుల్‌ట్రస్ట్‌కు చెందిన కెవి రమణ, బుడ్డప్పనగర్, ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన షికారీలు, దాతలు, ఆర్డీటి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందచేస్తున్న దృశ్యం


# విధి రాతతో ఎదురీత

- ఆదుకోని ఆరోగ్యశ్రీ..అందని ప్రభుత్వ సాయం
- ఊతమిస్తేనే ఊపిరందేదంటున్న చిన్నారి ప్రణతి తల్లిదండ్రులు
- కలెక్టర్‌కు విన్నవించినా వీడని వేదన
- అమలుకు నోచుకోని ఆర్థిక మంత్రి హామీ



ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రణతి





సాయం కోసం నిరీక్షిస్తున్న చిన్నారి ప్రణతి, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తిరస్కరణకు గురైన అభ్యర్థన

**తాడిపత్రి, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

కష్టపడుతూ కాలం వెళ్లదీస్తున్న ఆ కుటుంబంపై కాలం కన్నెర్ర చేసింది. ఆ కుటుంబానికి సుఖ సంతోషాలను దూరం చేసింది. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న ఆ కుటుంబంలోని చిన్నారిని కేన్సర్ వ్యాధి చుట్టుముట్టింది. తమ రెక్కల కష్టం, దాతలసాయంతో రూ.3లక్షల వరకు వెచ్చించి ఆ తల్లిదండ్రులు ఆ చిన్నారికి వైద్యంఅందించారు. కిమో థెరఫీ, రేడియేషన్‌లతో చాలా వరకు ఆరోగ్యం కుదుట పడినా ఆపరేషన్ చేస్తే గాని పూర్తిగా కోలుకోవడం సాధ్యం కాదని వైద్యులు చెప్పడంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. చేయూతనందించే చేతుల కోసం వేయి కళ్లతో ఆ దంపతులు ఎదురు చూస్తున్నారు. అన్ని రకాల అర్హతలున్నా ఏ ఒక్క పథకం ఆ కుటుంబాన్ని ఆదుకోలేకపోతోంది. ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న యల్లనూరు మండలం చలమకూరుకు చెందిన ఎనిమిదేళ్ల 'తలారి ప్రణతి'పై ప్రత్యేక కథనం.

- చీనీతోటల్లో వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న యల్లనూరు మండలం చలమకూరుకు చెందిన తలారి గంగరాజు, లక్ష్మినారాయణమ్మల 8 ఏళ్ల కుమార్తె తలారి ప్రణతి అక్కడి ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి చదువుతోంది. వేసవి సెలవుల్లో అమ్మమ్మ ఇంటికి వెళ్లి సైకిలు తొక్కుతుండగా కిందపడి కాలు నొప్పి చేయడంతో తల్లిదండ్రులు వైద్యులను సంప్రదించారు. వారం రోజుల విశ్రాంతి తర్వాత కూడా నొప్పి తగ్గకపోవడంతో అనంతపురంలోని ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లగా వారు అనుమానంతో మరో ఆసుపత్రికి సిఫార్సు చేశారు. అక్కడ ఎంఆర్ఐ చేయించడంతో ప్రణతికి బోన్ కేన్సర్ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. దినకూలీ రూ.400 లతో జీవనం చేసుకుంటున్న ఆదంపతులకు ఈవిషయం మింగుడు పడలేదు. సొంతిల్లు, ఇతర ఆస్తులు కూడా ఏమీలేని తమకు ఇలాంటి కష్టంరావడం ఏమిటని మనసులోనే క్షోభించారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో కిమో, రేడియేషన్ చికిత్సలు చేయించారు. మూడు నెలల నుంచి చికిత్స అందిస్తూ రూ. 3 లక్షల వరకు ఆ దంపతులు ఖర్చు చేశారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు రూ. 50 వేల సాయంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ వంటి ఇతర సేవా సంస్థల సాయం, తమ రెక్కల కష్టం, కొంత అప్పులు చేయగా వచ్చిన సొమ్ముతో కొంత వరకు వైద్యం చేయించారు. ఆపరేషన్ చేస్తేనే పూర్తిగా ఆరోగ్యం కుదుట పడే అవకాశం ఉందని వైద్యులు సూచించడంతో ఆ తల్లిదండ్రుల్లో ఆశలు చిగురించాయి. మరో రూ.3 లక్షలు ఖర్చయ్యే తమ బిడ్డ ఆపరేషన్‌కు సిద్ధమయ్యారు. తమ ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా ఆదుకునే ఆపన్న హస్తాలు ఉంటాయనే ఆశతో చేయి చాపుతున్నారు.

**:ఆదుకోని ఆరోగ్యశ్రీ..అందని ప్రభుత్వ సాయం**

దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబమైనా, రేషన్‌కార్డున్నా ఆరోగ్యశ్రీ కార్డు లేదనే కారణంతో ఆరోగ్యశ్రీ ఆదుకోలేకపోతోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వ సాయం అందుతుందని ఆశించారు. ఆరోగ్యశ్రీ కార్డు మంజూరు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అభ్యర్థిస్తే అధికారులు అవకాశం లేదని తిరస్కరించారు. పత్రికల్లో కథనాలు రావడంతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ ఆ చిన్నారి వైద్యఖర్చులన్నీ ప్రభుత్వమే చూసుకుంటుందని, ఆ విధంగా కలెక్టర్‌ను ఆదేశించినట్లు మరికొన్ని పత్రికల్లో వార్తలు రావడంతో ఆ దంపతులు ఎంతో సంతోషించారు. అయితే ఆ తర్వాత ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆ తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. ఆ వార్తలు చూసి ప్రభుత్వమే చూసుకుంటుందని కదా అని దాతలు ఎవరూ ముందుకు రావడం లేదని, ఆ విధంగా కూడా దాతల సాయం దక్కడం లేదని ఆ దంపతులు వాపోతున్నారు. ఊతమిస్తే తమ బిడ్డ ఊపిరి నిలుస్తుందని సాయం చేసే స్వచ్ఛంద సంస్థల చుట్టూ తిరుగుతున్నారు. మానవత్వం చాటుకునే మానవతా మూర్తులు తమ బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతా నం. 51740100020117 కు గాని, తమ ఫోన్ నం.9391776399కు గాని ఫోన్‌పే ద్వారా గాని ఆర్థిక సాయమందించి ఆదుకోవాలని ఆ దంపతులు కోరుతున్నారు.

02ATP27_02ATP27.qxd 18-10-2024 PM 10:15 Page 1



## పల్లె పండుగ వారోత్సవం

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో కళ్యాణ దుర్గం నియోజక వర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నాగిరెడ్డి పంచాయితీలో భీమన్న కుంటలో 10 లక్షల రూపాయల సిసిరోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు కె.సందీప్‌కుమార్, పంచాయితీ సెక్రెటరీ యు.మంజుల, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ వన్నూరుస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కె.ఎర్రిస్వామి, వైస్ సర్పంచు బి.గోపాల్ 5వ వార్డు మెంబర్ మల్లికార్జున, 10వ వార్డు మెంబర్ కరియప్ప, పద్మనాభ, శేఖర్ గౌనూర్‌రెడ్డి, పెద్ద తిమ్మప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం..

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 18 ప్రభాతవార్త


పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న దృశ్యాలు

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బ్రహ్మసముద్రం, అజ్జయ్యదొడ్డి, ఎరడికెర గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీరాములు, జడ్పిటిసి ప్రభావతి, మాజీ ఎంపిపి వన్నూరుస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులు, ఎంపిడిఓ నందకిషోర్, పంచాయితీ కార్యదర్శిలు రాజేష్, అనిల్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగపురంగ్రామంలో పల్లె పండుగ


భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు

బెలుగుప్ప, అక్టోబర్ 18 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో శ్రీరంగపురం, నక్కలపల్లి గ్రామాల్లో పల్లె పండుగ అనే కార్యక్రమానికి మండల పరిషత్ అధికారి లక్ష్మీనారాయణ, పంచాయితీ రాజ్ ఇంజినీర్ పరుశురామ్, ఏపిఓ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన సర్పంచు మారుతిరెడ్డి, రామిరెడ్డి, సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. శ్రీరంగపురం పంచాయితీకి 11.50 లక్షలు మంజూరయ్యాయని, నక్కలపల్లి పంచాయితీకి 9.50 లక్షలు మంజూరు అయ్యాయని, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. త్వరలో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తామని ఆ గ్రామ పెద్దలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారెన్న, వెంకటరామిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

కుందుర్పి, అక్టోబర్ 18 ప్రభాతవార్త


ఎస్సైని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

మండల కేంద్రంలో నూతన ఎస్సై నాగేష్‌ని టిడిపి మాజీ సర్పంచు పెద్ద నరసింహప్ప, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ రాయల్ రాంబాబు అల్లాపురం మాజీ ఎంపిటిసి ఈరన్న తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు,మాల నాగేష్ గోమాకుల రామాంజినేయులు తదితరులు కలిసి నూతన ఎస్సై నగేష్ కార్యకర్తలు, మరదపురం గంగా కలిసి ఎస్ఐని పూలమాలలు వేసి, కండువా వేసి మర్యాద పూర్వకంగా సన్మానించారు.

## వాధుల పై తగు జాగ్రత్తలు తీసుకోండి

రాయదుర్గం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య విద్య నిపుణులు కెంచే లక్ష్మీనారాయణ

వర్షపు నీటి నిలువ వచ్చే అంటు వ్యాధులను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అరికట్టవచ్చని ఆరోగ్య విద్యనిపుణులు కెంచె లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో స్వచ్ఛ రాయదుర్గం స్వస్త రాయదుర్గం కార్యక్రమంలో భాగంగా గ్రూపు సమావేశం నిర్వహించి ఆరోగ్య విద్య అందించారు. మూడు రోజుల పాటు అధిక వర్షాలు కురవడం వల్ల ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు పెరిగి దోమల ఉత్పత్తి జరుగుతుందని హెచ్చరించారు. ఇంటి కాంపౌండ్ లోనే మిద్దెపై పాత గిన్నెలు, చంబులు, కొబ్బరిచిప్పలు, టైర్లు ఫ్లవర్ వాజ్‌లలో వర్షపు నీరు చేరడం ద్వారా డెంగ్యూ వ్యాధి కారక దోమ ఎడిస్ ఈజిప్ట్ గుడ్లను పెట్టే అవకాశం ఉందని, అందువల్ల వర్షపు నీరు చేంరిన చిన్న చిన్న పాత్రలు చిప్పలోని నీటిని తొలగించి వేయాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుంగా మట్టి వేయాలన్నారు. మున్సిపాలిటి నీరు పైపుల్లో లీకేజీల వల్ల కలుషితమయ్యే అవకాశం ఉంది కాబట్టి నీటిని 20 నిమమిషములు మరగకాచి ఒడిపోసి చల్లార్చి తాగాలని చెప్పారు. పిల్లలు బహిరంగ మలవిసర్జన చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా మరుగుదొడ్లలో చేయించాలన్నారు. బురద మురికి నీటిలో నడిచిన సందర్భంలో ప్రతిసారీ కాళ్ళు శుభ్రంగా కడుక్కొని ఇంటిలోకి వెళ్ళాలని కోరారు. ఆహార పదార్థాలను వండిన వెంటనే తిని మూతలు వేసుకోవాలని కోరారు. ఈగలు, దోమలు లేకుండా జాగ్రత్త తీసుకోవడం ద్వారా అతిసారం టైఫాయిడ్, కామర్లు, డెంగ్యూ మలేరియా నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సెక్రెటరీ రవికుమార్, ఆరోగ్య పర్యవేక్షకురాలు శాంతకుమారి, లక్ష్మీ, హెల్త్ సెక్రెటరీలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంతో నష్టపోతున్న గార్మెంట్ కార్మికులు

### విద్యుత్ కార్యాలయం ముందు నిరసన చేపట్టిన గార్మెంట్ కార్మికులు

రాయదుర్గం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

పట్టణంలోని 1వ వార్డుతో సహా వివిధ కాలనీల్లో గురువారం రాత్రి నుండి ఇప్పటి వరకు విద్యుత్ సరఫరా లేక గార్మెంట్ జాబ్‌వర్క్ చేస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గార్మెంట్ కార్మికులు వాపోతున్నారు. ప్రతి రోజు గార్మెంట్ టైలరింగ్ పనిచేసుకుంటేనే తమకు జీవనం కదుస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం నుండి పనులు లేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందని గార్మెంట్ కార్మికుతు చెబుతున్నారు. పలువురు కార్మికులు శుక్రవారం మధ్యాహ్నం స్థానిక విద్యుత్ కార్యాలయంకు చేరుకొని నిరసన చేపట్టి ఏఈ బాలచంద్రను నిలదీశారు. ఎందుకు సరఫరా ఆగిపోయిందని క్షేత్రస్థాయి సిబ్బంది చెప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. లోఓలేజీ, ఉన్నట్టుండి విద్యుత్ కోతలు, తరుచు మరమ్మతులకు గురికావడం రోజు గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వందలాదిమంది కార్మికులు ఉపాధికోల్పోతున్నారని, జాబ్‌వర్కర్స్ యూనియన్ నేత బూదురి తిప్పేస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైందని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేస్తామని ఏఈ బాలచంద్ర వారికి హామీ ఇచ్చారు. అయితే తక్షణమే అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని పలువురు గార్మెంట్ కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో గార్మెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 25మందిని తహసీల్దార్ వద్ద బైండోవర్

డి.హీరేహాళ్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:


ఇవర్గాలతో మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

మండలంలోని కల్యం గ్రామంలో ఇటీవల రెండువర్గాలవారు పరస్పరం ఘర్ణ పడి కేసులు నమోదైన నేపథ్యం లో ఇరువర్గాలకు చెందిన 25మందిని జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు బైడోవర్ చేసినట్లు రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ తెలియజేశారు. శుక్రవారం సాయంకాలం డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్లో తహసీల్దార్ అనిల్‌కుమార్ ముందు వారిని హాజరుపరిచి బైడోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులలో గొడవలు పడకుండా సత్‌ప్రవర్తనతో మెలగాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో దొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విరాళం వితరణ

డి.హీరేహాళ్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:


విరాళం అందజేస్తున్న వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి

గ్రామ దేవత కొల్లాపురమ్మ అమ్మవారి నూతన దేవాలయ నిర్మాణంకు వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి విరాళం వితరణ చేశారు. ఆయన శుక్రవారం డి.హీరేహాళ్ మండలంలోని తన స్వగ్రామం హెచ్.సిద్దాపురంలో గుమ్మఘట్ట మండలంలోని బేలోడు గ్రామానికి చెందిన అమ్మవారికి కమిటి సభ్యులు కలిసి ఆయనకు నూతన దేవాలయం నిర్మాణం విషయమై వివరించారు. అందుకు ఆయన సమ్మతించి కమిటి సభ్యులకు తన వంతు ఆర్థిక సహాయంగా రూ11,100లు విరాళం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల ఉమేష్‌రెడ్డి, కమిటి సభ్యులు వెంకటేశులు, ఈశ్వర్‌రెడ్డి, బేలోడు రామాంజినేయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

గుమ్మఘట్ట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

మండల పరిధి లోని భూపసముద్రం గ్రామంలో జెడ్పి హైస్కూల్లో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా ర్యాలీ, మానవహారం, గేమ్స్, బహుమతుల ప్రధానం, పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా బాలికలకు సంబంధించిన వీడియోలు చూపించడం జరిగింది. అలాగే విద్యా యొక్క ప్రాధాన్యత, లక్ష్యం బాలికలపట్ల సమాజంలో జరుగుతున్న దాడులు, చిన్న వయస్సులో జరిగే పెళ్లిళ్ళ వలన జరిగే నష్టాలు లాంటి అంశాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన మురళి, రిజనల్ డైరెక్టర్ కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాద్యాయులు ఆనందారావ్, గుమ్మఘట్ట ఎస్సై ఈశ్వరయ్య, గ్రామ పోలీస్ లక్ష్మి, ఆర్డీటి సీఓలు శ్రీధర్, తిప్పన్న, ఓబులేషు, సిబిటిలు, బాలికలు మరియు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంజీవిని మునగాకు సిడిపిఓ పద్మావతి

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:


మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

మునగాకు ఆరోగ్య సంజీవిని లాంటిదని మునగాకులో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో మొరింగ డే ప్రొగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మునగాకు వాడడం వలన ఆరోగ్యపరంగా ఎక్కువ లాభాలు ఉంటాయని, జీనర్ణ శక్తిని అధికంగా పెంచుతుందని విటమిన్ ఏ మరియు సి క్యాల్షియం ఐరన్ కాల్షియం, పోటాషియం పోషకాలు పుష్కలంగా భిస్తాయని ప్రోటిన్స్ మినరల్ అమినోయాసిడ్ చక్కర వ్యాధిని నియంత్రిస్తుందని, చర్మం మరియు జుట్టుకు మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ మునగాకు పప్పు మనగాకు పకోడి తాలింపు తదితరకాల వంటకాలు మునగాకు సేవించాలని గర్భవతులకు, బాలింతకలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఈశ్వరి, నాగరత్న, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి

చిలమత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కోడూరు పంచాయతీ సుబ్బారావుపేట, కందూరుపర్తి బిటి రోడ్డు, శెట్టిపల్లి పంచాయతీలోని బీదిరెడ్డిపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమణమూర్తి, ఇఓఆర్‌డి భాస్కర్, టిడిపి నాయకులు బేకరి గంగాధర్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏవి రమణ, అగ్గి శ్రీనివాసులు, సర్పంచు మురళి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిమ్మెంట్ రోడ్డు నిర్మాణంలో నాణ్యతను తప్పకుండ పాటించాలి ఎంపీడీవో కొండన్న

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

గ్రామాల్లో సిమ్మెంట్ రోడ్డు నిర్మించేటప్పుడు నాణ్యతను తప్పకుండా పాటించాలని ఎంపీడీవో కొండన్న పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలో మల్లాపురం, గ్రామదట్ల, కెంచానపల్లి, వజ్రహున్నూరు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సిమ్మెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి కార్యక్రమ అద్యక్షతను వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సిమ్మెంట్ రోడ్డును నిర్మించేందుకు కృషి చేసిందని, రోడ్డు నిర్మించేటప్పుడు గుత్తెదారులు నాసిరకంగా నిర్యించకుండా నాణ్యతను కచ్చితంగా పాటించాలని నాణ్యత లోపిస్తే సహించేది లేదని గుత్తె దారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనానికి పనికిరాని జగనన్న లేఅవుట్

### -జగనన్నకాలనీలో కంపు..కంపు,.ఇది తంతూ అంటూ లబ్దిదారుల మండిపాటు -లేఅవుట్‌ను సందర్శించిన కమ్యూనిస్టు, వ్యవసాయ కార్మిక సంఘం

గోరంట్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త


లేఅవుట్ పక్కన వున్న డంపింగ్‌యార్డులో నాయకులు

మండల కేంద్రంలో ఎముకలగుట్టపల్లి ప్రభుత్వ లేఅవుట్‌ను శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుల బృందం కమిటీ సభ్యులు స్వర్ణలత తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని లబ్దిదారులు పరిశీలన బృందానికి అనేక విషయాలు, సమస్యలు తెలిపారు. వీటిలో ప్రధానంగా డంపింగ్‌యార్డు, చికెన్ వ్యర్థాలతో దుర్వాసన వస్తూ తల తిరగడం, తలనొప్పి భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఇళ్లు పూర్తి చేసినా కరెంట్, నీటి సౌకర్యం లేకపడంతో గృహప్రవేశాలు అర్థాంతరంగా ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీకి ఆనుకుని స్మశాన స్థలం వుండడంతో ఒంటరిగా వుండలేక భయపడుతున్నామని వారి దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో భద్రత లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందన్నారు. నాయకులు సమస్యలను ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులను ఆదేశించి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే పరిష్కారం చేయాలని లేనిపక్షంలో బాధితులను సమీకరించి నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశులు, లబ్దిదారులు గౌస్, బాబాజాన్, ఇన్ను, షామీర్, జహీర్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ రైతులను ఆదుకోవాలి

చిలమత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని వేరుశనగ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ అన్నారు. కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతినిందన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కోడూరు పంచాయతీలో వేరుశనగ పంటను పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామచంద్ర, రైతులు కృష్ణారెడ్డి, రామచంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరాయప్ప, కృష్ణారెడ్డి, నారాయణప్ప, శివప్ప, శంకరప్ప, శ్రీరామప్ప, నరసింహప్ప, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు రామానందన్ అన్నదానం

లేపాక్షి, అక్టోబర్ 18 ప్రభాతవార్త


గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వైద్యపరీక్షలకు హాజరయ్యే గర్భవతులకు కీ॥శే॥రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ దాదాపు 65 మందికి ఉచితంగా పౌష్టికాహారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు అన్నదానం చేసి ఎంతో మంది ఆకలి తీర్చడం నా పూర్వజన్మ పుణ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రంనడాక్టర్లు, వైద్యసిబ్బంది. గర్భవతులు, రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజపురస్కార్ క్యాడేట్లకు చైర్మన్ అన్నదానం

లేపాక్షి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న రాజ్యపురస్కార్ కాడేట్లకు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు రోజులపాటు జరిగే స్కౌట్‌సండ్ గైడ్స్ శిబిరంలో రాజ్యపురస్కార్ రాష్ట్రస్థాయి పరీక్షలకు వివిధ పాఠశాలలనుండి 180 మంది క్యాడెట్లు హాజరవుతున్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి మూడు పూటలా ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామానందన్ తెలిపారు.

## జాతీయస్థాయి పోటీలకు గేట్స్ విద్యార్థి ఎంపిక

గుత్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త


జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థి

అనంతపురం జెఎన్‌టియు యూనివర్సిటీ వారు కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ ఫుల్‌బాల్ సెలెక్షన్స్‌లో గుత్తి గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ చివరి సంవత్సరం చదువుతున్న విష్ణువర్ధన్ అనే విద్యార్థి జాతీయస్థాయికి ఎంపికైనట్లు జెఎన్‌టియు స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జోజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ఎండి రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ జోయల్ విజయానంద్ విద్యార్థిని అభినందించారు. అలాగే భవిష్యత్తులో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గుంతకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పట్టణ శివారులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆదర్శనగర్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నాగేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాతగుంతకల్లు, దోనిముక్కల రోడ్డు, మిల్లు ఏరియా ప్రాంతాల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## సిసి రోడ్డు నిర్మాణాలకు భూమిపూజ

హిందూపురం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త


భూమిపూజ చేస్తున్న దృశ్యం

హిందూపురం రూరల్ పరిధిలోని సంతేబిదనూరు గ్రామ పంచాయతీలో 60 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి గ్రామాభివృద్ధి పనులకు శుక్రవారం ఎంపిడిఓ సరస్వతి భూమిపూజ చేశారు. అదేవిధంగా బేవనహళ్లి గ్రామ పంచాయతీలో 70 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఇ హానువేంనాయక్, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## ట్రెక్కింగ్‌లో ఎన్‌సిసి విద్యార్థులకు శిక్షణ

హిందూపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఈ నెల 6 నుండి 13వతేదీ వరకు తిరుపతిలో నిర్వహించిన ట్రెక్కింగ్ శిక్షణలో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ఐదు డైరెక్టర్లకు సంబంధించి 510 మంది ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కర్నూల్ గ్రూప్‌లో భాగమైన 6 ఆంధ్ర బెటాలియన్ తరుపున పాల్గొన్న 10 మంది విద్యార్థుల్లో స్థానిక కిరికెర ఎల్‌ఆర్‌జి విద్యాలయానికి చెందిన బిఎన్ నీరజ్, ఎం.భరత్, తేజలతో పాటు కెఎన్ హరికుమార్ పాల్గొన్నారు. 8 రోజుల పాటు జరిగిన శిక్షణలో దాదాపు 150 కిలోమీటర్ల అటవీ ప్రాంతంలో యాత్రను కొనసాగించి లక్ష్యాన్ని పూర్తి చేశారు. ట్రెక్కింగ్‌లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల సెక్రటరీ బాలసుందరం, ప్రదానోపాధ్యాయులు ప్రసాద్, ఏఓ సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్పోరేషన్ కార్యాలయ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన వ్యాపార వర్గాలు

ధర్మవరం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త


కేక్‌కట్ చేస్తున్న స్వర్ణకారుల సంఘం నేతలు

ప్రభుత్వం స్వర్ణకారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి స్వర్ణకారులకు ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికార పూర్వకంగా ప్రకటించారు. ఈ కార్పోరేషన్ ద్వారా స్వర్ణకారులకు ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. కార్యాలయం ఏర్పాటుతో ధర్మవరం స్వర్ణకారుల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు ఖలీల్, ఉపాధ్యక్షులు ప్రకాష్ రావు, కార్యదర్శి మోక మురళీ హర్షం వ్యక్తం చేస్తూ.. అంజుమాన్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సంఘం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణకారులకు ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం నిజంగా శుభదాయకమని తెలిపారు. ఈ కార్పోరేషన్ వల్ల స్వర్ణకారులు ముఖ్యమంత్రి అండగా ఉండడం, అభివృద్ధికి శ్రీకారం చుట్టడం పట్ల తాము సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో స్వర్ణకారులు అభివృద్ధి బాటలో నడుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద రాజులు, అనిల్ సేట్, సమీర్, షబ్బీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపు ప్రారంభం

అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త


మద్యంషాపును ప్రారంభిస్తున్న జడ్పిటిసి

మండల కేంద్రమైన అగళిలో మద్యం షాపును దక్కించుకున్నరవికుమార్ రాఘవేంద్ర వైన్స్ పేరుతో నూతన మద్యం షాపును ఆర్‌కె కళ్యాణ మంటపంఎదురుగా తిమ్మన్న భవనంలో నూతన మద్యం షాపును జడ్పిటిసి ఉమేష్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ.. ప్రభుత్వం మద్యం ప్రియులకు గత ప్రభుత్వ హయాంలో నాణ్యమైన మద్యం ఇవ్వలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయిన తర్వాత మద్యం ప్రియులకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తున్నారని తెలిపారు. గతంలో మద్యం బ్రాండ్లే తెలియవని భూంభూం.. ప్రెసిడెంట్ మెడల్ వంటివి అందించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడారని ఆ విధంగా కాకుండా ప్రస్తుతం నాణ్యమైన మద్యాన్ని అన్ని వర్గాల ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తున్నారని తెలిపారు.

## సూపర్ సిక్స్ అమలు చేయాలి

కొత్తచెరువు, అక్టోబర్ 18, ప్రభాతవార్త


జెండావిష్కరణ చేస్తున్న సిపిఎం నాయకులు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు అవుతున్నా తిరుపతి లడ్డూ చుట్టూ మత రాజకీయాలు చేస్తున్నారే తప్ప ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసే ఉద్దేశ్యంకనిపించడం లేదని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఇంతియాజ్ విమర్శించారు. శుక్రావారం కొత్తచెరువు మండల శాఖ మహాసభను కామ్రేడ్ పవన్‌కుమార్ అధ్యతక్షన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి టి.ఎస్.వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లామహసభలు డిసెంబర్ 1, 2 తేదీలలో సత్యసాయి జిల్లా పుట్టపర్తి నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యదర్శిగా కామ్రేడ్ ముత్యాలును ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయకార్యదర్శి బ్యాళ్ళ అంజి, శ్రావణి, నాగమణి, లక్ష్మన్న, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

నేటి (శనివారం) మండలంలో ప్రతి పంచాయితీ, ప్రతి గ్రామంలో ఉన్న గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు తాగించడం జరుగుతుందని పశువైద్యాధికారి పి.నవీన్‌కుమార్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం 19 నుంచి నవంబర్ 18 వరకు ఒక నెలపాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది రెండు టీమ్స్‌గా మీ గ్రామానికి ఉదయం 7 గంటలకు చేరుకొని ఈ కార్యక్రమం నిర్వహించబడును. కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందులో పేర్కొన్నారు.

# మండల అభివృద్ధికి పాటుపడండి - ఎంపిడిఓ భోగాతి మురళీమోహనరెడ్డి

పామిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిడిఓ భోగాతి మురళీమోహనరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భోగాతి మురళీమోహనరెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ తేజోష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మండల సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఎంపిడిఓ తేజోష్ణలు మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అధికారులంతా ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఇది వ్యవస్థ ఇక్కడ కేవలం ప్రజాసమస్యలపై మాత్రమే చరి ంచాలి, సభ్యులంతా సమస్యలను లేవనెత్తాం పరిష్కరించండని వెళ్లిపోతున్నారని అలా కాకుండా మేము లేవనెత్తిన సమస్య పరిష్కరింపబడిందా.. పరిష్కార దిశగా ఉందా.. అంటూ సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్చించడం ద్వారా లేవనెత్తిన సమస్యలు పరిష్కారమై ప్రజల్లో గౌరవం పెరుగుతుందని ఆ దిశగా సభ్యులు ముందుకు సాగాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు తమతమ శాఖల్లో జరుగుతున్న జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు ఆయా శాఖల అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీధర మూర్తి, ఈఓఆర్డి కృష్ణకుమార్, ఏఓ లీనా, వసుంధర, ఏపిసిపిడిసిఎల్ ఏఈ మధుసూధన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ, ఐకెపి ఏపిఎం నల్లప్ప, వైస్ ఎంపిపి నక్కా సౌభాగ్యమ్మ, కాయల మహేష్, ఎంపిటిసి గ్రామ పంచాయితీల సర్పంచులు, కార్యదర్శిలు, పంచాయితీ రాజ్, ఆర్‌డబ్ల్యూ ఎస్, గ్రామీణ ఉపాధిహామీ పథకం వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఓ లీనా వసుంధర

# గర్భిణీలకు సురక్షితమైన ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలి - డా.లక్ష్మినారాయణ

కూడేరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రసవం సురక్షితమని డాక్టర్ లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన గర్భవతులకు క్లీనిక్ డే సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మినారాయణ, గర్భవతులకు వివిధ రకాలైన పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భవతులకు పలు సూచనలు, సలహాలు, ఇస్తూప్రతిరోజు సమతుల్యమైన ఆహారం తీసుకుంటేనే కడుపులో బిడ్డ ఆరో గ్యంగా ఉంటుందని, గర్భవతులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షితమైన ప్రసవం జరుగుతుందని, ప్రైవేట్ ఆసుపత్రిల్లో గర్భవతు లకు భయ బ్రాంతులకు గురి చేసి సాధారణ ప్రసవాన్ని కూడా సిజేరియన్ చేయా లని వేలకు వేలు డబ్బులు లాగేస్తుంటారని అలా ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా డెలివరీ కోసం మన ప్రభుత్వ ఆసుపత్రిలోనే అడ్మిట్ అవ్వాలని సూచించారు. అలాగే ఆశ వర్కర్లు కూడా కొంత మంది కమిషన్ కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకెళ్తున్నారని తెలిసిందని ఇంకోసారి ఇలా చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రవీంద్ర, యశోద, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఎం ఎల్పి హెచ్‌లు జయ, మాధవి, చంద్రకళ, రేష్మ, ఏఎన్ఎంలు, సుజాత, త్రివేణి, రాధిక, మాధవి, భాను ఆశా కార్యకర్తలు వివిధ గ్రామల నుంచి పెద్ద ఎత్తున గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మినారాయణ

# సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామ సభలు - తహశీల్దారు శ్రీధరమూర్తి

పామిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

.రైతుల సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ రగామ సభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ శ్రీధర్ మూర్తి పేర్కొన్నారు. మండల పరిధిలోని సోరకాయలపేట నెమళ్లపల్లి గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటి వరకు రీ సర్వే పూర్తి అయిందని ఈ గ్రామాల్లో జాయింట్ ఎల్పీఎం లను విభజించుట, మిస్ మ్యాచ్ అయిన ఆధార్, ఖాతా నెంబర్లను సరిచే యుట పట్టాదారు పాసు పుస్తకంలో భూమి యజమాని పేరు తండ్రి పేరు తప్పుగా ఉన్నట్లైతే గుర్తించి సరిచేయుట, మొబైల్ నెంబర్లు పొందుపరచటం, మ్యూటేషన్ చేయుటం, ఇతరాత్ర రీ సర్వే, రెవెన్యూ సమస్యలను గ్రామ సభల ద్వారా పరిష్క రించటం జరుగుతుందన్నారు. 19న అప్పాజీపేట, దేవరపల్లి, 21న జి.కొట్టాల, పొగురూరు, 22న రామగిరి, ఎద్దులపల్లి, 23న తంబళ్లపల్లి రామరాజుపల్లి గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయని అందువల్ల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీధరమూర్తి కోరారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, గ్రామ పరిపాలన అధికారి, మండల, సచివాలయ సర్వేయర్, రైతులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీధరమూర్తి

# ప్రశాంతంగా కేజీబీవీ ఉద్యోగాలకు దరఖాస్తులు పరిశీలన

## 334 మందికి గాను 239 మంది అభ్యర్ధులు హాజరు

## అభ్యర్ధులకు షామియా, కుర్చీలు, త్రాగునీరు ఏర్పాటు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జిల్లాలోని కేజీబీవీలలో ఖాళీ గా ఉన్న టీచింగ్ ఉద్యోగాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసు కొని ఒక పోస్టుకు ఐదు మంది చొప్పున అభ్యర్ధులను ఎంపిక చేసి ఎంపికైన అభ్యర్ధులకు శుక్ర వారం సమగ్రశిక్ష కార్యాలయం లో దరఖాస్తులు, సర్టిఫికెట్లు పరి శీలన ప్రక్రియ నిర్వహించారు. ఏపీసీ నాగరాజు, విద్యాశాఖ ఏడి క్రిష్ణయ్య, గుత్తి డీవైఈవో శ్రీదేవి, జీసీడీవో వాణిదేవి సర్టిఫికెట్లు పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ ప్రక్రియకు 334 మందికి గాను 239 మంది అభ్యర్థులు మాత్ర మే హాజరయ్యారని ఏపీసీ తెలిపారు.

అభ్యర్ధులకు ఎలా ంటి ఇబ్బ ందులు లేకుండా అధికారులు షామియా, కుర్చీలు, త్రాగునీరు తదితర వస తులు కల్పించారు. పోలీసులు కూడా బందోబస్తు నిర్వహించారు. ఈ ప్రక్రియ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

# ఓపెన్‌స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము (ఏపిఓఎస్ఎస్) ద్వారా 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి ఓపెన్‌స్కూల్ సంచాకులు నోటిఫికేషన్ జారీ చేసిన నోటిఫికేషన్ గడువు అపరాధ రుసుము లేకుండా ఈనెల 25వ తేదీ వరకు పెంచడం జరిగిందని డీఈవో బి.వరలక్ష్మి, ఏసి గోవిందనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి రూ.200 అపరాధ రుసుముతో ఈనెల 29 వరకు గడువు ఇచ్చారన్నారు. ఈనెల 30 నుండి 31వ తేదీ వరకు రూ.500 అపరాధ రుసుముతో గడువు ఇచ్చారన్నారు. పదవ తరగతిలో చేరడానికి 14 సంవత్సరాలు నిండిన వారికి, ఇంటర్మీడియట్ చేరడానికి పదో తరగతి పాసై 15 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తులు చేయడానికి అర్హులన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఏపి ఓపెన్‌స్కూల్ వెబ్‌సైట్‌లో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కావున ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు సమాచారం కోసం ఏపి ఓపెన్‌స్కూల్ వెబ్‌సైట్ లేదా మీకు సమీపంలోని ఏ.ఐ సెంటర్‌ను సంప్రదించి వివరాలు పొందాలన్నారు.

# నాయినవారిపల్లిలో పల్లె పండుగ వారోత్సవాలు



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయిన వారిపల్లి గ్రామంలో శుక్రవారం పల్లెపండుగ పంచాయితీ వారో త్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 10 లక్షలతో గ్రామా నికి మంజూరైన సిసి రోడ్ల నిర్మా ణానికి టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, గ్రామ సర్పంచు రమ ణమ్మ, టిడిపి నాయకులు గుర్రం లక్ష్మినారాయణ, ఎంపిడిఓ నిర్మ లాకుమారి, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, ఏపిఓ శ్రీదేవి, భూమి పూజ చేశా రు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ మాట్లా డుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే గ్రామ పంచాయితీల అభివృద్ధి పరుగులు పెడుతోందని, పల్లెలు అభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో ఎన్‌డిఏ ప్రభుత్వం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోఈసి దామోదర్, పంచాయితీ కార్యదర్శి ఓబిరెడ్డి, విఆర్ఓ నాగేంద్ర, టిడిపి నాయకులు మల్లికా ర్జున, ప్రసాద్, బాబు, ఆంజినేయులు, జి.పుల్లయ్య, చిన్న ఆది, శ్రీరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న బిజెపి నేతలు

శింగనమల, అక్టోబర్ 18 ప్రభాతవార్త

నియోజకవర్గం పరిధిలోని గార్లదిన్నె మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీని వాసులు జన్మదిన సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ బి.రవి రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కదిరప్ప, రామాంజి, ఓబులేసు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ప్రైమరీ టీచర్స్ అసోషియేషన్ 2వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం ఉపాధ్యాయ భవనంలో ఏపి ప్రైమరీ టీచర్స్ అసోషియేషన్ 2వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నేతలు ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ నెల 20వ తేదిన ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవనంలో 2024-2026 సంవత్సరం రెండవ కౌన్సిల్ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. కావున ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సంఘం యొక్క సభ్యులు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సి.గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటరత్నం కోరారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ



స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న బ్యాంకు మేనేజర్ మురళీ

.శింగనమల, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రగతి విద్యాజ్యోతి స్కాలర్ షిప్ కింద ఎస్సీ, ఎస్టీ బాలికలకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ మురళీ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడు తూ.. 7వ తరగతి చదువుతున్న శరిరేఖ, 8వ తరగతి చైత్ర, 9వ తరగతి లక్ష్మిదేవికి ఒక్కొక్కరికి 5వేలచొప్పున వారి అకౌంట్లలో జమా చేయడం జరిగిం దన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంక న్న, ఫీల్డ్ ఆఫీసర్ గురివిరెడ్డి, క్యాషియర్ సీతారామిరెడ్డి, పిఇటి నరసిం హారెడ్డి, బ్యాంకు సిబ్బంది జన, సిరి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడు ఉన్నత పాఠశాల పిడి పాఠశాలకు అహుజా మైక్ సెట్ వితరణ

రాప్తాడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడులో వ్యాయామ ఉపాధ్యాయులు బి.రాజశేఖర్‌రెడ్డి తను పని చేస్తున్న పాఠశాలకు 20 వేల రూపాయల విలు వచేసే అహుజా మైక్ సెట్‌ను వితరణ చేశారు. పాఠశాలలో జరిగే అసెంబ్లీ, ఇతర కార్యక్రమా లకు ఎంతో ఉపయోగకరమైన 50 వాట్ల అహుజా రీచార్జ్‌బుల్ మైక్‌సెట్‌ను పాఠశాల పిడి బి.రాజశేఖర్‌రెడ్డి అందించడం పట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.సాంబశివుడు మిగతా ఉపాధ్యాయ బృందం ఎన్.కేశవ మూర్తి, నల్లప్ప, సాయిప్రసాద్, గోపాల్‌రెడ్డి, కేశవయ్య, అంజనాదేవి, రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, సీనియర్ క్రీడాకారులు ఆదినారా యణ, తరుణ్, చైతన్య, నాగేష్, అసెంబ్లీ సమయంలో అభినందనలు తెలియజేశారు.



మైక్ సెట్‌ను అందజేస్తున్న దృశ్యం

# అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన అధికారులు

ఆత్మకూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని తలు పూరు,సింగంపల్లి,సింగంపల్లి తాండా గ్రామాల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా తలుపూరులో గోకులములు 2,సింగంపల్లిలో పశువుల షెడ్ల్,సిం గంపల్లి తాండాలో ఫారంపాండ్ల నిర్మాణం కోసం అధికారులు భూమి పూజ నిర్వహి ంచారు.గోకులము నిర్మాణం కోసం 2.30 లక్షలు, పశువుల షెడ్ల కోసం 2.30 లక్షలు, ఫారం పాండ్ల నిర్మాణం కోసం 62 వేలు రూపాయలు నిధులు మంజూరు అయినట్లు ఎంపిడిఓ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి నరసింహ, విస్తరణాధికారి కమక్క,మండల నీటి సరఫరా శాఖ అధికారి శివకు మార్, ఎపిఓ సుజాత, పంచాయితీ కార్యదర్శులు మక్బుల్ భాష, శిరీష, ముకాంబిక, వీఆర్వోలు నాగ ప్రసాద్,సుధాకర్ రెడ్డి,టిఏలు ఈశ్వరమ్మ, నాగార్జున, సర్పంచులు ఓబులేసు,వెంకటేసునాయక్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న అధికారులు

# టపాసులు విక్రయించే వారు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు - తహశీల్దార్ ,సిఐ



టపాసుల విక్రయ స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్, సిఐ

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిధిలో టపాసులు విక్రయించే వ్యాపారులు ప్రభుత్వ నిబంధ న లు పాటించి టపాసులు విక్రయి ంచాలని నిబంధనలు పాటించకు ంటే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని తహశీల్దార్ పుణ్య వతి,సిఐ కరుణాకర్ స్పష్టం చేశా రు.శుక్రవారం టపాసుల విక్రయ వ్యాపారులతో సమావేశం ఏర్పాటుచేసి నిభంధనలు వివరించారు.అధిక ధరలకు అమ్మకుండా ప్రజా రవాణాకు ట్రా ఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.దుకాణాలవద్ద ఫైర్ సేఫ్టీ నిబంధనలో భాగంగా నీరు,ఇసుక అందుబాటులో ఉండాలన్నారు. సురక్షితమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం చెరువు కట్ట కింద షిరిడిసాయి కళ్యాణ మండపం వద్ద దుకాణాలు ఏర్పాటుచేసే ప్రదేశాన్ని పరిశీలించారు.

# హెచ్ఎల్‌సి ఆధునీకరణ పనులను వెంటనే చేపట్టాలి - మండల పరిధిలోని అన్ని చెరువులను నీటితో నింపండి - సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

శింగనమల, అక్టోబర్ 18 ప్రభాతవార్త

హెచ్ఎల్‌సి ఆధునీకరణ పనులను వెంటనే చేపట్టి సంవ త్సరంలోపు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాగునీటి సాధనకై బస్సు యాత్ర మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్‌కు చేరుకున్న సందర్భంగా ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలో సాగునీటి సమస్య పరిష్కారం కోసం 15 నుంచి 21వ తేది వరకు సిపిఎం బస్సు యాత్ర చేస్తోందని, ఎగువనున్న తుంగభద్రడ్యాం, దిగువ నున్న శ్రీశైలం డ్యాం పూర్తిగా నీటితో నిండినా జిల్లాకు రావాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. హెచ్ ఎల్‌సి ఆధునీకరణపనులు చేపట్టి 14 సంవత్స రాలైనా ఇంత వరకు పనులు పూర్తి కాలేదని, సాగునీరు అందించేందుకు పంట కాలువలకు వెంటనే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పిఎబిఆర్ కుడ కాలువ కింద ఉన్న 49 చెరువులకునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశ్రారు. ఈకా ర్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, మండల కమిటీ సభ్యులు కొండారెడ్డి, జయరాముడు, శ్రీనివాసులు, సుంకన్న, ఆంజినేయులు, రామాంజినేయులు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

# కక్కలపల్లి కాలనీలో రూ.43 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

అనంతపురం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కల పల్లి కాలనీ గ్రామ పంచాయితీలో శుక్రవారం పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమం అధికారులు గ్రామ సర్పంచ్ తేజశ్వణీ చంద్రమౌళి, ఎంపిటిసి1 రత్నమ్మ,స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామంలో అభివృద్ధి పనులకు రూ.43 లక్షలతో ఆరు సిసి రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ తేజశ్వణీ చంద్రమౌళి, ఎంపిటిసి1 రత్నమ్మ, స్థానిక నాయకులతో కలసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసమే ఈ పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం ప్రభుత్వం తీసుకరావడం జరిగిందని తెలియజేశారు. అనంతరం రూ.43 లక్షలతో ఆరు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివాకర్,శేషయ్య, సర్పంచ్,ఎంపిటిసి ,టిడిపి నాయ కులు బోయ భాస్కర్,ఈడిగ సూరి, రంగనాయకులు,రాము, శ్రీనివాసులు,చంద్ర, సూరి, రాజు, అక్బర్, పూజారప్ప, కుళ్లాయ్యప్ప, పాండు,బీమా, సచివాలయ పంచా యితీ కార్యదర్శి పవన్ కుమార్,సచివాలయ ఉద్యోగులు, నాయకులు,కార్యక ర్తలు,ప్రజలు పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కక్కలపల్లి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం.

# చిన్నంపల్లిలో పల్లె పండుగ వారోత్సవం

అనంతపురం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీ లోశుక్ర వారం పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమం అధికారులు సర్పంచ్ శివశంకర్, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహి ంచి గ్రామంలోని మారినేని లక్ష్మిదేవికి హార్టీకల్చర్ కింద పండ్ల తోట పెంపకానికి నిధులు మంజూరు కావడంతో ఆమె తోటలో చెట్లు పెంపకానికి సర్పంచ్ శివశంకర్, స్థానిక నాయకులతో కలసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసమే ఈ పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం ప్రభుత్వం తీసు కరావడం జరిగిందని తెలియజేశారు. అనంతరం పండ్ల పెంపక నిర్మాణా నికి భూమి పూజ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి వెంకట నాయు డు,పంచాయితీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు,వార్డు సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నంపల్లిలో పల్లె పండుగ వారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం.

# రెగ్యులర్, సీనియారిటీ లిస్ట్‌ను విడుదల చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల రెగ్యుల రైజేషన్, సీనియారిటీ లిస్ట్‌లను విడుదలచేయాలని ఎస్‌టియు నేతలు పాల్గొన్నారు. గురువా రం ఆర్‌జెడి శామ్యూల్‌కి అనంతపురం జిల్లా ఎస్‌టియు సంఘ పక్షాన కలిసి మున్సిపల్ ఉపా ధ్యాయుల సీనియారిటీ, జిల్లా పరిషత్, ప్రభుత్వ యాజమా న్యాలలోని ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్, సీనియారిటీలను అన్ని డిఎస్‌సిల వారికి తయారు చేసి ఉపాధ్యాయులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రా మాంజినేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర ఇశ జి.సూర్యుడు, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ జి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ వారోత్సవాలు

కూడేరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఇప్పేరు, కలగళ్ల గ్రామ పంచాయితీల్లో శుక్రవారం పండుగగా పల్లె పండుగ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో ఇప్పేరు పంచాయితీలో 22.22 లక్షల వ్యయంతో, కలగళ్ల పంచాయితీలో 10.40 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్లకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి.కుళ్లా యిస్వామి, ఏఈపిఆర్ రమణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగదివ్య, ఈఓఆర్డి రాధాకృష్ణ, ఏపిఓ తులసి ప్రసాద్, సచివాలయ సిబ్బంది ఆయా పంచాయి తీల సర్పంచులు, టిడిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పల్లె పండుగ వారోత్సవాల సందర్భంగా భూమి పూజ చేస్తున్న దృశ్యం

# పల్లెపండుగ వారోత్సవాల్లో సీసీ రోడ్లకు భూమిపూజ

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వెంకటాపురం, బొమ్మలాటపల్లి, దయ్యాలకుంట పల్లి గ్రామాల్లో పల్లె పండుగ వారోత్స వాల్లో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో చేపట్టిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు దాసరి సునీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఈవోఆర్డి సదాశివా,పిఆర్జెఇ మద్ది లేటి, ఏపీవో పోలేరయ్య,పంచాయితీ సెక్రటరీలు ఖాదర్‌భాష, నీరజ, భారతి వెంకటాపురం గ్రామ సర్పంచు వసంతకుమార్,బొమ్మలాటపల్లి గ్రామ సర్పంచు సుధాకర్‌రెడ్డి,,దయ్యాలకుంటపల్లి ఎంపీటీసీ శివారెడ్డి, వడియంపేట సర్పంచు నాగార్జున,టిడిపి నాయకులు బుక్కరాయసముద్రం ఓబులపతి, బుల్లే నారాయణస్వామి,జొన్నరామయ్య బండి ఆదినారాయణ, పెద్దప్ప, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి,బండి బాలు,జనసేన నాయకులు తదితిరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్లకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ సునీత,అధికారులు

# కూడేరులో ఎస్‌వి వైన్స్ మద్యం దుకాణం ప్రారంభం

కూడేరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని శింగంపల్లి రోడ్డు లో ఎస్‌వి వైన్స్ షాప్ నెంబర్ 38 శుక్రవారం సాయంత్రం షాప్ ఓనర్ సిద్దలాపురం రమేష్‌నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. కూడేరు మండల వ్యాప్తంగా మూడు ప్రైవేట్ మద్యం దుకాణాలు మంజూరు కాగా ప్రస్తుతం కూడేరు కేంద్రంలో రెండు మద్యం దుకాణాలు, జల్లిపల్లిలో ఒక మద్యం దుకాణం ప్రారంభించారు. మండల కేంద్రంలో మద్యం షాపులు ప్రారంభం కావడంతో మందుబాబులు మద్యంకోసం బారులు తీరారు. కానీ 99 రూపాయలకే క్వాటర్ బాటిల్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం, పాత రేట్లకే మద్యం విక్రయిస్తుండటంతో మందు బాబుల ఆశలు నిరాశలు కావడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన కొత్త మద్యంరేట్లుఎ ప్పుడు అమలు చేస్తారో ఏమో అని వారు వాపోతున్నారు.



మద్యం షాపును ప్రారంభిస్తున్న దృశ్యం

# ఉప్పరపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## మూడు గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలు

అనంతపురం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి, కామారుపల్లి, తాటీచెర్ల గ్రామ పంచాయితీలో శుక్రవారం పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమం అధికారులు ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు, ఎంపిటిసి రామలక్ష్మయ్య శ్రీరాము లు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామంలో అభివృద్ధి పనులకు రూ.10 లక్షలతో సిసి రోడ్లు నిర్మా ణానికి సర్పంచ్,ఎంపిటిసి, స్థానిక నాయకులతో కలసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసమే ఈ పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం ప్రభుత్వం తీసుకరావడం జరిగిం దని తెలియజేశారు. అనంతరం రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ చంద్రకళ, సర్పం చ్,ఎంపిటిసి,ఉప సర్పంచ్ బండి రమా దేవి భాస్కర్,పంచాయితీ కార్యదరి బాబాపక్రుద్దీన్,వార్డు సభ్యులు అంజినే యులు, క్రిష్టయ్య,టిడిపి నాయకులు బాలరాజు,శ్రీనివాసులురెడ్డి, జె.బాల రాజు,జగదీశ్వర్, కుళ్లాయప్ప, నరసింహులు,ఆదేప్ప,గోవిందు,ముత్యాలరాజు,సచివాలయ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పరపల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం.

# రుద్రంపేటలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

అనంతపురం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో శుక్రవారం పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమం అధికా రులు నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామం లోని మదర్ థెరిసా కాలనీలో అభివృద్ధి పనులకు రూ.10 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామాల అభివృద్ధి కోసమే ఈ పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం ప్రభుత్వం తీసుకరావడం జరిగిందని తెలియజేశారు. అనంతరం సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివాకర్,పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా, సచివాలయ ఉద్యోగులు, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,పంచాయితీకార్మికులు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం.

04ATP18_04ATP18.qxd 18-10-2024 PM 10:42 Page 1



# ఎట్టకేలకు డిఎడ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

## నాలుగేళ్లుగా సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధించిన భారతి డిఎడ్ కళాశాల యాజమాన్యం - జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారులకు విద్యార్థుల ఫిర్యాదులు - విచారించి యాజమాన్యం నుంచి సర్టిఫికెట్లు ఇప్పించిన విద్యాశాఖ - జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



విచారణ చేస్తున్న ఆర్జేడీ కె.శామ్యూల్



కరస్పాండెంట్ విక్టోరియాను విచారిస్తున్న ఆర్జేడీ కె.శామ్యూల్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

డిఎడ్ పాస్ అయి ఫీజు చెల్లించినప్పటికీ తమకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా బుక్కరాయసముద్రం సమీపంలోని విజయ భారతి డిఎడ్ కళాశాల యాజమాన్యం గత నాలుగేళ్లుగా వేధిస్తుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కమీషనర్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత విద్యార్థులు మాట్లాడుతూ...తాము బుక్కరాయ సముద్రం సమీపంలోని విజయ భారతి డిఎడ్ కళాశాలలో 2020-21 విద్యా సంవత్సరంలో చేరామన్నారు. అప్పుడు కరస్పాండెంట్లు కొండారెడ్డి, మల్లికార్జురెడ్డి ఇద్దరు పార్ట్‌నర్‌లు అని, అయితే వారిద్దరి మధ్య కొన్ని నెలలు తర్వాత విభేదాలు వచ్చాయని, తాము ప్రిన్సిపాల్‌గా కొనసాగిన కరస్పాండెంట్ కొండారెడ్డికి ఫీజు చెల్లించి రసీదు తీసుకున్నామన్నారు. అయితే ఆయన గత ఎడాది అక్టోబర్‌లో మరణించారన్నారు. అయితే మరొక కరస్పాండెంట్.మల్లికార్జురెడ్డి వద్దకు వెళ్లి తాము ఫీజు చెల్లించిన రశీదులు చూపించి సర్టిఫికెట్లు ఇవ్వాలని పలు మార్లు అడిగినప్పటికీ ఆ రశీదులు తమవి కాదని, అందువలన ఒక్కొక్కరు దాదాపు రూ.40 వేలు ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాలని, లేకుంటే ఇవ్వను అని వేధిస్తున్నారన్నారు. తాము ఇది వరకే ఫీజు చెల్లించామని, అంతే కాకుండా టెట్, డీఎస్సీ కోసం దరఖాస్తు చేసుకోవడానికి డిఎడ్ సర్టిఫికెట్లు ఇవ్వాలని గత నాలుగేళ్లుగా ఆ కరస్పాండెంట్ చుట్టూ తిరుగుతున్నామన్నారు. కానీ ఆ కరస్పాండెంట్ మాత్రం స్పందించలేదన్నారు. తాజాగా విద్యాశాఖ మంత్రి, కమీషనర్, జిల్లా కలెక్టర్‌లకు వేర్వేరుగా అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై మంత్రి, కమీషనర్, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే విచారణ చేసి యాజమాన్యంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా శుక్రవారం విద్యాశాఖ ఆర్జేడీ కె.శామ్యూల్, విద్యాశాఖ ఏసి గోవిందనాయక్, ఏడి క్రిష్ణయ్య, డైట్ ప్రిన్సిపాల్ రవిసాగర్, ఆర్జేడీ కార్యాలయం ఏడి అరుణ్‌కుమార్, బికెఎస్ ఎంఈవో-1 కలిసి విజయ భారతి డిఎడ్ కళాశాలను పరిశీలించారు. ఆ తర్వాత జిల్లా కేంద్రంలో డీఈవో (పాత) ఆఫీసులో కళాశాల కరస్పాండెంట్ విక్టోరియా, సిబ్బందిని విచారించారు. ఫీజు కట్టిన విద్యార్థులకు వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వాలని, ఇంకా ఫీజు కట్టని వారు ఉంటే అలాంటి విద్యార్థులతో ఫీజు కట్టించుకోని సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆర్జేడీ ఆదేశించారు. కానీ కరస్పాండెంట్ భార్య మాత్రం విద్యార్థులు ఫీజు కట్టిన రసీదులు ఫేక్ అని, వాటికి తమకు సంబంధం లేదని కొంత సేపు వారించడం జరిగింది. ఫీజు కట్టిన విద్యార్థులకు కళాశాల పేరుతో ఉన్న రసీదులు ఇచ్చారని, అందువలన వారిని వేధించకుండా రసీదులు ఆధారంగా సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశించారు. దీంతో ఆ కరస్పాండెంట్ భార్య ఫీజు కట్టిన రసీదులు ఆధారంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఆ విధంగా డీఈవో ఆఫీసు వద్దకు వచ్చిన పలువురు డిఎడ్ విద్యార్థులకు వెంటనే సర్టిఫికెట్లు అందజేయడంతో డిఎడ్ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసి మంత్రి, కమీషనర్, జిల్లా కలెక్టర్, ఆర్జేడీ, ఇతర విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు దరిచేరవు

## - సీజనల్ వ్యాధుల అవగాహన ర్యాలీలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



సీజనల్ వ్యాధుల అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి




పారాసెట్మాల్ మాత్రల ఫస్ట్ ఎయిడ్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటూ వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. ఉరవకొండ నియోజక వర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సీజినల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా అనేక రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా దోమలు పుట్టకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. చెత్తా చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ పారబోయకుండా చెత్త కుండీలను వినియోగించాలన్నారు. ర్యాలీ అనంతరం సీజినల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయడానికిగాను పారాసెట్మాల్ మాత్రలతో కూడిన ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఆరోగ్య సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంచర్ల ఇందిరమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్ర, లాలెప్ప, మద్దన్న, మునయ్య, నారాయణ, గోవిందు, రామాంజినేయులు, కోటిరెడ్డి, భాస్కర్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సావిత్రి, లలితమ్మ, కొనకొండ్ల పీహెచ్‌సీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రజా ప్రతినిధుల సమావేశం



మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో కీలక నాయకులు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది ఆయన తెలిపారు. మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్ర పక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆయన తెలిపారు.

# పిఎబిఆర్ కుడి కాలువ కింద ఉన్న చెరువులను నింపాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాంభూపాల్



రైతులతో మాట్లడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

బుక్కరాయసముద్రం అక్టోబర్ 18 ప్రభాతవార్త

తుంగభద్ర పొంగిపొర్లుతున్న ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్యస్థితి అని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ అన్నారు. శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలో సిపిఎం ఆధ్వర్యంలో బస్సుయాత్ర చేపట్టారు. మండలంలో బొమ్మలాటపల్లి, వెంకటాపురం, రేకులకుంట, రెడ్డిపల్లి, రోటరీపురం, కొర్రపాడు నడిమిదొడ్డి మీదుగా సాగింది. ఈ సందర్బంగా వారు విలేకర్లతో సిపిఎం సీనియర్ నాయకులు ఓబులు, రాంబూపాల్ మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇష్టం వచ్చిన విధంగా హామీలు గుప్పించే ప్రజాప్రతినిధులు అధికారంలోకి రాగానే వాటిని విస్మరిస్తూన్నారని రైతులకు సాగునీరు లేక సాగుచేసిన పంటలు ఎండిపో తున్నా పట్టించుకొనే నాధుడే కరువయ్యాడని పాలకులకు మద్యం మీద ఉన్న శ్రద్ద రైతుల పై లేదన్నారు. అన్ని రకాల బ్రాండ్లు సరసమైన ధరలకే అందజేస్తామని చెప్పి పాత ధరలకే విక్రయిస్తున్నారు. పాలకులు అన్ని కాలువలను మరమత్తుచేసి సాగునీరు ఇస్తామని చెప్పడం లేదని రైతుల పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి బస్సుయాత్ర నిర్వహి స్తాఉన్నాం. ఈ నెల 21 జరిగే కలెక్టరేట్ వద్ద మహాధర్నా కార్యక్రమానికి రైతులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వారితోపాటు కార్యవర్గ సభ్యులు నల్లప్ప, బాలరంగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజారామిరెడ్డి, శ్రీనివాసులు, కుళ్ళాయప్ప, తదితిరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య నుంచి నాణ్యమైన మద్యం రాష్ట్రంగా మారుస్తారా..

## - రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం
## - వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్



చంద్రశేఖర్ యాదవ్

అనంతపురం సిటీ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని నాణ్యమైన విద్య నుంచి నాణ్యమైన మద్యం లభించేలా మారుస్తున్నారని వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. అమ్మఒడి అందించడంతోపాటు నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను కార్పోరేట్ స్థాయిలో తీర్చి దిద్దారన్నారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్యా విధానం బలహీనమైపోయిందని ఆరోపించారు. బలహీనమైన విద్య పద్దతులను ప్రభుత్వ పాఠశాలల్లో అనుసరిస్తున్నా రన్నారు. విశ్వ విద్యాలయాల్లో మద్యంలాటరీలు నిర్వహించడం, నాణ్యమైన విద్య లేకపోవడం హైబి సిలబస్ తీసివేసే కుట్ర చేయడం, ప్రైవేట్, కార్పోరేట్ విద్య వ్యవస్థ బలోపేతం చేయడంలో భాగంగా నీట్, ఐఐటి విద్యార్థులకు నారాణలాంటి కార్పోరేట్ కళాశాలల్లో నిర్వహిస్తుండటం వంటి అనేక విద్య వ్యవస్థను బలహీనం చేసే చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రయత్నించాలని, లేదంటే వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని జె.సి నివాసంలో శుక్రవారం పెద్దవడుగూరు మండలం చిన్నవడుగూరు గ్రామానికి చెందిన పాటిల్ హనుమంతరెడ్డి అనే వ్యక్తికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా పాటిల్ హనుమంతరెడ్డికి మంజూరైన 2,70,400 రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందచేశారు.

# వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శనీయుడు

## - వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్లు పునరుద్దరణ కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షణ
## - వాల్మీకి మహర్షి జయంతిని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు



మాట్లాడుతున్న రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెడిపోతుల కేశవ

అనంతపురం అర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

రామాయణం రచించిన సమాజాన్ని సన్మార్గంలో నడిపిన గొప్ప మహానీయుడు వాల్మీకి మ హర్షి అని వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శనీ యుడని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెడిపోతుల కేశవ పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షిరాష్ట్రస్థాయి జయంతి వేడుకలు ఏపి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయడం పట్ల వాల్మీకి సోదరులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగరంలోని వాల్మీకి భవన్‌లో శుక్రవారం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెడిపోతుల కేశవ మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రంలో దాదాపు 45 లక్షల జనాభా కలిగిన వాల్మీకి బోయ ల చిరకాల స్వప్నం ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణ ఒక్కటే వాల్మీకి జీవితాల్లో వెలుగులు నింపుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ తక్షణం అమలు చేసి వాల్మీకి బోయలపట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాల న్నారు. వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ అంశంపై అన్ని పార్టీలు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం అనంతరం దాని ఊసు ఎత్తకపోవడం పరిపాటిగా మారిందన్నారు. వాల్మీకి బోయల పట్ల ఎన్నాళ్ల ఈ వివక్ష అని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకుల బోయలకు కావాల్సింది వాల్మీకి జయంతి పండుగ కాదని ఎస్టీ రిజర్వేషన్ తోనే వాల్మీకి బోయల బ్రతుకులు బాగుపడతాయన్నారు. రిజర్వేషన్ పునరుద్దరణ కోసం తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని చట్ట రూపంలో అమలు చేసినప్పుడే ప్రతి వాల్మీకి బోయలకు నిజమైన పండుగని తెలిపారు. అలాగే అక్టోబర్ 17 వాల్మీకి జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పట కైనా అన్ని రాజకీయ పార్టీలు మీ ఎజెండా లను పక్కనపెట్టి వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వే షన్ల ను కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై కలిసి కట్టుగా పోరాడాలని హితవు పలికారు. అప్పుడే రాజకీయ పార్టీలకు భవిష్యత్తు ఉంటుం దన్నారు. రాష్ట్రంలో వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణ అమలు చేయక పోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతా మన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలకు వాల్మీకి బోయలు తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరి ంచారు. ఈ వాల్మీకి జయంతి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవయ్య, టౌన్ ప్రధాన కార్యదర్శి అంకె ముత్యాలు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు అంకె రామలింగయ్య, తదితర వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

# గాయపడిన కార్మికున్ని పరామర్శించిన నగర మేయర్ మహమ్మద్‌వసీం



గాయపడిన కార్మికున్ని పరామర్శిస్తున్న నగరమేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో గాయపడిన గౌరిశంకర్ అనే కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలని అనంతపురం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను నగర మేయర్ మహమ్మద్‌వసీం కోరారు. నగరంలోని కమలానగర్‌లో పైపులైన్ పనులు పనిచేస్తుండగా అక్కడే వున్న విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో గౌరిశంకర్ తీవ్రంగా గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం మేయర్ ప్రభుత్వాసుపత్రికి చేరుకుని గాయపడిన గౌరీశంకర్‌ను పరామర్శించారు. కార్మికులకు నగరపాలక ద్వారా అందించే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్మికునికి అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఆసుపత్రి నుండి ఫోన్ చేసి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ రామలింగేశ్వర్, కార్పోరేటర్ సైఫుల్లాబేగ్, వైసిపి నాయకులు శీనా, తదితరులు పాల్గొన్నారు.

# ఉబిచర్ల పీహెచ్‌సి ని పరిశీలించిన జిల్లా వైద్య అధికారులు, టాస్క్‌ఫోర్స్ టీం



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

నల్లచెరువు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని పిహెచ్‌సి ఉబిచెర్ల గ్రామ ఆరోగ్య ఉపకేంద్రం మరియు వెల్నెస్ సెంటర్‌ను సత్యసాయి జిల్లా వైద్యాధికారులు మరియు టాస్క్‌ఫోర్స్ టీం ఆకస్మిక తనిఖీలు చేశారు. రికార్డులను పరిశీలనలో భాగంగా మాత శిశు ఆరోగ్య సేవలు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బాలింతల గర్భవతుల ఆరోగ్య సేవలు స్కూల్ విద్యార్థులకు అనీమియా వ్యాధి ఏమైనా ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరుచుకోవాలంటే సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి ఇబ్బందులకు అనారోగ్య భారిన పడకుండా సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి వైద్య పరీక్షలు చేయాలని, ఆశా వర్కర్లు ఎప్పటికప్పుడు గ్రామంలోని ప్రజల పట్ల ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బందికి తెలపాలని, వైద్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించక పోతే ఎప్పటికప్పుడు మెరుగైన చికిత్సలు క్రమం తప్పకుండా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖాలో భాగంగా కదిరి డిప్యూటి డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగేంద్ర, జిల్లా స్టాటిస్టికల్ అధికారి ఖలందర్, జిల్లా డిపిఓ నాగరాజు, జిల్లా డిపిహెచ్‌ఎన్‌ఓ వీరమ్మ, జిల్లా ఐడిఎస్సి సుబ్బారావు, నల్లచెరువు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కల్పన, సిహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్లు సుధాకర్, రెడ్డమ్మ, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ఎఎన్‌ఎం వనజ, హెల్త్ అసిస్టెంట్లు మున్నా, శ్రీనవాస్‌రెడ్డి, ఆఫీస్ అసిస్టెంట్ రెడ్డి బాష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రభుత్వంలో రాజ్యహింస పరాకాష్టకు చేరింది..!

## - ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వంలో రాజ్య హింస పరాకాష్టకు చేరిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ వద్దెళ్ళ మురళీపై కేసు పెట్టడం ముమ్మాటికీ రాజ్య హింసేనని, కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు అభ్యుదయవాదులు, రచయితలు, మేధావులు, హక్కుల నాయకులే కాకుండా సామాన్య ప్రజలు, రాజకీయ పక్షాలు, చివరికి ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన మీడియాను సైతం హింసిస్తున్నాయన్నారు. నిజాలు వెలుగులోకి రాకూడదని ప్రశ్నించే వారిపై దాడులు చేయించడం, చివరికి హత్యలు, హత్యాయత్నాలు, ఆస్తుల విధ్వంసాలకు పాల్పడటం, అక్రమ కేసులు పెట్టి వేధిస్తూ వ్యవస్థలను చెప్పుచేతల్లో పెట్టుకోవాలని చూడటం దారుణమన్నారు. మీడియాపై దాడి చేయడం ద్వారా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను నుంచి తప్పించుకోవచ్చన్న తప్పుడు ఆలోచన చేస్తోంద న్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా వార్తలు రాసినపుడు ఖండించవచ్చని లేకుంటే పరువు నష్టం దావా వేయవచ్చని విలేఖరులపై క్రిమినల్ కేసులు పెట్టడానికి వీలులేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసినప్పటికీ ప్రభుత్వం బరితెగి ంచడం దారుణమన్నారు. మీడి యాపై జరుగుతున్న దాష్టీకంపై న్యాయస్థానాలు నేరుగా జో క్యం చేసుకోవాలని, లేకుంటే రాష్ట్రంలో శాంతిభద్రతల సమ స్యలు తీవ్రమై అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి. రమణ పాల్గొన్నారు.

# మెంబరిన్ టెక్నాలజీ ఎంతో కీలకం - జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు



సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న విసి సుదర్శనరావు

అనంతపురం సిటీ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఆధునిక సాంకేతికలో మెంబరింగ్ టెక్నాలజీ ఎంతో దోహదపడుతుందని జెఎన్‌టియు విసి సుదర్శనరావు పేర్కొన్నారు. జెఎన్‌టియు కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో మూడు రోజులుగా జరుగుతున్న మెంబరెన్స్ ప్రాసెస్ పోరా గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ ఫ్యూచర్ ప్రాస్‌పెక్ట్స్ సదస్సు ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెఎన్‌టియు విసి సుదర్శనరావు మాట్లాడుతూ.. గ్రౌండ్ వాటర్ పొల్యూషన్ కాకుండా మెంబరింగ్ టెక్నాలజీ ఎంతో దోహదపడుతుందన్నారు. గ్లోబల్ వార్మింగ్‌ను క ంట్రోల్ చేయడం, కార్బన్‌డై యాక్సైడ్ తగ్గించడం లో మెంబరింగ్ టెక్నాలజీ ఉపయోగపడుతుందన్నారు. ప్రతియేటా ఇండియన్ మెంబరింగ్ సొసైటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 16న ఇలాంటి సదస్సు లను ఏర్పాటు చేసి మెంబరింగ్ టెక్నాలజీ, క్లీన్ టెక్నాలజీపై అవగాహన కార్యక్రమాలను నిర్వహజంచడం జరుగుతోందన్నారు. అంతరా జ్తీయ సదస్సును జెఎన్‌టియులో ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు మెంబరింగ్ టెక్నాలజీ వంటి వాటిపై అవగాహన పెంపొందించేం దుకు ఎంతో దోహదపడు తుందన్నారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన వారికి విసి చేతులు మీదుగా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెఎన్‌టియుప ప్రిన్సి పాల్ చెన్నారెడ్డ, సదస్సు కన్వీనర్ సత్యనారాయణ, కో కన్వీనర్ దిలీప్ కుమార్ తోపాటు వైస్ ప్రిన్సిపాల్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# అశ్వవాహనంపై విహరించిన శ్రీవారు



అశ్వవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచింతల వేంకటరమణస్వామి అశ్వహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మురళిస్వామి శ్రీదేవి, భూదేవి సమేత చింతలరాయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వవాహనంపై పురవీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు.